వేదాంగాలు

జ్యోతిష్యం

జాతక నారాయణీయము - 1


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 9000000000647

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీః

జాతకనారాయణీయము

ప్రథమ భాగము

జ్యోతిషవిద్యాభూషణ

శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తి, బి. ఏ.,
("జాతక నారాయణీయము, ముహూర్తసింధువు, షడ్వర్గబలము,
త్యాగరాజస్వామి జీవితము" మొదలగునవి)

రాజమండ్రి

1957

తృతీయ ముద్రణము 1000

ప్రకాశకులు

శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తి సన్మానసంఘము

మూల్యము
రు. 2-8-0

విషయసూచిక

ప్రథమభాగము

ప్రథమఖండము

ద్వితీయఖండము

గ్రంథప్రశంస

(బ్రహ్మశ్రీ కోన రాఘవయ్యగారు, పెంటపాడు)

శా॥ శ్రీమన్మౌద్గల్యసగోత్ర శీతకర! వాగ్దేవు ప్రభాభాస్కరా!
సోమామాత్య నిజాభిజాత్యనయ! నిస్తుల్య ప్రభావోదయా!
రామస్వామి సుధీంద్ర పౌత్రసుచరిత్ర వ్యక్తధీరవ్రతా!
ధీమద్వేంకటరాజపుణ్యసుత! జ్యోతిశ్శాస్త్ర పారంగతా!

క. జ్యోతిశ్శాస్త్రాబ్ధికి మీ
రేతంబెత్తి రచియింప నిలువరుసై మీ
తాతలతండ్రుల కృషియై
జాతకనారాయణీయ సత్కృతి పొదలెన్

శా॥ ఏవో లెక్కలువేసి రాసి గతులో యేతారలో గాములో
భావాభావవిభేదముల్ తెలియ కే వాదంబులో సేయ నే
లా? విద్వాంసులు మెత్తురే? భళిర! నీ వ్రాతల్ జగద్గీతలా
లే! వాగ్దేవు పవిత్రవంశ గుణపూర్ణా! సూర్యనారాయణా!

మ॥ అసమాన ప్రతిభాధురంధరుఁడు తానైన మెత్తుపై నెత్తు నే
ర్చు సమర్థుండయి ముందువెన్కలను నల్పొప్పుల్ గను గొంచు నే
దెస నేదెటు లౌనో రాసులను బండెగ్రింటన్ గ్రహంబుల్, నవై
క సమితున్ జదరంగమాడవలె దత్కాలజ్ఞు డత్యంతమున్.

మ॥ అవినాభావ వివేకమూని యటులన్యోన్యార్థసామగ్రి సూ
త్రవిధానంబున దేల్చి శాస్త్రవిధికిన్ మర్యాదపోకుండమా
ర్దవమై పండిత పామరాది జనవేద్యంబై త్రికాలాన లో
క విశేషంబులు వన్నె గాంచుగద! నీ గ్రంథంబు సామాన్యమే!

పరిచయ వాక్యము

జాతకనారాయణీయమును రచించిన విద్వాన్ శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తి గారు ఆంధ్ర లోకమునకు చిరపరిచితులు. వీరిని, వీరి జ్యోతిష విద్యా ప్రావీణ్యమును యెఱిగి, చవిచూచి, ఫలము లందుకొన్నవారు ఆంధ్రులలో వేలకు వేలున్నారు. వీరు సుప్రసిద్ధ జ్యోతిష శాస్త్రవేత్తలు. వీరిని "జ్యోతిర్విద్యాభూషణ" యని ప్రశంసించుట ఎంతయు సమంజసము.

వీరికి జ్యోతిషము వారసత్వమైనది. ఆ విద్యాప్రావీణ్యము తాత ముత్తాతల నాటినుండి పైతృకదాయమై సంక్రమించియున్నది. అట్టి పైతృకదాయమును శ్రీ సూర్యనారాయణమూర్తి గారు తమ యనుభవ సారముతో మేళవించి నిరుపమానమైనది, అపారమైనది అగు పాండిత్యమును గడించుకొన్నారు. ఈ శ్రేణిని యీనాడు వీరిని బోలిన దైవజ్ఞులు లేరనుట యతిశయోక్తి కాదు.

శ్రీ సూర్యనారాయణ మూర్తి గారు జ్యోతిషమును అభిమాన విద్యగా స్వీకరించినారు. ఈ విద్యను ధన సంపాదనకై వీరు అభ్యసించలేదు. వీరు తండ్రి తాతల సంప్రదాయమును గ్రహించి, అలవరచుకొని, జ్యోతిషమును వలచి, వలపించుకొన్నారు. వీరు చూచిన జాతకముల సంఖ్య కొన్ని లక్షలుండును. ఒక జాతకమును బోలిన జాతకములు పెక్కులుండవచ్చును. ఒకే రీతిగా స్థూలదృష్టికి కాన్పించు జాతకములను విమర్శించి, పరిశీలించి, పరిశోధించి, ఫలములను నిరపేక్షతో తెలుపుట వీరి నిజమైన ఉత్తమ గుణము. లక్షల కొలది జాతకములను చూచుటవలన వీరికి కలిగిన యనుభవము నందలి సారమును, దీని ప్రాచీన గ్రంథములను పరిశీలించి, తమ యనుభవ సారముతో, మహర్షుల సూత్రములకు వ్యాఖ్యానము చేసి యీ జాతక నారాయణీయమును రచించిరి. ఈ గ్రంథము సాధారణముగా జ్యోతిషమందు అభిమానముగల పామరులకేగాక పండితులైన వారికి గూడ సహాయకారిగా నుండగలదు.

రాజమండ్రి — భావరాజు వేంకటకృష్ణారావు, యం. ఎ. బిఎల్.

15-6-1957 — అడ్వొకేట్.

జ్యోతిష ప్రశంస

జ్యోతిశ్శాస్త్రము వేదాంగములలో నొకటిగా జెప్పబడినది.

శ్లో॥ సిద్ధాంత సంహితాహోరా, రూపం స్కంధత్రయాత్మకం ।
వేదస్య నిర్మలంచక్షు జ్యోతిశ్శాస్త్ర మనుత్తమం॥

శ్లో॥ అస్యశాస్త్రస్య సంబంధో వేదాంగ మితిగచ్ఛతే ।
అభిధేయంచ జగతః శుభాశుభ నిరూపణం॥

శ్లో॥ బ్రహ్మాచార్యో వశిష్ఠాత్రిమనుః పౌలస్త్యలోమశౌ ।
మరీచిరంగిరో వ్యాసోనారద శ్శౌనకోభృగుః ।
చ్యవనో యవనోగర్గః కశ్యపశ్చ పరాశరః ।
అష్టాదశైతే గంభీర జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకాః॥

ఈ శాస్త్రమున కింతటి మహోన్నత గౌరవము నిచ్చుటకు కారణము లనేకములు గలవు. ఈ శాస్త్రము మానవ జీవితమున కత్యంత సంబంధము కలదై ప్రకృత జీవిత ఫలితముల నేగాక పూర్వ ప్రజ్ఞానుగతమైన పూర్వాపరజన్మముల నన్నింటినిగూడ నిర్ణయించును. ఈ శాస్త్రము మానవ జీవితమున కెంత ముఖ్యమయినదో, వేదాంత విషయములో గూడ అంత ప్రధానమైనది.

జీవితము ద్వివిధము. మొదటిది పరమాత్మ రూపము, రెండవది ప్రకృత రూపము. ప్రతి జీవుడు ఒక శరీరమును విడచి ఇంకొక శరీరమును ధరించు నప్పుడు "తంవిద్యాకర్మణి సమారభేతి పూర్వ ప్రజ్ఞాచ" అను ప్రమాణ ప్రకారము, తిర్గి అష్టవసువులతో కూడిన రెండవ శరీర మారంభ మగుచున్నది. అష్టవసువులనగా అవిద్య, కామము, కర్మ, పంచభూతములును. జీవుడు అవిద్యావశమున

తన నిజరూపమైన పరమాత్మను మరచి సంకల్పరూపుడై బాహ్య దృష్టితో సర్వ ప్రపంచము తనదే యను దృష్టితో జూచునప్పుడు అతనికి సమస్త ప్రపంచము తానే యనునట్లు తోచును. సమస్త ప్రపంచమును తనకు తాను సృజించుకొని సర్వకర్మలను చేయుచుండును. ధర్మము వలన సుఖమును, అధర్మమువలన దుఃఖమును యీ మిశ్రకర్మానుబంధమున నానావిధ యోనులయందున పుట్టుచు, గిట్టుచు సంసారమను మహా ప్రవాహమున కొట్టుకొని పోవుచుండును. ఈ బంధములను వదల్చుకొనుటయే మోక్షము.

అయినచో యీ సర్వప్రపంచక సృష్టి దేనియందు జరుగుచున్నదని సందేహము కలుగవచ్చును. ఈ సృష్టి కాలవశమున జరుగుచున్నదని అందరకు తెలిసిన విషయమే. సామాన్యముగా నాటుకలో గూడ కాలకర్మలు గూడినగాని యేదియు కాదని జెప్పబడుచున్నది ఇచ్చట జీవుడు చేయు ప్రతిపనియును కర్మయగుచున్నది. కర్మకు ఆధారము వృత్తి అనగా కోరిక. కోరిక కాధారము మనస్సు అనగా ప్రతి కోరికయును వృత్తిరూపమున మహాతరంగమువలె మనస్సులో బయలుదేరి మానవునిచే సమస్త క్రియలను చేయించుచున్నది. ఇట్లు ప్రేరేపింపబడిన కర్మలకు పరమాత్మ కాలరూపుడై ప్రాప్తకాలము వచ్చునప్పటికి "దైవాదేవేతి నిశ్చయా" అని చెప్పబడినట్లు శుభాశుభ ఫలితములుగ పరిణమింప జేయును. కాబట్టి సర్వసృష్టికిని ఆధారము కాలము అగుచున్నది. సృష్టిస్థితిలయ కారణభూతమగు నీ కాలము ఎట్టిదని నిర్ణయించవలసి యున్నది. కాలనిర్ణయము గూర్చి శ్రుతి, స్మృతులయందు అనేక విషయములు చెప్పబడి యున్నవి. "నభీషయాం మ్యహాంకింత్వేక స్స్వవకాలస్య వ్యాపార భేదైర్ద్వైవిధ్యం" అని చెప్పబడినది.

ఈశ్వర రూపమైన కాలము వ్యావహారభేదముచే రెండుగా విభజింప బడినది "ఉత్పత్తి స్థితి వినాశకార్యాణి కర్తృత్వాని, స కేవలః కాలః" అనగా సమస్తలోకముల యొక్క సృష్టి, స్థితి, లయములు చేసిచే నిర్వహింపబడుచున్నవో దానిని కేవలకాలమందురు. ఈ కాలము జగన్నిర్మాణ కారణమై, జ్ఞానస్వరూపమై, నైజముగ నిర్గుణమైనదయ్యును జీవుని సంసారబంధమోక్షములకు కారణముగు చున్నది. షడ్గుణైశ్వర్య సంపన్నమగు నీ కాలము సర్వోత్కృష్ట మైనది ఆద్యంతరహితమయినది అగుచున్నది. బ్రహ్మ, రుద్ర, నారాయణులును, ఇంద్రాదులును సృజించు కాలస్వరూపుడగు నీశ్వరుడు మాత్రము ఒక్కడే యగును.

శ్లో॥ అనాది రేష భగవాన్కాలో నంతో౽జరః పరః ।
సర్వగత్వా స్వతంత్రత్వాత్సర్వాత్మత్వా మహేశ్వరః ।
బ్రహ్మాణో బహవో రుద్రా అన్యేనారాయణా దయః ।
ఏకో౽హి భగవానీశః కాలః కలిరి తిస్మృతః ।
బ్రహ్మనారాయణేశానాం త్రయాణాం ప్రకృతౌలయః ।
ప్రోచ్యతే కాలయోగేన పునరేవచ సంభవః ।
పరబ్రహ్మంచభూతా-నివాసుదేవో౽పి శంకరః ।
కాలానైవచ సృజ్యంతేస ఏవగ్రసతే పునః ।
తస్మాత్కాలాత్మకం విశ్వంసఏవ పరమేశ్వరః॥

పైని చెప్పబడిన విధమున కాలము నిత్యము అనిత్యమని రెండు రకములుగ వ్యవహారింప బడుచున్నది.

శ్లో॥ కాలం కాల విభక్తించ నక్షత్రాణి గ్రహాస్తదా ।
ససర్జచైవేమాం స్రష్టుమిచ్ఛన్నిమాః ప్రజాసి॥

అని చెప్పబడుటచేత ఈ వ్యవహారిక కాలము సూర్యాది గ్రహ సంచారముచే పరిమిత మగుచున్నది. ఈ కాలము ప్రధాన యగు సంవత్సరము నాశ్రయించి యున్నది. అనగా లిప్త వె అయనము వరకుగల భేదములు సంవత్సరముకే పోల్చిన లగును. యుగము మొదలు పరార్థమువరకు గల కాలవిశేష సంవత్సరముకంటెగొప్పవి. ఈకాలము కర్మకు ఆశ్రయమగుచ "నచ కాలస్య కర్మాంగత్వే వేదితవ్యం" ఈ కాలమున నీపని వలెనను మొదలగు మాటలలో నీ భావము కలదు. కాబట్టి వారము,నక్షత్రము, మొదలగునవి కర్మకు తాము గుణ వ పుణ్యపాపములకు కారణ మగుచున్నవని మహర్షుల మతము. కాని ఆతిథ్యాదులు స్వతంత్రముగ పుణ్యపాపములు గల్గిం గావు, గల్గించు సమర్థములును గావు.

ఈ విషయమై గర్గి మహర్షి యిట్లు చెప్పియున్నాడు.

శ్లో॥ తిథి నక్షత్ర వారాది సాధనం పుణ్య పాపయోః ।
ప్రధాన గుణభావేనన స్వాతంత్రేణ వేఽక్షమాః॥

కాబట్టి సమస్త శుభాశుభ, పుణ్య పాప కర్మలకు,తత్ఫలిత సుఖ దుఃఖములకు ఆధారమైన కాలమును గూర్చి చెప్పినా

కర్మ జీవుని జన్మకాధారము. అందువలన 'తేషుక్షేత్రప్రః జాతవ్యః పుణ్యసంగ్రహాః॥ అని చెప్పినాను. జీవుడు తాను కర్మఫలితముగ సుఖదుఃఖములను అనుభవించుటకు కా నిర్ణయించుకొని పుట్టుచున్నాడు. కాబట్టి గ్రహస్థితిగతుల నను రమే సుఖ దుఃఖముల ననుభవించునో వాటిని జ్యోతిషము తె ఈ విషయములను గురించి "కర్మార్జితం పూర్వభు వేదదాతి' తాను పూర్వజన్మములలో చేసిన కర్మఫలితములను యెట్లు

వించునో యీ శాస్త్రములో చెప్పుచున్నానని చెప్పినాడు. వ్యవహారములో మానవుడు కర్మలు చేయునప్పుడు కాలసంబంధము నిర్ణయించుకొనుచుండును. అనగా కాలములేని కర్మలేదని స్పష్టమగుచున్నది. జ్యోతిషము (1) కాలనిర్ణయము చేయును. 2) కర్మ అనగా నెట్టిదో తెలుపును. (3) కాలకర్మలకుగల అవినాభావ సంబంధమును వివరించును. (4) కాలకర్మల వలన గల్గు నుత్పత్తి స్థితి లయములను నిర్ణయించును. కాలమును రెండు రకములుగా అనగా పరమాత్మ రూపమగు కేవల కాలముగను, సూర్యచంద్రాత్మకమగు ఖండకాలముగను విభజించును.

ఈ వ్యవహారకాలము భూత, భవిష్యద్వర్తమాన కాలములుగ విభజింపబడి బ్రహ్మ, విష్ణు, శివాత్మక మగుచున్నది. ఇదియే త్రిశూల సంజ్ఞ. పరమాత్మ సృష్టికర్తయై భూతకాలమునకు బ్రహ్మగను, వర్తమానమునకు విష్ణువుగను, భవిష్యత్తుకు రుద్రుడుగనూ త్రిమూర్త్యాత్మకమై చేతనమూర్తి యగుచున్నాడు. ఇదియే త్రిశూల సంజ్ఞ కంతరార్థము. ఇది విష్ణువునకు తిరునామమైనది. కాబట్టి వేదమే ఆయువుపట్టుగా కల్గినది గావున జ్యోతిషము వేదాంగముగా మహర్షులచే జెప్పబడినది. ఈ జ్యోతిషము యింతకు ముందు చెప్పబడినట్లు స్కంధత్రయముగా వివరించబడిననూ, (గణితము, జాతకము, ముహూర్తము) యితర ఉపాంగములుగూడ కల్గియున్నది. అవి వాస్తు ధర్మశాస్త్రములు. గణితభాగము సూర్యాది గ్రహ సంచారమును బట్టి కాలనిర్ణయము చేయుచున్నది. కాలకర్మల సమ్మేళమున గల్గు ఉత్పత్తి, స్థితి, లయములను నిర్ణయించి వాటి ఫలితములను జెప్పునది ఫలితభాగము. సమస్త కర్మల ఆచరణకు అనుకూలమైన ఫలితమును బడయుటకు ముహూర్తభాగము కాలనిర్ణయము చేయును.

ఇంతవరకును కాలమును గురించి వివరించినాను. ఇక ఫలభాగమగు జ్యోతిషము గురించి తెల్పెదను. ఈ భాగములో మహర్షులు అనేక మతములను వివరించినారు. అందులో ముఖ్యముగా మన ప్రాంతమునందు వాడుకలో నున్నవి. పారాశర్యము, జైమిని శ్రీపతిభట్టుమతములు. ఫలిత భాగమును (1) ఆయుర్దాయమని, (2) యోగమని రెండుగా విభజించినారు. ఈ రెండు భాగములను తిర్గి 12 భావములుగా విభజించినారు. జాతకుని జన్మకు పూర్వము తల్లి, తండ్రి, జ్యేష్ట సోదరులు, పరము భార్య, సంతానము, కనిష్టులు, వర్తమానము, ఆయువు, ధనము, వృత్తి, ఋణము, ఆరోగ్యము, లాభవ్యయములు. ఈ విధముగా ద్వాదశ భావములను నిర్ణయించినారు. దీనిలో అంతర్భాగము లనేకము లున్నవి. ఈ విధముగా చక్కగా భావనిర్ణయము చేసి ఏ గ్రహాబలమువలన నే భావ మెట్టి ఫలితము నిచ్చునో యీ భాగములో చెప్పబడినది. ఈ భాగము కేవలము మానవ జీవితమునకు సంబంధించిన దగుటచేతను అతి క్లిష్టమైనది. దీనికి నేర్పు, అనుభవము, శాస్త్రజ్ఞానము, జాతకము నందలి శుభాశుభములను చక్రము చూచుటతోడనే విడదీయు ప్రజ్ఞ, చాల అవసరము. జాతకఫలములను గ్రుడ్డిగా చెప్పకూడదు. విమర్శనాశక్తి చాల అవసరము. ఏ యోగము నెట్లు యే సందర్భమున నే విధముగా అన్వయించవలెనో తెలిసికొనవలెను. కాబట్టి అనేక జాతకములు యీ ముప్పది సంవత్సరములలో పరిశీలించిన తరువాత నా అనుభవములో పొడగట్టిన విషయమిది. దీనికి ఆధారము సాంప్రదాయానుగతములై సూత్రప్రాయముగా నిల్చిపోయిన అనుభవసారము. ఈ విషయమై అనేక సంగతులు, జాతక నారాయణీయము, యోగావళీ ఖండములందు తెల్పియున్నాను.

ముహూర్త భాగము ముఖ్యమైనదిగా మన దేశమున వాడబడు చున్నది. పిన్నవారు మొదలు పెద్దవారు వరకును పామరులు మొదలు పండితుల వరకును సర్వ కర్మలయందును నిత్యము యిది వాడుకలో నున్నది. షోడశకర్మలును చంద్రుని షోడశ కళలను బట్టి నిర్ణయింపబడినవి. సూర్యుడు జీవరూపమును, చంద్రుడు మనో రూపమును బొందుచున్నారు. అట్లై సూర్యుడు పరమాత్మ రూప మగు కాలరూపము, చంద్రుడు శక్తి రూపములు పొందుచున్నారు. అనగా ప్రవర్తనారూపకమగు కర్మకు కారకులగుచున్నారు. కాబట్టి చంద్రుడు మనోరూపమై, మనము చేయు సర్వ శుభాశుభ కర్మలకు తన కళలయొక్క వృద్ధి క్షయముల ననుసరించి మార్పులకు కారణ భూతుడగుచున్నాడు. ఈ కారణము వలన వేదవిహిత కర్మలకు చాంద్రమాన మాధార మగుచున్నది. ఈ ముహూర్త భాగమున ఆయా ముహూర్తముల కొరకా విధులను మహర్షులు నిర్ణయించి యున్నారు. వారు చెప్పిన విధులను ప్రజ్ఞతో ముహూర్తములను నిర్ణయించి నపుడు, అనేక ముహూర్తములలో సత్ఫలితములు కలుగుచుండుట నా అనుభవము. తలపెట్టిన కార్యములను బట్టి ముహూర్తము నిర్ణయించవలెను.

జ్యోతిషమునకు ఉపాంగములగు, వాస్తు శిల్పము, ధర్మశాస్త్రము, శాంతి విషయముల గురించి కొంత చెప్పవలసి యున్నది. కాని యిది సమయమును, స్థలమును కాదు. కావున నీ జ్యోతిశ్శాస్త్ర ప్రశంసను యింతటితో విరమించుచున్నాను.

ఇట్లు

7-7-57 వాడ్రేవు సూర్యనారాయణమూర్తి

శ్రీ లక్ష్మీహయగ్రీవాయనమః

రాజమహేంద్రవర పురపాలక సంఘ సభ్యులు

మహారాజశ్రీ జిల్లా సుబ్బారాయ శ్రేష్ఠిగారి

ప్రశంసా పద్యములు

(ముక్కవల్లి అన్నప్పదీక్షితులు)

సీ. సుబ్బరాయుని దానమబ్బని దీనుండు
ప్రజలలో లేఁడను వార్తసాక్షి
సుబ్బరాయుని విత్తశోభకు స్థిరమగు
గ్రంథసంఘంబులు కలవుసాక్షి
సుబ్బరాయుని మనసుబ్బును భక్తిచే
ననుటకు దేవార్చ యగునుసాక్షి
సుబ్బరాయు వినయశోభకుఁ బండిత
వృద్ధులే యగుదురు పెద్దసాక్షి
తే. గీ. సూర్యచంద్రులు కలకాల మార్యజాతి
కెల్ల నుపమానభూతుని జిల్లవంశ
సుబ్బరాయుని సద్గుణశుద్ధశీలు
నెల్లభంగుల గాచుత మీశ్వరుండు.

సీ. ధనము వృద్ధినిఁగన్న వినయంబు తగ్గదు,
వేల్పుల పూజలు వీడకుండు
సిరి యీ కార్యంబు నెఱవేర్చవలెనన్న,
సాహసంబున వానిఁ జక్కఁబఱచు
సభ్యుఁడై పురపాల సంఘంబులోపల,
గర్వ మావంతేనిఁ గాంచకుండు
పురపాలనంబులోఁ బొరపాట్లు గల్గిన,
మది నేవగించుచు మాన్పుచుండు.
ఆ. వె. ఇట్టి సుగుణపేటి సెట్టికులోత్తరుఁ
బోలు జనులు పుడమిఁ బుట్టబోరు
వీని సుబ్బరాయు వెన్నుఁడు కరుణతోఁ

స్వస్తిశ్రీ చాంద్రమాన హేమళంబ నామ సంవత్సర ఆషాఢ
ఏకాదశి ఆదివారం ది 7-7-1957 శ్రీ విస్సా అప్పారావు
అధ్యక్షత క్రింద జరిగిన పౌరసన్మానసభ యందు సమర్పింపబడిన

అభినందన సన్మాన పత్రము

రాజశ్రీ వాడ్రేవు సూర్యనారాయణ మూర్తి బి. ఏ. గారికి
రాజమహేంద్రవరం

సఖూ,

ఁ అసమాన జ్యోతిష విద్యాజ్ఞాన పాటవముచే అనేకమంది
ఏ ఆనందపరచి, తృప్తిపరచి ఆపత్సమయంబున చేయూత
వారి కృతజ్ఞతను అప్రయత్న పూర్వకముగా అందుకున్న
పులు మీరు. ఈ భాగ్యము అనన్యము. అసాధారణము.
మానము. మీ జ్యోతిష విద్యావైభవము, మీ వంశాను
న వైదుష్యము, మీచే సముపార్జితమైన, అపారమైన
వజ్ఞానముతో మేళవింపబడి మీ జ్యోతిషవిద్య నిరపేక్షా
పొంది లోకమున కెంతో మేలు చేసినది. ఇది మా అనుభవ
హృదయాంతరాళము నుండి ప్రతిధ్వను లిచ్చుచున్నది.

రు జ్యోతిష విద్యాప్రవీణులు. వాస్తు, శిల్పశాస్త్ర పారం
. సామాన్యులకు దుర్లభమైన ఆధ్యాత్మిక చింతనము మీకు
నది. పూర్వపుణ్యవశమున బ్రహ్మజ్ఞాన నిధానములు మీరు.

మీరు చేసిన లోకోపకారమును గుర్తించి ఆంధ్రలోకము నేడు రాజమహేంద్రపుర వాస్తవ్యులు, పురప్రముఖుల యెదుట మీ వైదుష్యమును, మీ విశాల హృదయమును, జనోపకార చింత యును మొదలైన మీ సుగుణములను ఉగ్గడించుటకు మాకీ అవ కాశము కలిగినందుకు మేము ధన్యులమని భావించుచున్నాము. మీవలె జ్యోతిషవిద్యార్ణవము మథించి అమృతప్రాయమైన అనుభవ సారమును గడించిన విద్వాంసులు దేశమందు మిక్కిలి అరుదుగా నున్నారు. అట్టిచో మీవలన అపారమైన ఉపకారము పొందినవార మగుచు మా కృతజ్ఞత తెలుపుకొనుటకు మిమ్ముల నాహ్వానించి మీకు అంబరముల నొసగి భవద్రచితములైన గ్రంథముల నచ్చొత్తించి, ప్రకటించి తనివితీరక యీ మహోత్సవ సమయమున మా కృతజ్ఞతా సూచకముగను, మీ విద్యాప్రభావము వెల్లడి యగుటకు మీకు "జ్యోతిష విద్యాభూషణ" అను బిరుదమును సమర్పింపమని అధ్యక్షులను ప్రార్థించుచున్నాము. సద్భావముతో మేము సమర్పించిన మన్నన సత్కారములను హృదయ పూర్వక ముగా స్వీకరించి మమ్ముల నానందింపజేయ గోరుచున్నాము.

ఇట్లు

సన్మాన సంఘము

అధ్యక్షులు

శ్రీ భావరాజు వెంకటకృష్ణరావు
యం. ఎ. బి. ఎల్, అడ్వొకేటు

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య
అడ్వొకేటు

శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి
సహాయ కార్యదర్శి

సభ్యులు

1. శ్రీ వాడ్రేవు వెంకప్పారావు, జమీందారు
2. ,, జిల్లా సుబ్బారావు, మునిసిపల్ కౌన్సిలర్
3. ,, జి. వరదారావు
4. ,, ఇన్నమూరి చెంచయ్య, మునిసిపల్ కౌన్సిలర్
5. ,, బచ్చు సత్యానందం బి. ఏ, మునిసిపల్ కౌన్సిలర్
6. ,, కోణగళ్ళ వెంకటేశ్వరరావు
7. ,, ఉండవిల్లి శంకరకోటేశ్వరరావు, ప్రశిడెంటు, భారత సేవక సమాజ్
8. ,, మన్యం వెంకటకృష్ణ పాపారావు
9. ,, పి. ఘనశ్యామదాసు, బ్యాంకర్
10. ,, సలుమూరు పోతురాజు
11. ,, దొంతంశెట్టి తాతాచార్యులు
12. ,, తమ్మినీడి సుబ్బారావు, భారత్ మోటారు వర్క్సు
13. ,, గోవిందరాజుల అబ్బన్న, ఇటికాయలపల్లి
14. ,, దేవరపల్లి సూర్యారావు, ఆంధ్రా జనరల్ ఫైనాన్సు కార్పొరేషన్
15. ,, అరవ వెంకటస్వామి
16. ,, కొండూరి గంగరాజు
17. ,, దండమూరి వెంకటకృష్ణారావు
18. ,, చిట్టూరి వెంకట దుర్గాప్రసాదరావు
19. ,, కాంద్రేగుల శ్రీనివాస జగన్నాథరావు బహద్దూర్
20. ,, పూసరాల పుల్లయ్య
21. ,, నిడమర్తి నరసింహం
22. ,, జయంతి లక్ష్మీనృసింహశాస్త్రి

అధ్యక్షా, రాజమహేంద్ర పురప్రముఖులారా!

మీరు నాయందు అత్యంత ఆదరాభిమానములు కలిగి, నా జ్యోతిష శాస్త్ర ప్రావీణ్యమును వాస్తు శిల్పశాస్త్ర జ్ఞానమును మీ మీ శ్రేయోభివృద్ధుల కొరకు నిష్కామ చింతతో ఉపయోగించి మీకు తోడ్పడినానని, సద్భావముతో మీరు చేసిన యీ సన్మాన సత్కారములకు నేను మిక్కిలి సంతోషము పొందుచున్నాను. మరియు యీ సన్మాన సత్కారములు వ్యక్తిగతముగా నాకు చేసినవని గాక జ్యోతిషశాస్త్రవిద్యకు, తదుపాంగమైన వాస్తు శిల్ప శాస్త్రముకు చేసిన ఘన సత్కారమని నేను భావించుచున్నాను. నే నెరిగినంతవరకు యిట్టి సన్మానము జ్యోతిశ్శాస్త్రవేత్తకు, దైవజ్ఞునకు జరిగియుండలేదు. నేను, తమకు చేసిన స్వల్పసేవకు మీరింతగా సన్మానించుట, బహూకరించుట, బిరుదు పట్టము నొసంగుట నా మహాభాగ్యమని తలచుచున్నాను. మీరిచ్చిన సన్మానపత్రమున తెలిపినటుల, నా జ్యోతిష శాస్త్ర ప్రావీణ్యము, అనుశ్రుతమును, సంప్రదాయ సిద్ధమును, అనుభవసారమును అయివున్నది.

నే నెప్పుడును యీశ్వరార్పిత చిత్తవృత్తితో నుండుటకు నిరంతరము కృషి జేయుచున్నాను. ఈ విషయము మీరు ఘనముగా వర్ణించినారు. ఇది భగవత్కృపా విశేషము. మీరు ప్రశంసించిన నా పాండిత్యవిశేషము, మహామేధావులును, ఏకసంతగ్రాహులును, అపార జ్యోతిష పాండిత్య మహిమగలవారును నాకు గురువులు అగు మా తండ్రిగారి వలన నాకు సంప్రాప్తమయినది. కావున నీ సత్కారము వారికి గూడ చెందినట్లుగా నేను భావించుచున్నాను.

కవిసార్వభౌమ, మహామహోపాధ్యాయ,

కళాప్రపూర్ణేత్యాద్యనేక బిరుదాంకితులు

ఆంధ్ర ప్రభుత్వాస్థాన కవిశ్వరులునగు

బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

బ్రహ్మశ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తి

బి. ఏ. గారికి

ది 7–7–57 తేదీన జ్యోతిషవిద్యాభూషణ బిరుదప్రదాన
సన్మాన సభలో చదివిన ప్రశంసా పద్యములు.

ఉ. గాయక భక్తలోకమును గావగనుండిన వేదమాతసం
ధ్యాయకుఁడై యభిజ్ఞజనతావినుతాత్ముకు నర్చిరాది మా
ర్గాయితమూర్తియై భువనరక్షకుఁడై వెలుగొందు సూర్యనా
రాయణమూర్తి నైజమగు నాఖ్య నెసంగెడు మూర్తిఁబ్రోచుతన్.

సీ. విద్వజ్జనుల గాంచి విపుల దారిద్ర్యోగ్ర
తోదధిదాటించు నోడ రేవు
అనదలౌ వారల నాపదంభోనిధి
నొయ్యన దాటించు నోడ రేవు
పరుల కసాధ్యమై పరగెడు రాజకీ
యోదధి దాటించు నోడ రేవు
సకలకష్టములకు సదనమౌ సంసార
కోగ్రాబ్ధిదాటించు నోడ రేవు
అట్టియోడ రేవు సన్వయమాదిం జేర్చు
కొనగ గలుగునట్టి కులమునందు
సూరివర్యుడగుచు సూర్యనారాయణ
మూర్తికీర్తనీయ కీర్తిబొలుచు,

ఉ. పాయక రాణ్మహేంద్రపుర పండితవర్యులు ఏడు బూర్ణకుం
భాయిత గౌరవం బొసగి ప్రస్తుతిసేయుచు జ్యోతిషంబునన్
శ్రీయుత భూషణంబనుచు జెప్పుచునుండిరి నేడు సూర్యనా
రాయణమూర్తి నీగరిమ భాగ్యవిశేషము నా దలంచెదన్.

శా. జ్యోతిశ్శాస్త్ర మపారసాగరము సంస్తోత్రాతిపాత్రంబు వి
ఖ్యాతాత్యద్భుత తత్త్వదర్శనము దివ్యప్రాభవోపేత మా
జ్యోతిర్విజ్ఞుని దేవతాంశభవుడంచుం జెప్పగా నొప్పునో
జ్యోతిర్భూషణ! వాడ రేవుకులబంధూ! సూర్యనారాయణా!

ఉ. సూర్యుని సత్ప్రకాశమున సూరెలనుండు గ్రహంబు లొప్పుచున్
బర్యటనంబొనర్చు సురవర్త్మమునందు పదార్థభావ సం
పర్యుదయంబె జ్యోతిషసమంచిత నామమునొందె నీవు నా
సూర్యుని పేరివాడవలసూక్తము నీదియనంగ నొప్పదే.

కం. జ్యోతిష విద్యాభూషణ!
జాతక సిద్ధాంతములను జాలితి మూర్తం
బేతన్మాత్రము నీ కో
జ్యోతిశ్శాస్త్రీ! బుధేంద్ర! శుభమగు నీకున్.

శ్లో॥ స్వస్త్యస్తు వాడ్రేవు కులప్రదీప!
శ్రీసూర్యనారాయణనామధేయ
జ్యోతిర్విదాం భూషణ! తేజసోఽస్తు
దీర్ఘాయురారోగ్యపరంపరాస్తు

స్వస్తి సమస్త మంగళానిభవంతు.

ఇట్లు,
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

శ్రీ సత్యవోలు శేషగిరిరావు బ్రహ్మశ్రీ శ్రీవాడ్రేవు సూర్యనారాయణమూర్తిగారికి ది 7–7–57 తేదీని "జ్యోతిష విద్యాభూషణ" బిరుద ప్రదాన సన్మానసందర్భమున నొసగిన పద్యరత్నములు.

శ్రీవాసించుకు శేశయప్రతతికిం బ్రీతిం బ్రసాదించు నే
దేవాధీశుడు కల్పకేనికి లసత్తేజం బెవం డిచ్చు నా
దేవుం డామిత సర్వసంపదలతో దీర్ఘాయువుం గూర్చుచున్
శ్రీవాడ్రేవుకులార్ణవామృతకరున్ శ్రీసూర్యనారాయణున్.

"జ్యోతిష విద్యాభూషణ!"
ఖ్యాతింగొన్నావు సద్గుణావాలా! యీ
రీతి నిను సత్కరించుట
ప్రీతిని శాస్త్రముకు సత్కరించుట కాదే!

చదివిరిగాక శాస్త్రమును సాంతముగా మహనీయులెందరో
చదువులలోని మర్మములు చర్చయొనర్చి సమన్వయించి యి
య్యదనున నీగతిన్ ఫలములబ్బు నటంచు వచించు ప్రజ్ఞ నీ
యది యని పండితోత్తములు నాడుట నీ సుకృతంబు జాటదే.

మరియు నింక నొక్కమాట వచించెద
నీవు నొడువుఫలము నిక్కమాట
పలువు రాడుకొనరె వాక్శుద్ధి కలవాడ
వనుచు నాంధ్రదేశమందు నెల్ల.

వాంఛితార్థమొసగి వాడ్రేవు వంశాబ్ధి
చంద్రనిభుని జ్యోతిషప్రవీణు
సుగుణరత్నరాశి సూర్యనారాయణు
రక్షసేయుగాత గ్రహగణంబు.

రాణ్మందిరం
7—7—57

ఇట్లు
స॥ శేషగిరిరావు

శ్రీలక్ష్మీ హయగ్రీవాయనమః

మహారాజ శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తిగారికి,
"జ్యోతిష విద్యాభూషణ" బిరుద ప్రదాన సమయమున
ఆశీర్వదించిన పద్యములు

శ్రీయుత వాడరేవుకుల శేఖరుఁడైన ప్రధాని సూర్యనా
రాయణమూర్తినిన్ బటు నిరామయముల్ సుత పుత్రికా కళ
త్రాయువులన్ మహాధనము దైవము భక్తినిఁ గీర్తినిచ్చి యా
శ్రీయుతమూర్తియైన హయశీర్షుఁడు బ్రోచుత మెల్లకాలమున్॥

గ్రహముల శాసనాన రవి గౌరవమందె ఖగోళమందునన్
గ్రహముల శాసనంబునను గౌరవమందెను సూర్యనామకుం
డిహమున, నామధేయము వహించియుఁ దద్విధినేర్చెగావునన్
గ్రహపతి గాచుఁగాత చిరకాలము సూర్యుని విశ్వరీతులన్॥

నీతికి నిల్చి లౌకికము నేరిచి విత్తముఁ గోరకుండఁగా
జాతివిచక్షణం బిడక సర్వజనంబుల నొక్కతీరుగా
జాతకభాగమందుగల శక్తినిఁజూపి ఫలంబుఁ జెప్పు నా
చేతము వాక్కు శుద్ధిగల శెట్టిని సూర్యుని విష్ణుఁ బ్రోచుతన్॥

ముక్కవిల్లి అన్నప్పదీక్షితులు
తెలుఁగు పండితుడు
రాజమహేంద్రవర పురపాలక
సంఘోన్నత పాఠశాల

రాజమండ్రి
7-7-57

శ్రీ సూర్యనారాయణమూర్తిగారికి పురప్రజల ఘనస్వాగతము

జూలై 7 : నేటిరాత్రి 7 గంటలకు విక్రమహాలులో జ్యోతిష విద్యాప్రవీణులు వాస్తు శిల్పశాస్త్రపారంగతులైన శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తి బి. ఎ. గారికి పూర్ణకుంభంతో జ్యోతిష విద్యాప్రవీణ బిరుదుప్రదానంతో దుశ్శాలువలతో పురప్రజలు

ఘనసన్మానం చేశారు. ఆస్థాన కవివరేణ్యులు ఆప్యాయంగా ఆశీస్సుల నొసగారు.

శ్రీ సూర్యనారాయణమూర్తిగారు రాజవీధిగుండా ఫ్రాశే గుతూ విక్రమమహలు సింహద్వారంవద్దకు రాగానే వారికి ఆహ్వాన సంఘం తరఫున శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారిచే పూర్ణ కుంభము, సన్మాన సభలో పురప్రజల తరఫున అధ్యక్ష పీఠము నలంకరించిన ప్రొఫెసర్ శ్రీ విస్సా అప్పారావుగారిచే "జ్యోతిష విద్యాభూషణ" బిరుదు ప్రదానం, సన్మాన సంఘం తరఫున శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారిచే అభినందన సమ్మానపత్రం, శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారిచే దుశ్శాలువలు, నూతన వస్త్రములు సమర్పింపబడగా, శ్రీ సూర్యనారాయణమూర్తిగారు తమచే రచింపబడిన గ్రంథాలను కార్యకర్తలకు బహూకరించారు. పుర ప్రముఖులు, అధికారులు, వర్తక శ్రేష్ఠులేకాక బెజవాడనుండి వచ్చిన డా॥ తోలేటి కనకరాజుగారుకూడ పాల్గొన్న యీ సన్మానసభ కుమారి అల్లు సత్యవతి అండ్ పార్టీవారి గానకచ్చేరి తోను బ్రహ్మశ్రీ పోతుకూచి రామమూర్తిశాస్త్రి మొదలగు పండితుల వేదాశీస్సులతోను విజయవంతంగా ముగిసింది.

నేటి సా॥ 5 గం॥లకు నాళంవారి సత్రంవద్ద సన్మానసంఘ సమావేశమై మోటారు శకటంపై శ్రీసూర్యనారాయణమూర్తిగారిని మంగళవాయిద్యాలతో రాజవీధిగుండా విక్రమహాలుకు తీసికొని వచ్చారు. మోటారు శకటంలో శ్రీ మూర్తిగారికి ఇరువైపులా శ్రీభావరాజు వెంకటకృష్ణారావు, మద్దూరి శివరామకృష్ణయ్య గార్లు ఆసీనులుకాగా, ముందుభాగంలో శ్రీ పూసరాల పుల్లయ్య గారు ఆసీనులైనారు. శకటమునకు ముందు శ్రీయుతులు జి. వరద రావు, యిన్నమూరి చెంచయ్య, నలుమూరి పోతరాజు, జిల్లా సుబ్బారావు, గొర్తెల అప్పలస్వామి, చేబ్రోలు నారాయణ ప్రభృతులు నడిచారు.

ఆహ్వానసంఘంవారి తరఫున శ్రీ భావరాజు వెంకటకృష్ణారావు

గారు, ప్రొఫెసర్ శ్రీ విస్సా అప్పారావుగారిని అధ్యక్ష స్థానానికి ఆహ్వానించారు.

శ్రీ విస్సా అప్పారావుగారు, శ్రీ వాడ్రేవు సూర్యనారాయణ మూర్తిగారికి తమకుగల పూర్వపరిచయాన్ని తెలియజేసి శ్రీ మూర్తిగారు అనుశ్రుతంగా, సాంప్రదాయసిద్ధంగా తయారైన గొప్పజ్యోతిషవిద్వాంసులని ప్రశంసించారు.

పూర్వపుణ్యం, సంస్కారబలంచేత లభ్యమయ్యే యిటువంటి శాస్త్రపరిజ్ఞానాన్ని లోకుల ప్రయోజనార్థం ఆధ్యాత్మిక దృష్టితో ఉపయోగించే వారి శక్తిసామర్థ్యాలను కీర్తించారు. వారి రచనలైన జాతకనారాయణీయ, జాతక చంద్రికలనుగూడ ప్రస్తుతించారు.

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారు, శ్రీయుతులు యస్. కృష్ణయ్య చెట్టి (స్పెషల్ ఆఫీసరు, గుంటూరు) ఆర్. వి. సీతారామా రావు (అడిషనల్ జిల్లాజడ్జి) మొదలగు ప్రముఖులనుండి వచ్చిన సందేశాలను, సన్మానసంఘంతరపున అభినందన సన్మాన పత్రాన్ని చదివి వారికి సమర్పించారు.

కవికుమార్ సత్యవోలు శేషగిరిరావుగారు పద్యాలుచదివారు. శ్రీయుతులు వేమరాజు వెంకటేశ్వర్లు, నల్లాన్ చక్రవర్తుల రంగాచారి వారిప్రతిభావిశేషములను తెలియజేశారు.

ఆంధ్ర ఆస్థానకవి బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు తమఅస్వస్థతను లెక్కజేయక శ్రీమూర్తిగారికి ఆశీస్సులనొసగుచు పద్యములు చదివారు. శ్రీ చేబ్రోలు నారాయణ, మన్యం వెంకట కృష్ణపాపారావుగార్లచే ఒసంగబడిన శాలువలు, నూతన వస్త్రములు శ్రీమూర్తి గార్కి శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారిచేబహూకరింపబడినవి.

పిదప అల్లు సత్యవతి అండ్ పార్టీవారి గానకచ్చేరీ పండితుల వేదాశీస్సులతో సమావేశం ముగిసింది. సమావేశానికి శ్రీమునిరెడ్డి (హాస్టల్ సూపరింటెండెంటు) శ్రీ విశ్వనాథరెడ్డి (మ్యునిసిపల్ కమిషనర్) గార్లు తదితర హాస్టల్ ఉద్యోగులుకూడ హాజరైనారు.

— రాజమండ్రి సమాచారము

జ్యోతిషపండితునికి ఘన సన్మానము

రాజమహేంద్రవరంలో

శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తిగారికి

రాజమహేంద్రవరం జులై 8: — 45 సంవత్సరాలకు పైగా జ్యోతిష, వాస్తు, శిల్ప, శాస్త్రాల పరిశోధనలో కృషిచేసిన శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తిగారికి 7 తారీఖు సాయంకాలం రాజమహేంద్రవరంలోని విక్రమ హాలులో ఏర్పాటు చెయ్యబడిన సన్మానసభలో సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ శ్రీ విస్సా అప్పారావుగారు పురప్రజల తరఫున "జ్యోతిష విద్యాభూషణ" బిరుదు ప్రదానం చేసారు.

పట్టాభిషేకసమయంలో రాజాధిరాజులకు గౌరవప్రదంగా సమర్పించు పూర్ణకుంభాన్ని ఆజ్యోతిషశాస్త్ర పారంగతునికి ఆహ్వాన సంఘంతరఫున శ్రీభావరాజు వెంకటకృష్ణారావుగారు సమర్పించారు.

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారు అభినందన సన్మానపత్రాన్ని, శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారు దుశ్శాలువలు బహూకరించారు.

శ్రీ సూర్యనారాయణమూర్తిగారిని నాళంవారి సత్రంనుంచి ఆ సాయంకాలం మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విక్రమ హాలుకు తీసికొని వచ్చారు.

శ్రీ విస్సా అప్పారావుగారు తన అధ్యక్షోపన్యాసంలో వాడ్రేవు సూర్యనారాయణమూర్తిగారితో 25 సంవత్సరాలనుండి తనకున్న పరిచయాన్ని తెలియజేసి 45 సంవత్సరాలుగా ఆయనజ్యోతిశ్శాస్త్ర పరిశోధనలో అమోఘమైన కృషిచేసి 'జాతక నారాయణ', 'ముహూర్త సింధు', 'షడ్వర్గబలం' అనే గ్రంథాలను రచించారని చెప్పారు.

కొంతకాలం క్రిందట విద్యాధికులైన మన భారతీయులే మన పూర్వశాస్త్రాలను అందులో ముఖ్యంగా జ్యోతిశాస్త్రాన్ని నిందిం

చుట పరిపాటైపోయిందని, కాని నేడు మన శాస్త్రిలలో విలువను నిజానిజాన్ని గుర్తించి తమ పూర్వవైఖరిని మార్చుకొన్నారని ఆయన అన్నారు. పుస్తకములద్వారా ఆర్జించిన పరిజ్ఞానమును అది యెంత ముఖ్యమైనదైనా జ్యోతిషములో చాలదనీ, రాబోవు విషయాలను ముందుగా సక్రమంగా సూచించుటకు అంతర్దృష్టి వుండాలని, అదే ఒక ప్రజ్ఞ అని అందులో ముఖ్యంగా స్వల్పాదాయం కొరకు ఆశించకూడదని యీగుణగణాలు సూర్యనారాయణ మూర్తిగారియందు మూర్తీభవించి వున్నాయని అప్పారావుగారు పేర్కొన్నారు.

జ్యోతిశ్శాస్త్రంలో ఆరితేరిన దిట్టయని ప్రఖ్యాతిగాంచిన తన తండ్రిగారివద్ద సూర్యనారాయణమూర్తిగారు ఆ శాస్త్రములోని సూత్రాలను నేర్చుకొన్నారని, తరువాత ఆయనకృషివల్ల జ్యోతిశ్శాస్త్రినికి ఆయన చేయుచున్న సేవవల్ల యింత ప్రజ్ఞా దురంధరుడయ్యాడని ఆయన ప్రస్తుతించారు.

శ్రీ సూర్యనారాయణమూర్తిగారు జ్యోతిశ్శాస్త్రినికి చేసిన సేవను ప్రస్తుతిస్తూ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు తాము రచించిన పద్యాలు చదివారు. సత్యవోలు శేషగిరిరావుగారుకూడా పద్యాలు చదివారు. శ్రీయుతులు వేమరాజు వెంకటేశ్వర్లు, నల్లాన్ చక్రవర్తుల రంగాచార్యులు సూర్యనారాయణమూర్తిగారి ప్రతిభను గూర్చి ప్రసంగించారు. తరువాత చేబ్రోలు నారాయణ, మన్యం వెంకటకృష్ణపాపారావుగార్లచే నొసంగబడిన శాలువలను, నూతన వస్త్రిలను బులుసు పాపయ్యశాస్త్రిగారిచే బహూకరింపబడినవి.

శ్రీ మద్దూరి శివరామ కృష్ణయ్యగారి వందనసమర్పణ తర్వాత సభ ముగిసింది.

— ఆంధ్రప్రభ

జ్యోతిషశాస్త్రంలో పాండిత్యానికి ప్రశంసలు

రాజమండ్రి, జులై 8 : జ్యోతిశ్శాస్త్ర ప్రముఖులు శ్రీ వాడ్రేవు సూర్యనారాయణమూర్తికి నిన్న గొప్ప పౌర సన్మానం జరిగింది. శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీ సూర్యనారాయణమూర్తిని పురవీధులలో వూరేగించి సభాస్థలానికి తీసుకువచ్చారు. శ్రీబులుసు పాపయ్యశాస్త్రి వారికి పూర్ణకుంభము నిచ్చి స్వాగత మిచ్చారు. శ్రీ భావరాజు వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ శ్రీసూర్యనారాయణమూర్తి జ్యోతిశ్శాస్త్ర ప్రతిభను ప్రశంసించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ యీశాస్త్రంలో తమకు మొదట్లో నమ్మకంలేదని తరువాత చర్చలఫలితంగాను, శ్రీసూర్యనారాయణ మూర్తి తమ విషయంలో చెప్పిన విశేషాలవల్లను నమ్మకం కలిగిందని చెప్పారు.

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య సన్మానపత్రం చదివారు. సన్మానసంఘం తరఫున సభాధ్యక్షులు శ్రీ సూర్యనారాయణమూర్తికి "జ్యోతిష విద్యాభూషణ" బిరుదు నిచ్చారు. శ్రీమన్యం వెంకటకృష్ణపాపారావు, శ్రీ చేబ్రోలు నారాయణ చెరియొక శాల్వ నిచ్చి సత్కరించారు. శ్రీ సూర్యనారాయణమూర్తి రచించిన రెండు గ్రంథాల ప్రచురణకు సన్మానసంఘం నిశ్చయించిందని శ్రీ వెంకటకృష్ణారావు ప్రకటించారు.

శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి సన్మానసంఘం తరఫున, శ్రీ చేబ్రోలు నారాయణ విడిగా శ్రీ మూర్తికి పట్టు ధోవతులిచ్చారు. వారి భార్యకు పట్టుచీరెలు ఇచ్చి సత్కరించారు. శ్రీ సత్యవోలు శేషగిరిరావు పద్యరత్నాలు చదివారు. శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ఆశీర్వచన పద్యాలు చదివారు.

కుమారి అల్లు సత్యవతి ఫిడేలు వాయించింది.

— ఆంధ్రపత్రిక

ASTROLOGER HONOURED

Rajahmundry, July 3 : Mr. Vadrevu Suryanarayanamurthy, a well-known astrologer was honoured at a function held in the Vikrama Hall last evening by a Citizens' Committee, headed by Mr. B. V. Krishna Rao, founder of the Andhra Historical Research Society.

Presiding on the occasion, Prof. Vissa Appa Rao said that for some time past it had been a fashion among educated Indians to decry our ancient sciences, particularly astrology. But to-day they had come to realise that, after all, there was something worthy and enduring in our Sastras. Continuing he said Mr.Suryanarayana Murthy had put in nearly 35 years patient research in our ancient texts on astrology and published monumental works like *Jataka Narayaneeyam, Muhurtha Sindhu and Shadvargabalam* etc. They embodied a synthetic understanding of Parasara, Jaimini, Sripathi and Varahamihira, coupled with practical application of the Sutras after a systematic comparison of lakhs of horoscopes.

Prof. Apparao said mere text-book knowledge in astrology, however important, was not enough for predicting accurately coming events. One should possess something of an inner vision and, what was more, one should not always hanker after pecuniary gain. Mr. Suryanarayanamurthy had these qualities in abundance, Prof. Apparao said.

Earlier, Mr. Suryanarayanamurthy was taken in a procession along the Main Road from the Nalam's Choultry to the Vikrama Hall, where he was presented with *Poorna Kumbham*. Mr. M. Sivaramakrishnayya presented an address to him on behalf of the Citizens' Committee. Sri Sripada Krishnamurty Sastri, Poet-Laureate of Andhra Pradesh, read poems in praise of Mr. Suryanarayanamurty's contribution to astrology.

Shawls and silk sarees were presented to Mr. and Mrs. Suryanarayanamurty.

Prof. Apparao conferred the title of "Jyotisha Vidyabhushan" on Mr. Suryanarayanamurty, with the approval of the people gathered on the occasion.

Mr. M. Sivaramakrishnayya proposed a vote of thanks. The function ended after a music performance. — The Hindu

Rajahmundry, July 12: Sri Vadrevu Suryanarayana murthi, well-known astrologer of Andhra, was honoured with the title of "Jyothisha Vidyabhushan" at a function held in the Vikrama hall on July 7 by a Citizens Committee headed by Dr. B. V. Krishna Rao, founder of the Andhra Historical Research Society. Prof. Vissa Apparao who presided said after 35 years of laborious research, Mr. Suryanarayanamurthi had published valuable works like "Jathaka Narayaneeyam", "Muhurtha Sindhu" and "Shadvargabalam" Purnakumbham and an address on behalf of the Citizens' Committee were also presented to Mr. Suryanarayana murthy. Sri Sripada Krishnamurthy Sastry, Andhra Poet-laureate read poems in praise of Mr. Suryanarayanamurthi's contribution to astrology. Shawls and silk clothes were presented to the author by Messrs. M. V. K. Paparao, D. V. Ramana, and Mr. and Mrs. C. Narayana. — Indian Express

ASTROLOGER HONOURED

Rajahmundry, July 8 : Mr. Vadrevu Suryanarayanamurthy, B. A., of the Posts and Telegraphs Department, who is a well-known astrologer, was honoured at a public meeting held in the Vikrama Hall under the presidentship of Professor Vissa Appa Rao Pantulu, retired Principal of the University College. Mr. B. V. Krishna Rao, M.A., B.L., Chairman of the Reception Committee announced that the committee had undertaken the printing of Mr. Murthy's works on astrology

'Jataka Narayaneeyam' and 'Yogavali Khandam'. Mr. Madduri Sivaramakrishnayya, Government Pleader, read and presented the reception committee's address and also read messages from Mr. R. V. Sitharama Rao, District Judge, Nellore, etc. Telugu Poet-Laureate. Mr. S. Krishnamurthy Sastry. blessed Mr. Murthy. Messrs. M. V. K. Papa Rao, C Narayana, and B. Papayya Sastry, presented Kashmir shawls, silk clothes, etc. Mr. Murthy was honoured by the confirmation of the title of 'Jyothisha Vidya Bhushan' by the President of the meeting at the request of the Reception Committee. Mr. Murthy thanked all for the honour done to him.

— Deccan Herald

ASTROLOGER HONOURED

Rajahmundry Function

Rajahmundry, 16 July : Mr. Vadrevu Suryanarayana Murthi, Astrologer was honoured by the public of Rajahmundry on Sunday at a public meeting held in Vikrama Hall. Prof. Vissa Apparao presided.

Those present included Mr. T. Muni Reddi, Superintendent of Post Offices, Mr. D. Viswanadha Reddi, Municipal Commissioner. Prof. Damerla Venkata Rao,. Mr. T. S. R. Narasimha Rao, Mr. A. V. Raghava Rao and Mr. Vadrevu Bapiraju.

Mr. Madduri Sivaramakrishniah, Government Pleader, presented an address to Mr. Suryanarayana Murthi and read the messages received. Kavi Sarvabhowma, Sripada Krishnamurthi Sastri, Andhra Poet-Laureate, pronounced the benediction. Messrs M. V. K. Papa Rao, C. Narayana and Bulusu Papayya Sastri presented Kashmir shawls and silk clothes to Mr. and Mrs. Suryanarayana Murthi.

The meeting conferred the title of "Jothisha Vidya Bhushan" on Mr Suryanarayana Murthi. Mr. Suryanarayana Murthi thanked the public for the honour done to him.

- The Mail

పీఠిక

నే నీ జ్యోతిష గ్రంథమును జాలకాలము క్రిందటనే అనగా సుమారు 7 సంవత్సరముల క్రిందట రచియించిన వాడనయ్యును గొన్ని గృహాభిప్రాయములచే నప్పుడు ప్రచురించుటకు వీలులేక శాస్త్ర ప్రచారమునకుం బ్రస్తుత స్థితిగతు లనుకూలముగ నుండుటచేతను, ఆంధ్ర దేశమున నన్నిజిల్లాలనుండి పెక్కుండ్రు సిద్ధాంతులును, విద్యాధికులును, ప్రోత్సహించుటచే నిద్దానిని బ్రచురించి యీ యాంధ్ర ప్రపంచమున జ్యోతిష శాస్త్రజ్ఞుల కరము నలంకరించు భాగ్యము లభించినది. ఇది తొలుదొలుత 1925 వ సంవత్సరమున బ్రారంభించినాను. గాని యప్పుడు వ్రాసినదానిలో సాంప్రదాయములు తక్కువగానుండుటచే తిరిగి 1928 వ సంవత్సరమున బ్రస్తుత రూపమున ననేకవందల సాంప్రదాయముల నిందు బొందుపరచితిని. ఈ గ్రంథము కేవల మితర గ్రంథములవలెగాక యాంధ్రదేశము నందున్న యనేక వందల పురాతన తాటియాకుల గ్రంథములజూచి చెన్నపట్టణమున దాటియాకు పుస్తకముల భాండాగారమునందలి జ్యోతిష గ్రంథములను గొన్నిసంవత్సరము లామూలాగ్రముగం బరిశీలించి, సుమారు 14-15 సంవత్సరములుపైగా నేబది యరువది వేల జాతకములుచూచి యేకారికలమీద జ్యోతిష శాస్త్రము వ్రాయబడినదో, యెట్లు గ్రహములకును, రాసులకును సంబంధము కలదో భావముల నెట్లు కల్పనజేసిరో, భావములందు గ్రహములకు స్థితివలన గలుగు బలాబలములును, అందువలన గలుగు ఫలములును, మొదలగు ననేక ఋషుల యభిప్రాయములు సాంప్రదాయయుక్తముగ సులభశైలి నిందు వ్రాసినాడను.

ఇదిగాక యీశాస్త్రమునకు సాంప్రదాయములు ముఖ్యములు. పూర్వము ఋషులు సాంప్రదాయములు ముఖాముఖిని శిష్యులకుఁ జెప్పి, తరువాత శాస్త్రమును ప్రారంభించిరి. మన దురదృష్టవశమున ఋషులతోఁ బాలు సాంప్రదాయములుగూడ నశించి శాస్త్రమమాత్రము మిగిలినది. ఈ సాంప్రదాయము లచ్చటచ్చట కొన్ని కుటుంబములలోమాత్రము మిగిలినవి. ఈ సాంప్రదాయములు దెలియక జ్యోతిషగ్రంథము లెన్ని జదివినను, శాస్త్రపరిజ్ఞానము కలుగదనుటకు సందేహములేదు. ఈ కారణమువలన గొప్ప పాండిత్యము గల సిద్ధాంతులు నయితము నే యోగమునైనను శాస్త్రమున ఋషులు వ్రాసినప్పు డది యెందుకు వ్రాసిరో చెప్పలేకున్నారు! సరిగదా యెవరికి దోచినట్లువారు, అనుభవమునకు సరిపోవకపోయినను నపార్థముల జేయుచున్నారు.

ఇదిగాక జ్యోతిష శాస్త్ర మపారమగుటను, సంస్కృతాంధ్ర భాషలందు నింతవరకు బ్రచురించిన గ్రంథములంత ప్రాధాన్యములైనవి లేకపోవుటను సిద్ధాంతభాగమందు శ్రద్ధ, జ్యోతిషశాస్త్రమునందు బ్రస్తుతకాలమున మనవారు వహించకపోవుటను నీ శాస్త్రమునకుఁ గొంత ప్రోత్సాహముతగ్గి పరిపూర్ణయౌన్నత్యము కలుగలేదు. శాస్త్రమున మూఁడు మతములు గలవు. అవి యేవియనగా పరాశర్య, జైమిని, శ్రీపతిభట్టు మతములై యున్నవి. ఈ మూఁడు మతములను బూర్తిగా చదివినగాని యీ శాస్త్రముయొక్క గొప్పదనము తెలియదు. ఈశాస్త్రమునకు వృద్ధపరాశరి భిక్షపెట్టినాఁడు. తరువాత నాయనపుత్రుఁడగు బాదరాయణుఁ డనేక సంగతులు, బాదరాయణ వచనములుగా జెప్పినాఁడు. ఇదిగాక పూర్వపారాశరిలో అనేక సంగతులు చెప్పినారు. తరువాత గౌతముఁడు, నారదుఁడు, భృగు, శౌనకుఁడు, భారద్వాజుఁడు మొదలగు ననేక ఋషు

లీమతముననే సంహితలుగా వ్రాసిరి. తరువాత జైమినిమహర్షి బయలుదేరి పారాశర్యాది ఋషుల మతము నాధారముజేసికొని తన బుద్ధివిశేషము నుపయోగించి ప్రత్యేకముగ దనసాంప్రదాయములతో వేరుగ శాస్త్రమును వ్రాసినాడు. సంస్కృత గ్రంథములను శోధింపగ గొంత కాలమువరకు జైమినిమహర్షి పారాశర్యాది మతమును వంచనచేసి తన ప్రావీణ్యము జూపుటకు నీ శాస్త్రము వ్రాసినాడను దురభిప్రాయము ప్రబలి యుండినట్లు కనిపించుచున్నది. ఈ యభిప్రాయము పోగొట్టుటకు బృహస్పతి బయలువేడి బార్హస్పత్య సంగ్రహమను గ్రంథమును వ్రాసి, యందులో నీ రెండుమతములకును భేదము లేదనియును ననుభవమునకు రెండును సరిగా సరిపోవుననియును, జైమిని మతమున గొన్ని విశేషాంశములు కలవనియును, జెప్పి యీ రెండుమతములను సంపుటిచేసి యీ దురభిప్రాయమును దొలగించినాడు.

వృద్ధపరాశర్యమున దొమ్మిది గ్రహములే వ్రాసి వాటిమీద ఫలితములను జెప్పినారు. గాని యీ మతములోనివాడే యగు గౌతముడు, గౌతమ సంహితయందు పరాశర్యములో జెప్పిన తొమ్మిది గ్రహములే కాక మరి మూడు గ్రహములు మాందియనియును, గుళికుడనియును, ధూమ్రకుడనియును, వ్రాసి వాటిమీదగూడ ఫలితములను జెప్పినారు. ఏ కారణముచేతనో, జైమిని మొదలగు ఋషులును, తరువాతవారును, ధూమ్రకునిమాత్రము వదలి, తక్కిన పదకొండు గ్రహములమీదను ఫలితములను జెప్పిరి. తరువాత శ్రీపతి, సత్యాచార్య, వరాహమిహిరులు ఏడు గ్రహములనుమాత్రము తీసికొని ఛాయాగ్రహములను వదలివేసినారు. కాని వీరెందుచేతనో జైమినీ సాంప్రదాయముల నొక్కటైనను బృహజ్జాతకాది తమ గ్రంథములయందు సూచించి యుండలేదు. వీరు

అధ్యాయముల నేర్పరచుటలోఁగూడ పరాశర్యాది మతప్రకారము తన్వాది ద్వాదశభావములను క్రమముగా జెప్పియుండలేదు. తరువాత బయలుదేఱిన కాళిదాసాదులు వారికాలమువరకును దేశమునందు ప్రఖ్యాతిగానున్న శ్రీపతి, వరహామిహిరాదుల మతము ననుసరించక తమ కేరళ ఉత్తరకాలామృతము మొదలగు గ్రంథములయందు పరాశర్యాది ఋషుల మతమును దిరిగి యనుసరించినారు. కాళిదాసుకూడ మాందీ, గుళికులను దీసికొని ధూమ్రకుని వదలివేసినాఁడు. ఏ కారణముచేతనో ఈయనగూడ జైమినీ సాంప్రదాయముల నెత్తుకొనలేదు.

తరువాత ఫలరత్నమాల, జాతకరాజీయాది గ్రంథకర్త లనేకులు పరాశర్య, జైమినీ మతములను రెంటిని తమ గ్రంథములయందు మిళితముజేసి వ్రాసినారు. వేములవాడ భీమకవి మాత్రము తన జ్యోతిషామృతసారమున బారాశర్యాది మతము ననుసరించియే జన్మలగ్న భాగములనుబట్టి ఫలములను వ్రాసినాఁడు. ఈ గ్రంథకర్త లెవ్వరును శ్రీపతి, వరాహామిహిరాదుల మత సాంప్రదాయముల నెచ్చటను వీరి గ్రంథములలో జేర్చియుండలేదు.

ఈ కారణమువలన నేను సుమారు 14, 15 వత్సరములుపైగా నహర్నిశములు ప్రయాసపడి పరాశర్యాది ఋషుల మతమునను, జైమినీమహర్షి మతమునను, శ్రీపతి వరాహామిహిర సత్యాచార్య, యవనాది యాచార్యుల మతమునను, వారివారి సంస్కృతాంధ్ర గ్రంథరాజముల నాంధ్ర తమిళ దేశంబులలో దొరికినంతవరకు సంపాదించి, ఉత్తర హిందూస్థానమున నింతవరకు ప్రచురమైన గ్రంథములనుసంపాదించి తాటియాకుల పుస్తకముల భాండాగారములోని బూర్వపు తాటియాకు గ్రంథములను విమర్శించి యనేక వేల జాతకములతో ననుభవమున సరిచూచి యీ మూఁడు మత

మతములయందలి లోపాలోపములు నిందు సంగ్రహముగ వివరించుకొనుచున్నాను.

ఈ మూడు మతములను జాగ్రత్తగా పరిశీలించి చూచిన యెడల పరాశర్యము అగ్రగణ్యముగా గనుపించుచున్నది. ఆలోచించి చూడఁగా ప్రతి జీవితమును ముఖ్యముగా రెండు భాగములుగా విడదీసినారు. అందు మొదటిది ఆయుర్దాయము, రెండవది యోగము. ప్రతి జీవునకును ఆయుర్దాయము ముఖ్యము. అందువలన ప్రతి జాతకమునకు నిది యొక ప్రత్యేక భాగముగ ద్రిమతములవారును జెప్పుకొనినారు. ఇది యుండినగాని రెండవదగు యోగభాగము లేని యోగము లేదు. అందువలననే లగ్నాధిపతికి పరాశర్యమున నాయుస్థానాధిపత్యము ముఖ్యమయినదిగ జెప్పినారు ఈ లగ్నాధిపతికి ద్వాదశ భావాధిపత్యము కలిగియున్నను, ఆయుస్థానాధిపత్యము వీరికి ముఖ్యమయినది. ఆయుస్థానాధిపత్యమునుబట్టిన గ్రహమునకు నూరాంశ్యాధిపత్యము పట్టునని వేరుగ జెప్పనక్కరలేదు. అందువలననే శ్లో॥ అష్టమం ఆయుషస్థానం, అష్టమాద్యష్టమంచతత్॥ అని చెప్పి, శ్లో॥ అష్టమం నిధనం రంధ్రం॥ అని చెప్పినారు. అనగా అష్టమాధిపతికి ఆయుస్థానాధిపత్యము నిచ్చినవాడే 'నిధనాయ' అనగా మరణమునకు కారకుఁ డగుచున్నాడని చెప్పినారు. ఈ మతమును జైమినీమహర్షి పూర్తిగా నొప్పుకొని యున్నాడు. కారణమేమనగా సూ: ఆయుఃపితృదినేశాభ్యామ్॥ అని చెప్పినాఁడు, దీని యర్థమేమనఁగా పితృశబ్దమునకు లగ్నమని యర్థము. అనగా లగ్నాధిపతినిబట్టియును, ... ఆయుర్దాయము నిర్ణయించినాఁడు. తరువాత అష్టమాధిపతిని బట్టికూడ చెప్పినాఁడు. దీని యర్థమేమనఁగా ఈ రెండు మతములయందునుకూడ లగ్నాధిపతికి లేని భావాధిపత్యములు ద్వాదశభావములందును,

లేవనియును, ఈ యాధిపత్యములను పన్నెండు భావములుగా గల్పించి యొక్కొక్క భావమున కొక్కొక్కనిని యధిపతిగాఁ జేసి యాభావ సంబంధమయిన యాధిపత్యములకు వానిని యధిపతిగాఁ జేసినారు. ఇందువలన సాధారణముగా నా భావసంబంధమైన శుభాశుభములను వాఁడే స్వతంత్రముగా జేయుచుండును. ఇట్లే కారకుఁడును జేయును. కాని యే భావాధిపతిగాని, కారకుఁడుగాని, వారికి జెప్పబడిన శుభాశుభములను జేయలేనపుడు లగ్నాధిపతి యాపని జేయుచుండును. అందువలననే జాతకములో నొకప్పుడు లగ్నాధిపతి మారకము చేయును. ఒకప్పుడు సంతతినిచ్చును. ఒకప్పుడు కళత్రము నిచ్చును. అట్లే ద్వాదశభావాధిపత్యములను జేయుచుండును. ఈ లగ్నాధిపతికి దోషము పట్టినపుడు పయిన జెప్పిన ద్వాదశ భావములకును శుభములకు బదులు అశుభములను జేయును. ఈ సాంప్రదాయము మనసులోఁ బెట్టుకొని ఋషులును రెండు మతములయందును నేభావము చెప్పినను లగ్నాధిపతినిబట్టియును, ఆభావాధిపతినిబట్టియును గలిసి జేర్చినారు. ఉదాహరణము: కుటుంబమునుగురించి చెప్పినపుడు లగ్న ధనాధిపతులను గలిపి చెప్పినారు. అట్లే భ్రాతృభావమునకు లగ్న తృతీయాధిపతులను బట్టి చెప్పినారు. అట్లే కళత్ర భావమునకు లగ్న సప్తమాధిపతులను బట్టి చెప్పినారు.

ఇంతవరకును, పరాశర్యమునకును, నితర మతములకును భేదము లేదు. గాని ఆయుష్కారకత్వము నిరూపించుటలో మాత్రము పరాశర్యమతమును జైమినీ మహర్షియును వరాహ మిహిరాదులనుగూడ యొప్పుకొనలేదు. పరాశర్య మతస్థులగు ఋషులందరును శని నాయుష్కారకుఁడుగా జెప్పినారు. జైమినీమహర్షి యీ యభిప్రాయము నంగీకరింపక రవికి నాయుష్కారకత్వము నిరూ

పించెను, వరాహమిహిరాదులు, ఉచ్చ నీచలనుబట్టియును, వక్ర, ఋజు, అతిచారగతులనుబట్టియును, దివ్యాది సప్తగ్రహములకును, కారకత్వము నిరూపించినారు. అనుభవమునుబట్టిచూడగా జైమిని మత ప్రకారము ఆయుష్కారకత్వము రవి కిచ్చుటయే సమంజస ముగానున్నది. ఈ రవి భాగ్య, లాభములయందున్నను, లగ్నాష్ట మాధిపతియైనను, తులా, వృశ్చిక లగ్నములకు రాజ్యలాభాధిపతి యగును. గనుక రాజ్యమందున్నను, లాభమందున్నను, మంచి యాయుర్దాయము నిచ్చుచున్నాడు. కాని జైమిని చరస్థిరద్విభావ రాసులయందున్న ఆయుస్థానాధిప కారకులనుబట్టి యల్ప మధ్య పూర్ణాయువులను జెప్పినారు. ఇది యనుభవములో గొన్ని వందల జాతకములను సరిచూడగా పూర్ణాయుర్దాయములుగలిగి మృతి బొందినవారికి నల్పాయుర్దాయములు ఈ మతప్రకారము గనుపించుచున్నవి. జైమినిమహర్షి సహితము తాను వ్రాసిన యా యుర్భావసంబంధమయిన సూత్రములయొక్క యుపయోగమును సందేహించినట్లు గనుపించుచున్నది. దీనికి ప్రామాణ్య మేమనగా సూ: సంవాదాత్ప్రామాణ్యం॥ అని చెప్పికొనియున్నాడు. ఈ కారణమువలన నీ గ్రంథమున జైమినీ యాయుర్భాగమును నేను వదలివేసి యోగభాగమునుమాత్రమే వ్రాసినాను.

—♦ యోగ భాగము ♦—

2. ఈ భాగమున జాతకుని శుభాశుభములే గాక జాతకుని పూర్వాపరములు చెప్పబడినవి. ఈ భాగముక్రింద ఆయుర్దాయము తప్ప తక్కిన భావములన్నియును వచ్చును. ఈ విషయమై పరాశర్యమున ననేక సంగతులు చెప్పబడినవి. ఈ భాగమున జాతకుని యొక్క రాజయోగమును, తద్భంగములును, జెప్పి, తరువాత సంసారమూలమయిన కళత్రమును జెప్పి, యటుపైని పూర్వాపర

ములను జెప్పినాను. ఈ విషయమై మూడు మతములవారును వేరు వే రభిప్రాయములను గలిగియున్నారు. పరాశర్యమున జన్మ లగ్నము మొదలు ద్వాదశ భావములను వరుసను జెప్పికొనియు న్నారు. ఈ మతమున నొక లగ్నాధిపతికిదప్ప యితర భావములకు సమానమయిన ప్రాధిక్యత నిచ్చినారు. అందువలన నధ్యాయము లనుగూడ భావములవలెనే జెప్పికొని యున్నారు. జైమిని మహర్షి యోగావళి ఘట్టములను వేరుగాను, ఆయుర్దాయఘట్టములను వేరు గాను, జెప్పినాడు. వరాహమిహిరాదులును నీ సాంప్రదాయమునే యనుసరించిరి. వరాహమిహిరుడు బృహజ్జాతకమున జన్మకాల లక్షణాధ్యాయమైన తర్వాత బాలారిష్ట ఆయుర్దాయాధ్యాయము లను వ్రాసి, యాయుర్దాయభాగమును ముగించి తరువాత ప్రత్యేక ముగ యోగభాగమును ప్రారంభించి కర్మజీవాధ్యాయము, రాజ యోగాధ్యాయము మొదలగు నధ్యాయములను నీ భాగమున వ్రాసెను. ఇందులో నీతడు జాతకుని పూర్వాపరముల ననగా మాతృ, పితృ, భ్రాతృ, కళత్ర, పుత్రభావములను ప్రత్యేకముగ వ్రాయలేదు. కాని జైమినీమహర్షి మాత్రము కారకాంశలగ్న మును నారూఢలగ్నమునుబట్టి మాతృ, పితృ, భ్రాతృ భావములను ఉపపదములనుబట్టి కళత్రపుత్రభావములను ప్రత్యేకముగ జెప్పికొని యున్నాడు. వరాహ మిహిరుడు నష్టమమునుబట్టి నైరాణికాధ్యా యమును ప్రత్యేకముగ జెప్పికొనియున్నాడు. కాని పరాశర్యాది ఋషులును, జైమినీ మహర్షియును దమమతములయందు ద్వాదశ మును మోక్షస్థానముగ నేర్పరచుకొని దానినిబట్టి మరణము నిర్ణ యించినారు. ఈ మతములను శోధింపగ బరాశర్య జైమినీ మత ముల నతిక్రమించి వరాహమిహిరుడు ప్రత్యేకముగ నష్టమమును బట్టి నైరాణికాధ్యాయము వ్రాయుటలో నొక ముఖ్యాభిప్రాయ మున్నటుల గాన్పించుచున్నది. అది యేమియనగ బారాశర్యము

ఓం

శ్రీ జాతక నారాయణీయము

ప్రథమ ఖండము

సంజ్ఞాధ్యాయము

ముందు నక్షత్రములను దెలుసుకొనవలెను. అవి యిరువ

1. అశ్వని, 2. భరణి, 3. కృత్తిక, 4. రోహిణి, 5. మృగ
6. ఆర్ద్రి, 7. పునర్వసు, 8. పుష్యమి, 9. ఆశ్లేష, 10.
11. పుబ్బ, 12. ఉత్తర, 13. హస్త, 14. చిత్త, 15. స
16. విశాఖ, 17. అనూరాధ, 18. జ్యేష్ట, 19. మ
20. పూర్వాషాఢ, 21. ఉత్తరాషాఢ. 22. శ్రవణం, 23. ధ
24. శతభిషం, 25. పూర్వాభాద్ర, 26. ఉత్తరాభాద్ర, 27.

ప్రతి నక్షత్రమునకు నాలుగు పాదములు. మొత్తము
పాదములు.

రాసులు పండ్రెండు

1. మేషము, 2. వృషభము, 3. మిధునము, 4. కర్కాట
5. సింహము, 6. కన్య, 7. తుల, 8. వృశ్చికము, 9. ధ
10. మకరము, 11. కుంభము, 12. మీనము.

అశ్విని, భరణి, కృత్తికలో నొకపాదము, వెరశి ౯ పాదములు మేషరాశి; కృత్తిక 3 పాదములు, రోహిణి, మృగశిర ౨ పాదములు, వృషభము; మృగశిర ౨ పాదములు ఆర్ద్ర, పునర్వసు 3 పాదములు మిధునము; పునర్వసు ౧ పాదము, పుష్యమి, ఆశ్లేష, కర్కాటకము; మఖ, పుబ్బ, ఉత్తర ౧ పాదము సింహము; ఉత్తర 3 పాదములు, హస్త, చిత్త ౨ పాదములు కన్య; చిత్త ౨ పాదములు, స్వాతి, విశాఖ 3 పాదములు తుల; విశాఖ ౧ పాదము, అనూరాధ, జ్యేష్ట వృశ్చికము: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ౧ పాదము ధనస్సు; ఉత్తరాషాఢ 3 పాదములు, శ్రవణం, ధనిష్ట ౨ పాదములు మకరం; ధనిష్ట ౨ పాదములు, శతభిషము, పూర్వాభాద్ర 3 పాదములు కుంభము; పూర్వాభాద్ర ౧ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి మీనము.

రాసుల పరిమాణములు

రాసులు	పరిమాణములు ఘడియలు విఘడియలు	రాసులు	పరిమాణములు ఘడియలు విఘడియలు
1. మేషము	4—20	7. తుల	5—24
2. వృషభము	4—56	8. వృశ్చికము	5—33
3. మిధునము	5—26	9. ధనస్సు	5—19
4. కర్కాటకము	5—31	10. మకరము	4—43
5. సింహము	5—20	11. కుంభము	4—11
6. కన్య	5—15	12. మీనము	4— 2

సూర్యుడున్న రాశి సూర్యోదయరాశి. దాని 7వ రాశి సూర్యాస్తమయరాశి. ఇది యోగోద్ధూళిక రాశి. సూర్యుడు ప్రతిరాశి యందును నొక్కొక్క నెలవంతున నొకసంవత్సరములో పండ్రెండు రాసులు సంచరించును. రాశి ప్రవేశమునకే సంక్రమణమని పేరు.

౨

గ్రహములు తొమ్మిది

1. రవి, 2. చంద్ర, 3. కుజ, 4. బుధ, 5. గురు, 6. శుక్ర, 7. శని, 8. రాహువు, 9. కేతువులు.

గ్రహములు పన్నెండు రాసులయందును దిరుగుచుందును.

రవి ఒక మాసము, చంద్రుడు రెండున్నర దినములు. అంగారకుడు (కుజుడు) ఒకటిన్నర మాసములు. బుధుడును, శుక్రుడును రమారమి ఒక మాసము, గురుడు ఒక సంవత్సరము, శని రెండు సంవత్సరములన్నర, రాహువు, కేతువు, పదునెనిమిది మాసములు. ఈ గ్రహములు ప్రతిరాశియందును పైనుదహరించిన కాలముల ప్రకార ముందురు. చంద్రుడు నెలనెలకు బన్నెండు రాసులు తిరిగి వచ్చును.

ఇట్లు తిరుగుటలో రవి చంద్రులిద్దరు మాసమున కొకమారు ఏకరాశి గతులగుచుందురు. అపుడే యమావాస్య ఏరుపడును.

కుజ, బుధ, శుక్ర, శనులకు గమన మొకప్పుడు వేగముగాను, ఒకప్పుడు మందముగా నుండును. మందమునకు వక్రగతియనియు వేగమున కతిచారమనియు పేర్లు. కుజునకు మాత్రము ఒకరాశియం దారు మాసములు ఎనిమిది మాసములుగూడ విడువక యుండును. దీనికే కుజస్తంభన యనిపేరు.

రాహుకేతువు లెల్లప్పుడొండొరులకు సప్తమ మందుందురు. వీరు గమన మపసవ్యముగా నడుచుచుందురు. అనగా మేషమునుండి మీనమునకు, మీనమునుండి కుంభమునకును,

మాంది

ఈ తొమ్మిది గ్రహములు గాక మరి మూఁడు గ్రహములు జెప్పబడినవి. అవి యేవియనగా 1. మాంది. 2. గుళికుఁడు, 3. ధూమ్రకుఁడు, ప్రస్తుతము ధూమ్రకునిగురించి మనవారుబూర్తిగా వదలివేసినారు. దాక్షిణ్యాచ్యులును, మహారాష్ట్రులును, మాందీ గ్రహమును ముఖ్యముగ జూచుకొనుచున్నారు. ఉత్తరహిందూ స్థానమున, గుళికుని, ముఖ్యముగ జూచుకొనుచున్నారు. తెలుగు దేశమున మాందీ గుళికుల నిద్దరినిగూడ బూర్వము ముఖ్యముగ జూచుకొనుచుండెడివారు. కాబట్టి యిచ్చట మాందీ గుళికులనిద్దరిని యెట్లు చూచుకొనవలెనో వివరించుచున్నాను.

మాందీ గ్రహము ఆదివారమునాడు సూర్యోదయాది 26 గడియలమీఁద నుండును. అనగా సూర్యోదయము మొదలుకొని 26 వ గడియ ఏరాశియగునో యారాశియందు మాందీ గ్రహమును రాశి చక్రములో వేసికొనవలెను. ఈ ప్రకారముగానె :

గడియలు

సోమవారము	22	గురువారము	10
మంగళవారము	18	శుక్రవారము	6
బుధవారము	14	శనివారము	2

ఇది పగటి ప్రమాణము ముప్పది గడియలైనపుడు పైప్రకారము జూచుకొనవలెను. దిన ప్రమాణము 30 కంటె హెచ్చినపుడు పై గడియలు 7 చే భాగించి యెన్ని విఘడియలు వచ్చునో చూచుకొని యా గడియలు ఒక్కొక్క వారమునకు గలుపుకొనవలెను. ఉదా॥ దిన ప్రమాణము 31 గడియ లనుకొందము,

సంజ్ఞాధ్యాయము

గురునకు :— బుధ, శుక్రులు, శత్రువులు. శని సముడు. తక్కిన యందరు మిత్రులు.

శుక్రునకు :— బుధ, శనులు మిత్రులు. కుజ, గురులు సములు. రవి, చంద్రులు శత్రువులు

శనికి :— శుక్ర, బుధులు మిత్రులు. రవి, చంద్ర కుజులు శత్రువులు గురుడు, సముడు.

రాసులకు చరస్థిర ద్విస్వభావములు

మేషము కర్కాటకము తుల మకరము	చరరాసులు	వృషభము సింహము వృశ్చికము కుంభము	స్థిరరాసులు
మిధునము కన్య ధనస్సు మీనము	ద్విస్వభావరాసులు		

గ్రహముల దిక్బలము

బుధ, గురులు లగ్నమందున్నపుడు తూర్పు దిక్కునకు బలవంతులు.

రవి, కుజులు, దశమమందున్న దక్షిణదిక్కునకు బలవంతులు.

శని, సప్తమమందున్న పడమరదిక్కునకు బలవంతుడు.

శుక్ర, చంద్రులు, చతుర్థమందున్న ఉత్తరమునకు బలవంతులు.

ఈ గ్రహములు ఆస్థానములందుండి సప్తమస్థానములకు పోవునప్పటికి క్రమముగా బలహీనులై సప్తమములందు చెప్పిన దిక్కు-

లకు బూర్తిగా బలహీనులగుదురు ఉదా॥ గురుబుధులు లగ్నము కంటె ద్వితీయమందు, అంతకంటె తృతీయమందు బలహీనులై తూరకు సప్తమమున నున్నయెడల దూర్పుదిక్కునకు బూర్తిగ బలహీనులైపోదురు.

గ్రహములకు దిక్బలము జాతకములందును. ప్రశ్నలందునుగూడ నుపయోగించును. జాతకములందు యానవివాహాదులలో భావాధిపతి, దశానాథు డేదిక్కునకు బలవంతుడో యాదిక్కునకు ప్రయాణమాదిక్కు సంబంధము గలుగును.

గ్రహముల స్వరూపములు

సూర్యుడు :- తేనెవలె బింగళవర్ణముగల కన్నులుగలవాడును చతుష్కోణమైన బ్రసారిత భుజద్వయప్రమాణ సమాద్రాఘ్యయమైన శరీరము గలవాడు. స్వల్ప కేశములుగలవాడు. పిత్తాధికము గలవాడును.

చంద్రుడు :-చిక్కని గుండ్రమైనట్టియు, తెల్లనైనట్టియు, నున్నతమైనట్టి శరీరము గలవాడు, మంచి నేత్రదృష్టి మంచిమేధాశక్తి, వాతశ్లేష్మముల తత్వము, తియ్యనిమాటలు చెప్పువాడు.

కుజుడు :- నిత్యయౌవనము, రక్త గౌరవర్ణము, మిక్కిలి యూవి గలవాడు, అధికార మందాసక్తి, సన్నని నడుము, చపల చిత్తము, పైత్యతత్వము గలవాడు.

బుధుడు :- మాటలయందు వణకు, హాస్యములాడుట, ఇతరుల నాక్షేపించుట, గరికపోచలవంటి వర్ణము, వాతపిత్తశ్లేష్మములు సమానముగా గలవాడు.

సంజ్ఞాధ్యాయము.

మతమేమనగా లగ్నము చరరాశియైనపుడు లగ్న, పంచమ, నవమాధిపతులు వరుసగా నొకటి, రెండు, మూడు ద్రేక్కాణము లకు నధిపతులు.

స్థిరరాశియైనపుడు నవమ, లగ్న పంచమాధిపతులు.
ద్విస్వభావరాశియైనపుడు పంచమ, నవమ లగ్నాధిపతులు.
ఈ రెండవమతమే వాడుకలోనున్నది.

హోరాలగ్నము కట్టువిధము

లగ్నప్రమాణమును రెండుభాగములుచేసి జన్మకాల గడియ లే భాగమునందున్నవో చూడవలెను. జన్మలగ్నము బేసిరాశియై జన్మకాలగడియలు మొదటిభాగములో బడినయెడల నాభాగము సూర్యహోరయగును. రెండవభాగములో పడిన నది చంద్రహోర యగును. జన్మలగ్నము సమరాశియై జన్మకాల గడియలు మొదటి భాగములో బడిన నది చంద్రహోరయు రెండవ భాగములో బడినది సూర్యహోరయు నగును.

ఇందు లగ్నము కట్టువిధము

సూర్యునకు	కళలు	30	గురునకు	కళలు	10
చంద్రునకు	,,	16	శుక్రునకు	,,	12
కుజునకు	,,	6	శనికి	,,	1
బుధునకు	,,	8			

లగ్నము మొదలు తొమ్మిదవయింటి యధిపతియొక్క కళలను గనుగొని చంద్రుడున్న రాశి మొదలు తొమ్మిదవయింటి యధిపతి యొక్క కళలుకూడ తెలిసికొని యీ రెండు మొత్తము చేసి వచ్చిన మొత్తమును పన్నెండుచేత భాగింపగా వచ్చిన శేష మెంతయుండునో చంద్రుడున్న రాశి మొదలన్నవయింట్లు ఇందు

లగ్నమగును. చంద్రుడు లగ్నమందున్నప్పుడు భాగ్యాధిపతి కళలు ఒక్కటూరు మాత్రమే లెక్కచూడవలెను. దీని శుభయోగము ధనయోగములను దెలిసికొనుటకు బనికివచ్చును. ఇందు లగ్నము నందుచ్చ గ్రహముండుట మంచిది. ఆ గ్రహము నైసర్గిక శుభుడైనను నైసర్గిక పాపుడైనను సరియే. (2) నైసర్గిక పాపులతో గలియని నైసర్గిక శుభులు ఇందు లగ్నమందున్న యెడల మంచి ధనయోగము. ఈనైసర్గిక శుభులు ధనలాభాధిపతు లగుట మరింత మంచిది. పంచమభాగ్య రాజ్యాధిపతులగుటయు మంచిదే. (3) నైసర్గికపాపు లాధిపత్యముచేత శాపులుగాక ధనలాభాధిపత్యము గలిగికాని, పంచమభాగ్య రాజ్యాధిపత్యములు గలిగికాని యిందు లగ్నమందున్న యెడల ధనయోగము (4) నైసర్గిక పాపునకిందు లగ్నము స్వక్షేత్రమై యందున్న యెడల గొంతవరకు ధనయోగము. ఈయోగమునకు లాభాధిపతి పాపుడుగా నెంచగూడదు.

దశా ని రూ ప ణ ము

గ్రహములవరుస :— సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, రాహువు, గురుడు, శని, బుధుడు, కేతువు, శుక్రుడు, ఈ వరుసగా గ్రహదశలు వచ్చును. జన్మనక్షత్రమునుబట్టి జననకాలదశ యేర్పడును.

కృత్తిక	ఉత్తర	ఉత్తరాషాఢ	రవిదశ	6సం॥ర ములు.
రోహిణి	హస్త	శ్రవణము	చంద్రదశ	10 సం॥
మృగశీర్ష	చిత్త	ధనిష్ఠ	కుజదశ	7 సం॥
ఆర్ద్ర	స్వాతి	శతభిషము	రాహుదశ	18 సం॥
పునర్వసు	విశాఖ	పూర్వాభాద్ర	గురుదశ	16 సం॥
పుష్యమి	అనూరాధ	ఉత్తరాభాద్ర	శనిదశ	19 సం॥
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	బుధదశ	17 సం॥

యొక్క రాసులు నైసర్గికశుభరాసులు. అనగా వృషభ తులలు, మిధున కన్యలు, కర్కాటకము, ధనుర్మీనములు నైసర్గికశుభ రాసులు. తక్కిన రాశులు నైసర్గిక పాపరాశులు.

11. లగ్నము

జాతకుని జననము ఏ రాశియందు జరుగునో ఆ రాశి జన్మలగ్నము. లగ్నమునుండి గ్రహాధిపత్యము [illegible]. నైసర్గికశుభులు కేంద్రాధిపత్యమువలన పాపులగు, కోణాధిపత్యమువలన శుభులు నగుదురు. నైసర్గిక పాపులు కేంద్రాధిపత్యమువలన శుభులును కోణాధిపత్యమువలన పాపులును నగుదు..

కేంద్రకోణాధిపత్యములు రెండును గలిగినప్పుడు నైసర్గిక శుభుడగు శుక్రుడు శుభుడుగానే యెంచవలెను. గాని వీనికి శుభత్వమును, పాపత్వమును సమానముగ బట్టునుగనుక శుభత్వాశుభత్వములు స్థితినిబట్టి నిర్ణయింపవలెను. అనగా శుభుడైన శుక్రుడు కేంద్రమునందుండిన పాపత్వము బలముగా గలుగును. కోణమునందున్న యెడల శుభుడగును శుభత్వమునకు పంచమకోణము హెచ్చుబలము. మిశ్రమరాశియగు ద్వితీయమందుండిన ధనయోగము. 3, 6 8, 11, 12 తృతీయ షష్ఠాష్టమలాభ వ్యయములందుండిన ఎక్కిలి యోగము నిచ్చును.

నైసర్గిక పాపులకు కేంద్రకోణాధిపత్యములు రెండును గలిగినప్పుడు పాపులుగా నెంచబడరు గాని యింకను కేంద్ర కోణాధిపత్యములందు మొదట నేయాధిపత్యము గలుగునో పిమ్మట నేది గలుగునో చూడవలెను. అనగా మొదట కేంద్రాధిపత్యము గలిగి పిమ్మట కోణాధిపత్యము గలిగినయెడల నట్టి నైసర్గిక పాపునకు పాపత్వము హెచ్చుగా నుండును వీనికి కేంద్రస్థితియైనా, కోణస్థితియైనా గలిగినయెడల పాపఫలమునే యిచ్చును. అవి

శ్రీ జాతక నారాయణీయము

ప్రథమ ఖండము

గ్రహబలాధ్యాయము

1. గురు, శుక్ర, పూర్ణచంద్రులు నైసర్గిక శుభులు, ప్రతి జాతకమునకు నీ మూడుగ్రహములును స్వభావముచేతను శుభ గ్రహములుగా నెంచవలెను. పూర్ణచంద్రుడనగా, శుద్ధవిదియ మొదలుకొని శుద్ధ పంచమివరకు బాలగ్రహము. శుద్ధ పంచమి మొదలు శుద్ధ దశమివరకు మధ్యమబలము గలవాడు. శుద్ధఏకాదశి మొదలు బహుళ పంచమివరకు పూర్ణచంద్రుడు. బహుళ షష్ఠి మొదలు ఏకాదశివరకు వృద్ధగ్రహము. బహుళ ద్వాదశి మొదలు చతుర్దశివరకు క్షీణుడు. అమావాస్య, ప్రతిపత్తులు అస్తంగతుడు. శుద్ధ పంచమి మొదలు బహుళ ఏకాదశివరకు చంద్రుని నైసర్గిక శుభునిగా భావింపవచ్చును. తక్కిన తిథులలో నైసర్గికపాపుడుగా నెంచవలెను.

నైసర్గికపాపులతో గలసిన బుధుడు అశుభుడు. గురుశుక్రులును ముందు వివరించిన ప్రకారము నైసర్గికశుభుడైన చంద్రుడును గలసినప్పుడు బుధుడు నైసర్గిక శుభుడు. బుధు డేగ్రహముతోను గలియకయుండినను నైసర్గికశుభుడే.

2. రవి, కుజ, శని, రాహువు, కేతువులు నైసర్గికపాపులు. వీరు స్వభావముచేతనే పాపఫలము నిచ్చెదరు. నైసర్గిక శుభుల

జాతకుని ప్రవర్తన లగ్నమునుబట్టి కొందరు నిరూపించెదరు, అదియును సమంజసముగాదు. లగ్న చతుర్థాధిపతుల నిర్ణయిలో ముఖ్యముగ చతుర్థాధిపతిని బరిశీలించి ప్రవర్తన నిరూపించవలెను. అనుభవమున కీపద్ధతి సరియైనదని తేలుచున్నది.

ఇకిగాక సింకను గారకత్వములుగలవు.

శరీరతత్వము, ఔదార్యము, జీవనోపాధి, జ్ఞానము, నిద్ర, స్వభావము, మానము, కీర్తి.

ద్వితీయము:- ధనము, వాక్కు, కుటుంబము, నేత్రము, విద్యాభ్యాస్థి, భోగములం[illegible]ము, ఇతరులకు సహాయము చేయుట, కృత్రిమము, అసత్యము, జిహ్వా, ఆగ్రహము, దోషము, దాతృత్వము, మృదువచనము, నోమకత్వము, [illegible]నవి.

తృతీయము :- భ్రాత, సాహసము, చెవ్రలు, చిత్తభ్రమ, దాసదాస్యాదివర్గము, యాత్ర, స్వధర్మము, శక్తి, అహంభావము, కోపము, ఉపాయము, పౌరుషము.

చతుర్థము :- మాతృ, విద్య, గృహము, అభ్యంగనము, బంధుసౌఖ్యము, కృషి, క్షేత్రము, ఆరామము, తటాకము, కూపము, పేరు ప్రతిష్ఠ, శీలము, సౌధము, శాస్త్రము, గోగణసంపద, వాహనము, వివాదము Litigation

పంచమము :- పుత్ర, ప్రజ్ఞ, మంత్రములు, మనస్సు, వివేకము, పితృ, విత్తము, స్త్రీధనము, అన్నప్రదానము, కావ్యరచన, మారచింత, గాంభీర్యము, మృదువచనత్వము, స్నేహము, [illegible]స్యము, క్రయవిక్రయములు, విష్ణ

షష్ఠము :- శత్రు, జ్ఞాతి, శస్త్రము, శాస్త్రపరిశోధన, తంత్రము, ఉగ్రకర్మ, మార్బరములు.

రిపుసంతోషము, చిత్తక్లేశము, ఉన్మాదము, చోర, విపత్తు, కారాగృహము, సహోదరాది కలహము, రహస్యస్థలము లలో, వ్యాధి, అతిశూలము, మూత్రవ్యాధి, మధు మూత్రము.

సప్తమము :—వివాహము, కళత్రము, భోగము, శృంగారము, అలంకారము, వాణిజ్యము, విజయస్థానము, గానసృత్య విద్యలం దభిరుచి, దానము.

అష్టమము :—ఆయుష్యము, సౌఖ్యము, పరాభవము, మృతధనము, కలహము, ప్రతిబంధకము, విపత్తు, మేహము, భ్రాతృశ త్రువులు, కళత్రపీడ, రాజదండన, ఋణము, ద్రవ్యక్షయము జీవవధ, శిరచ్ఛేదము, అకస్మాన్మరణము ఉగ్రదుఃఖము, కళత్రనష్టము, కష్టజీవనము.

నవమము :—పితృ, దాన, ధర్మ, తీర్థయాత్ర, పితృభక్తి, తపస్సు, ఉపాసన, దేవభక్తి, ఐశ్వర్యము, తురగాదివాహనము, పట్టాభిషేకము, వైదికము, బ్రహ్మజ్ఞానము, కర్షకము, మేనమామలు, మేనత్తలు.

దశమము :—కర్మ, వ్యాపారము, వీర్యము, ఆజ్ఞ, రాజకార్యము, మానము, జీవనోపాధి, వాణిజ్యము, కీర్తి, నిధి, నిక్షేపము, ప్రవర్తన (Character)

ఏకాదశమము :—లాభము, ఆయువు, దురాశ, జ్యేష్ఠభ్రాతు, ఉపా సన, ధనార్జన, ఆభరణప్రీతి, కళలయందిష్టము, వ్యవహార జ్ఞానము.

ద్వాదశము, కుజ, శని, రాహువు, శత్రుభయము, మనోవ్యధ,
వీరు స్వభావము చేతనే పాపఫలము నిచ్చె దైన్యము నష్టము,
క్షుద్రదేవతోపాసన,

గ్రహకారకత్వములు

రవి :—ఆత్మ, శక్తి, ఉష్ణము, ప్రభావము, శైవోపాసన, ధైర్య రాజాశ్రయము, పశువులు, పిత, రుచి, జ్ఞానోదయము, ఉత్సాహము, సంచారము, వ్యవహారము, అలంకారప్రీతి, శిరోవ్యాధి, దీర్ఘక్రోధము, రక్తవ్యాధులు, శిరోరోగములు.

పగలు జనించినవానికి సూర్యుడు పితృకారకుడు. రాత్రిజనించిన వానికి శని పితృకారకుడు.

చంద్రుడు :—మనస్సు, బుద్ధి, మాత, ప్రసాదము, సౌఖ్యము, గానకళా విద్యలందు ప్రీతి, జలగండము, గ భక్తి, పరిహాసము, లావణ్యము, భోజనసౌఖ్యము, ఉష్ణాన్న ప్రీతి, రాజలాంఛనములు, రాజలక్షణము, పిచ్చి, ఉన్మాదము, మనోవ్యాధి.

పగలు జనించినవానికి శుక్రుడును. రాత్రి జనించినవానికి చంద్రుడును మాతృకారకులు.

కుజుడు :—అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు, భూమి, భృత్యులు, పరాక్రమము, ఉదారబుద్ధి, ఆరామవాసప్రీతి, మూర్ఖత, కోపము, విదేశయానము, రాజసేవ, సుబ్రహ్మణ్యప్రీతి, పరదూషణ, శత్రుజయాభిలాష, గ్రామాధినాథప్రీతి, సేనాధిపత్యము, చిత్తచాంచల్యము, కలరా, మశూచికము, క్రిమిసంబంధముగల రోగములు, కుసుమవ్యాధులు, అతివేడిసంబంధమగు వ్యాధులు.

బుధుడు :—ప్రజ్ఞ, విజ్ఞానము, కర్మ, విద్య, గణితము, జ్యోతిషము, శిల్పము, తీర్థయాత్ర, వాణిజ్యము, మృదువచనము, మాతామహులు, హాస్యము, క్రయవిక్రయములు, విష్ణూపాసన, వ్యాకరణశాస్త్రము, శాస్త్రపరిశోధన, తంత్రము, స్ఫోటక సన్నిపాత జ్వరములు.

గురుడు :-బుద్ధి, దేహపుష్టి, పుత్రులు, ధనము, భూమి, సుకర్మ వాహనము, నిక్షేపము, మీమాంసశాస్త్రము, జ్యోతిషము, పౌత్రులు, మహిమము, ఆశ్వము, వేదాంతప్రీతి, పెద్దలపేరు, శాశ్వతమగు పనులుచేయుట, రాజసన్మానము, గృహము, యజ్ఞాదిక్రతువులు, శైవోపాసన, పితృభక్తి, గురుభక్తి, మంత్రోపాసన, దేవాలయప్రతిష్ఠ, దేవలోక ప్రాప్తి, పరోపకారము, సన్నిపాత జ్వరములు, దంత వ్యాధులు.

శుక్రుడు :-కళత్రము, వివాహము, భాగ్యము, భోగము, నేత్రము, సత్యవాక్కు, వాహనము, ఛత్రచామరములు, కీర్తి, గర్వము, క్రయవిక్రయము, సౌందర్యము, గీతము, కళత్ర సౌఖ్యము హాస్యము, భృత్యులు, గాంభీర్యము, రాజ్యము, సౌకుమార్యము, వీణ, స్వల్పాహారము, భూషణ ధారణము, కళానైపుణ్యము, నాటకాలంకారము, కవిత్వము, ఆంధ్రభాషకు ప్రబంధరచన, లక్ష్మీభక్తి, గోభక్తి, రాజకీయము, భరతశాస్త్రము, చాతుర్యము.

·ఆయువ్యయము, మరణము, జాడ్యము, చర్మము, ఏనుగులు, గుఱ్ఱములు, విరోధము, సభాజడత్వము, దుఃఖము, దానము, ఔదార్యము, సుకర్మము, గురుధిక్కారము, ప్రసిద్ధ జీవితము, క్రౌర్యము, కులవిద్యా సంగ్రహము, కృషిజీవనము, తామసము, భీతి, దీర్ఘవిచారము, కఠినచిత్తము, అజీర్ణము. శూలనొప్పులు, పక్షవాతము, కీళ్ళనొప్పులు, Inf:ntile paralysis, Blood pressure, Intestinal T. B. nervous debility, Spermatorreah, Gastric troubles.

రాహువు :-పుత్రులు, మాతామహులు, తీర్థయాత్ర, నేత్రహాని, భ్రాతృనాశనము, తీక్ష్ణవాక్కు, అడవులలో సంచరించుట.

ప్రతాపము, మ్లేచ్ఛోపాసన, వైద్యవిద్య, గ్రహపీడ, తటాకము, ఆరామములు, శూలనొప్పులు, క్షుద్రదేవతోపాసన.

కేతువు :-పితామహులు, మోక్షము, గంగాస్నానము, బహుదానము, మంత్రశాస్త్రము, బ్రహ్మవిద్య, వ్రణములు, స్ఫోటకాదులు, శత్రుపీడ, చపలత్వము. మితభాషిత్వము, మౌనవ్రతము, మోక్షము.

గ్రహములవస్థలు

ప్రతిగ్రహమునకు :—

ఉచ్చ	దీప్తావస్థ
స్వక్షేత్రము	స్వస్థావస్థ
అధిమిత్రస్థానము	ముదితావస్థ
మిత్రగృహము	శాంతావస్థ
సమగృహము	హీనావస్థ
శత్రుగృహము	దుఃఖావస్థ
పాపులతో గూడినపుడు	వికలావస్థ
యుద్ధపరాజితగ్రహము	ఖలావస్థ
సూర్యునితో గలసినపుడు	కోపావస్థ

గ్రహములకు :-దీప్తావస్థ, స్వస్థావస్థ, ముదితావస్థ, శాంతావ[స్థ] ఇవి శుభమును జేయును. హీనావస్థ, కేవలమశుభముగాదు తక్కినయవస్థలశుభమును జేయును. సమయముల[ను] చేష్టలు, విశేష ముఖ్యములు గావని యెంచి వాని వివరించలేదు.

గ్రహములు సూర్యునితో గలసిన నస్తంగతము.

చంద్రునితో గలసిన, సమాగమము, అనగా బలమువృద్ధి.

కుజునితో గలసిన గ్రహాయుద్ధము, కుజునితో రవ్యేతర గ్రహాము లెవ్వరు గలసినను కుజునకును, వారికిని యుద్ధముగలుగును. కుజుని కంటె నారాశిలో నెక్కువ భుక్తిగ్రమైన గ్రహాముకు జయము. తక్కువభుక్తి పరాజయము. గ్రహాములు స్థిరరాసులందున్నను గొంత యోగముగలదు. ద్విస్వభావములందు మిక్కిలి యోగము.

గద్య

ఇది శ్రీ పార్వతీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ మౌద్గల్యసగోత్ర
పవిత్ర శ్రీ వాడ్రేవు వంశపయః పారావార రాకాసుధా
కర శ్రీ రామ స్వామీశ్వరార్య పౌత్ర వేంకటరాజా
మాత్యపుత్ర సుకవిజనవిధేయ సూర్యనా
రాయణమూర్త్యాభిధేయ ప్రణీతంబైన
వచనరూపంబగు జాతకనారాయణీ
యమను జ్యోతిషగ్రంథంబున
ప్రథమ ఖండంబునందు
సంజ్ఞాధ్యాయము
సంపూర్ణము

[illegible] జాతకచక్రము [illegible] 12 ఇళ్లు అని మేషాది రాసులు. లగ్నము ఏ రాశిలో వచ్చునో నిరూపించు కొనవలెను, [illegible] గ్రహములు ఏ నక్షత్రముం దే పాదములందున్నవో చూడవలెను. ఇది పంచాంగము సహాయము చేత తెలిసికొనవచ్చును. ఆ నక్షత్రపాదము ఏ రాసులగునో యా రాసులయందు చూచూ గ్రహములను ఉ_ంచవలెను. కొన్ని గ్రహములు ఆరోజున ప్రవేశమగును. కొన్ని గడచిన రోజులలో ప్రవేశమగును. కనుక పంచాంగములో గ్రహముల ప్రవేశము నిష్పూర్ణగా శోధనచేసి చక్రమునందు ఆ రాసులలో వేయవలెను.

భా వ ము లు

జాతకస్వరూపము, పంౖడెండు భాగములు. అవి లగ్నము మొదలు చూచుకొనవలెను.

మొదటిది, లగ్నము, తనుభావము.

జాతకునకు శరీరము మెట్టిదో, లగ్నమట్టిది. కనుక నే తనుభావమని దానికిపేరు. లగ్నాధిపతికి ద్వాదశభావ లక్షణములును గలవు. ఏ భావమును విచారించినను లగ్నాధిపతినిగూడ నా భావాధి పతితో సమానమైన ప్రాముఖ్యతతో జూడవలెను.

సప్తమస్థానము, అస్తరాశి కనుక దానినిబట్టిగూడ కొందరు జూ చెదరు. లగ్నమును, లగ్నాధిపతినిబట్టి యంగసౌష్టవము ఆయు ర్దాయము, తెలియును. రూపమునుగూడ దీనినిబట్టి తెలిసికొన వచ్చునని గొందరందురు. గాని చాలమంది నీ మతము నంగీకరించ లేదు. భట్టోత్పలయవనాదులు "లగ్ననవాంశ పతుల్యతశరీరాః" అని వ్రాసిరి. నవాంశాధిపతులనుబట్టి చూచిన మొదల సరియైన ఫలములు వచ్చును. తప్పులురావని యనుభవము తెలుపుచున్నది.

సంజ్ఞాధ్యాయము

మఖ	మూల	అశ్విని	కేతుదశ	7 సం॥
పుబ్బ	పూర్వాషాఢ	భరణి	శుక్రదశ	20 సం॥
			మొత్తము—	120

ఋక్షాద్యంతమును దెలిసికొనుట

ఋక్ష మనగా నక్షత్రము. అద్యంత మనగా నానక్షత్రమెప్పుడారంభమగునో యది మొదలు ఎప్పటివరకుండునో యంతవరకునైన గడియల మొత్తము ఋక్షాద్యంతము. ఒకప్పుడు జననకాలనక్షత్రము తొలినా డారంభమగును. మరునాటివరకు గూడనుండును. దినమునకు 60 గడియలు లెక్క ఉదా॥ జనన కాలమునకు పుబ్బానక్షత్ర మనుకొనుడు. తొలిరోజున మఖనక్షత్రము 43 గడియ లనుకొనుడు అనగా దినప్రమాణము రాత్రి పగలు కలిసి 60 గడియలు. అందులో మఖ 43 గడియలు పోగా ఆరోజున పుబ్బానక్షత్రము 17 గడియలున్నది. జననమైనరోజున పుబ్బ 47 గడియ లనుకొనుడు. గనుక మొత్తము 17 + 47 = 64 గడియలు ఋక్షాద్యంతమైనది.

దశాశేష మెట్లనగా

పుబ్బనక్షత్రము 64 గడియలలో జననకాలమువరకు 48 గడియలు భుక్తమైనది. ఇకను 16 గడియలు శేషమున్నది అనుకొనుడు.

శుక్రదశా సంవత్సరములు 20. 64 గడియలకు 20 సం॥రములు. 48 గడియలకు 15 సం॥రములు. 16 గడియలకు 5 సం॥రములు. జననకాలమునకు దశాశేషము 5 సం॥రములు.

జాతకచక్రము వేయు పద్ధతి

జననకాలమున కేలగ్నమో, అదియెట్లు తెలిసికొనవలెనో,

ద్వితీయాధిపతి లాభాధిపతితో కలిసి కేంద్రకోణములలో నెక్కడనున్నను యోగమునిచ్చును. ఏదియైన యెడల యోగమే కలుగును.

నైసర్గిక పాపునకు ద్వితీయాధిపత్యమున్న, కేంద్రాధిపత్యమున్న కలిగి కేంద్రమునందైనను, కోణమునందైనను నున్న యెడల యోగము కలుగును. ఈ కేంద్రకోణములు వానికి నుచ్చయయ్యెనేని యోగభంగము అవయోగము అగును. నైసర్గిక పాపులకు ద్వితీయాధిపత్యముపట్టినప్పుడు కేంద్రకోణస్థితి శుభము. కోణస్థితికంటె కేంద్రస్థితి మంచిది. కోణస్థితివలన సామాన్యయోగము. అవయోగము మాత్రము చేయదు. నైసర్గిక పాపులకు ద్వితీయ లాభాధిపత్యమును బట్టి కేంద్రకోణములం దున్నప్పుడు యోగమునిచ్చెదరు. కేంద్రము కంటె కోణముమంచిది. ద్వితీయ తృతీయాధిపత్యములు పట్టిన నైసర్గిక పాపగ్రహము లాభమందున్న యోగము చేయును. నైసర్గిక పాపులకు ద్వితీయ తృతీయాధిపత్యములు కలిగి లగ్న పంచమ నవమములం దున్నప్పుడు యోగమునిత్తురు. లగ్నము కంటె బంచమ నవమములు ప్రబలము.

మిశ్రరాశియయిన ద్వితీయమునకు నైసర్గిక పాపుడు అధిపతియై వానికింకొక యాధిపత్య ముండెనేని యీ రెండవ యాధిపత్యము యొక్క శుభమునుగాని యశుభమునుగాని మొదటి యాధిపత్యము ప్రబలము చేయును. నైసర్గిక పాపులకు కేంద్రాధిపత్యము పట్టి యశుభ రాసులలో (3, 6, 8, 11, 12) స్థానములలో నొకదానికి కూడ నాధిపత్యమును పట్టి కేంద్రకోణములలో నున్న యెడల యోగమునిత్తురు. ఆ స్థానములు ఆ నైసర్గిక పాపులకు నుచ్చస్థానములు కాకూడదు. ఉచ్చయయ్యెనేని యోగ [illegible]

నైసర్గిక పాపగ్రహములకు కోణాధిపత్య కేంద్రాధిపత్యము గలిగి
యందు కోణాధిపత్యము ముందును, కేంద్రాధిపత్యము తరువాతను
గలిగినప్పుడు శుభఫలమునే నిచ్చెదరు. నైసర్గిక పాపులకు కేంద్ర
కోణాధిపత్యములు గలిగి పాపస్థానములగు 3, 6, 8, 11, 12 తృతీ
యషష్టాష్టమ లాభవ్యయములందుండు రేని మంచియోగమునిత్తురు.
నీచపట్టిరేని మరింత హెచ్చుయోగము నిచ్చెదరు. నైసర్గికపాపు
లకు కేంద్రాధిపత్యము మాత్రము గలిగినప్పుడు శుభు లగుదురు.
ఇట్టి శుభులకు కేంద్రస్థితివలన శుభత్వము హెచ్చును కోణస్థితిగూడ
శుభమే. కేంద్ర మంత యోగము నియ్యదు. ఈకేంద్రములు నైస
ర్గికపాపుల క్షేత్రము లైనయెడల మరింత శుభము హెచ్చగును.
ఇట్టిశుభులకు కేంద్రాధిపత్యము గలిగిన నైసర్గికపాపుల సంబంధము
న్నప్పుడు యోగములు మరింత ప్రబలమగును. ఆస్థానములు నీచ
మైనయెడల నింకను యోగమెక్కువ. నైసర్గిక పాపగ్రహములకు
దృతీయ షష్టాష్టమ లాభవ్యయాధిపత్యములు పట్టి యాస్థానముల
లోనే యున్నయెడల యోగమునీయజాలరు. అప్పు డుచ్చపట్టిన
యెడల మరింత అవయోగము. తృతీయ షష్ట అష్టమ లాభవ్యయాధి
పతులు కేంద్రమునందు, కోణమునం దున్నయెడల యోగము
నిచ్చెదరు. కేంద్రమునందుకంటె కోణమునందు హెచ్చుగా
యోగము నిచ్చెదరు.

నైసర్గిక పాపులకు మిశ్రరాశియగు ద్వితీయమునకు నాధిపత్యము
గలిగి ద్వితీయమందే యున్నయెడల సామాన్యయోగము.

ద్వితీయాధిపత్యము గల్గి కేంద్రములందు నునికి గలిగినయెడల
శుభము కలుగును. లాభమందున్నను యోగము చేయును.
లాభాధిపతితో కలిసి ద్వితీయలాభములలో నెక్కడనున్నను
యోగమునిచ్చును.

స్వక్షేత్రమున్నైనచో శుభత్వమునకు బలము. అష్టమాదు పాప స్థానములలో నుండినను, నీచ శత్రుస్థానములలో నుండినను శుభుడగును. ఇది తులాలగ్నమునకు చెప్పబడెను.

నైసర్గిక పాపుడగు ముందుగా కోణాధిపత్యమును, మరల కేంద్రాధిపత్యమును గలిగినచో శుభుడగును. వీనికి కేంద్ర కోణ స్థితివలన శుభము కలుగును. అవి స్వక్షేత్రము లైనచో మరింత శుభత్వము కలుగును. కోణస్థితికంటెను కేంద్రస్థితిబలము హెచ్చు. అనగా మంచియోగ మిచ్చును.

పూర్వము ఋషులు తమశిష్యులకు ముఖాముఖని యీ శాస్త్రమునకు సాంప్రదాయములను జెప్పి తరువాత శాస్త్రమును ప్రారంభించెడివారు ఈ సాంప్రదాయముల ప్రత్యేకముగా నే గ్రంథమునందును జెప్పియుండలేదు. ఈ సాంప్రదాయములనుబట్టి యోగము లన్నియు వ్రాసినారు. కాబట్టి జ్యోతిషశాస్త్రములోని గ్రంథము లెన్ని జూచినను శాస్త్రసాంప్రదాయ పరిజ్ఞానము లేని యెడల దానిఫలితము చెప్పరాదు. ఈ జ్యోతిషశాస్త్రమున శుభుడనగా నెవ్వరు? పాపియనగా నెవ్వరు? అను సందేహము ప్రతి జ్యోతిష్కునకు గలుగవలసినది. గాని జ్యోతిషము చదువువారుగాని, చెప్పువారుగాని, యిది తెలిసికొనక నైసర్గిక శుభులను శుభులుగాను, నైసర్గికపాపులను పాపులుగను, జూచికొని యాప్రకారము సరిగా జాతకములలో ఫలితము జెప్పుకొనుచుండుటను నొకప్పుడు చెప్పినది సరిగా నుండుటయు, నొకప్పుడు చెప్పినది సరిగా నుండకపోవుటయు గలుగుచున్నది. దీనికి కారణమేమి యనగా ఫలితభాగమున శుభుడన్నమాట ఋషులచే నెక్కడ నుప యోగించినను, అది యీ క్రిందివిధముగా జూచుకొనవలెను.

1. నైసర్గికశుభునకుగాని, పాపికిగాని, స్థితివలనను; 2. ఆధిపత్యమువలనను; 3. ఇతర గ్రహసంబంధమువలనను, శుభత్వము

గాని, అశుభత్వముగాని, చెప్పవలెను. అట్టివారు శుభులుగాగాని, అశుభులుగాగాని యెంచుకొని యాప్రకారము శుభ పాప ఫలములను జెప్పుకొనవలెను.

ప్రతిభావమునకు గారకులున్నటులే ప్రతిభావమునకు గ్రహములు కొన్ని శుభప్రతిపాదకములుగాను, కొన్ని యశుభత్వమును ప్రతిపాదించునవిగాను నుండును. కొన్ని సమత్వముగా నుండును. పాపగ్రహము లే భావమందుండునో యా భావమునకు నపకారము జరుగునని చెప్పుమాట సర్వదా వర్తింపదు. నైసర్గిక పాపులైనను గొన్నిభావములకు గొందరు శుభత్వ మిచ్చెదరు. అట్టివారు నైసర్గిక శుభులకంటెకూడ నా భావములందున్నయెడల శుభత్వ మిచ్చెదరు. ఎట్లనగా ఉ॥ రవి, రాహువులు పాపులైనను బుత్ర భావమందుండి రేని బహుపుత్రయోగ మిచ్చెదరు. మరియు నైసర్గిక శుభులైన శుక్రబుధులు పుత్రభావమునందుండిన సంతాన నష్టము గలుగును. ఆ దేవిధముగా కళత్రవిషయమై రవి పాపిగాడు. శని యాయుర్దాయమునకు బాపికాడు. సత్ప్రవర్తనకు గేతువు మంచివాడు.

నైసర్గిక పాపులు కొన్నికొన్ని భావములయందున్నయెడల గొన్ని భావములకు ప్రత్యేకముగ నష్టముచేయుదురు. కొన్నిటికి సామాన్య నష్టము చేయుదురు. కొన్నిటికి పై చెప్పిన విధముగా వృద్ధిచేయుదురు. ఉ॥ రవిరాహువులుగాని, రవిశుక్రులుగాని, శుక్రరాహువులుగాని, వీరుముగ్గురుగాని, యిందులో నొక్కడుగాని లగ్నాత్తు ద్వితీయమందున్నయెడల నేత్రములకు హాని జరుగును. అటులే భ్రాతృస్థానమందుగాని, భ్రాతృస్థానాత్తు భ్రాతృస్థానమందుగాని కుజుడున్నయెడల భ్రాతృనష్టము, రాహువుకూడ భ్రాతృనాశకరుడు. కుజరాహువు లిద్దరునుగలిసి తృతీయ, పంచమ, అష్టమముల

యుండిన భ్రాతృనష్టము అష్టమమునందుండిన కుజుని విశేష దృష్టిచేత భ్రాతృస్థానమును జూచుటచేత నాభావమునకు నష్టము. కుజునకు సప్తమదృష్టికంటె చతుర్థదృష్టియు, చతుర్థదృష్టికంటె సప్తమదృష్టియును బలవత్తరములు, గురుశనులకుగూడ విశేష దృష్టులు బలవత్తరములు.

వ్యయమునందు శుభగ్రహముగాని పాపగ్రహముగాని యున్న యెడల ఆయుక్షీణము చేయును. అనగా ఆ గ్రహము ఇయ్యవలసిన నాయువు నీయజాలడని యర్థము.

జ్యోతిషఫలములు తెలిసికొనుటకు, గ్రహములు, రాసులు, లగ్నము - ఈ మూడును ఆధారములు. లగ్నము, చతుర్థము, సప్తమము, దశమము - ఇవి కేంద్రములు, (లగ్నము) పంచమము నవమము - ఇవి కోణములు, కేంద్రకోణములు శుభస్థానములు.

తృతీయ, షష్ట, అష్టమ, లాభ, వ్యయములు అనగా 3, 6, 8, 11 12 స్థానములు పాపస్థానములు. ద్వితీయము మిశ్రమస్థానము.

ఈ శాస్త్రమునందు లాభాధిపతి ధనభావమునందును ఆయుర్విషయములోను శుభుడుగా నెంచబడును. లాభాధిపతి స్వయముగా దన దశ, అంతర్దశ వచ్చినప్పుడు అంత యోగమీయడు. ఈ గ్రహము యోగకారకునితో గలిసినప్పుడు వారిని మరింత యోగవంతులను జేయును. గనుక నే ఋషులు లాభాధిపతిని పాపిగా జెప్పినను యోగమునిచ్చెడి గ్రహములలోగూడ చేర్చినారు.

నైసర్గికశుభగ్రహమునకు కేంద్రాధిపత్యమువలన గలిగిన అశుభత్వఫలము యెక్కువ కోణాధిపత్యమువలన గలిగిన అశుభత్వ ఫలము తక్కువ. వీడు కేంద్రములయందుండిన యోగము నివ్వడు. ద్వితీయమున, కోణమునందు సామాన్యము 3, 6, 8, 12 స్థానములందు యోగమునిచ్చును.

నైసర్గిక పాపగ్రహములకు కేంద్రాధిపత్యము వలన నెక్కువ శుభఫలము గలుగును. కోణాధిపత్యమువలన గలిగినది తక్కువ ఫలము గలుగును.

నైసర్గిక పాపులకును, నైసర్గిక శుభులకును యోగవిషయమునందు వారి యాధిపత్యము చేతను, స్థితిచేతను, గ్రహసయోగమము చేతను శుభత్వాశుభత్వములు నిర్ణయింపవలెను.

అనగా నైసర్గికముచేత నే గ్రహములకు నిది శుభగ్రహమనియు, నిది పాపగ్రహమనియు నిర్ణయించుకొనగూడదు. నైసర్గిక శుభులైన గురు, శుక్ర, చంద్ర, బుధులకు శుభస్థానములైన కేంద్రకోణములకు ముఖ్యముగా కేంద్రములకు నాధిపత్యము కలిగినప్పుడు పాపత్వము సిద్ధించి వారికి కేంద్ర కోణములు స్థితియును గలిగెనేని ప్రబలమైన పాపత్వము పట్టును. కేంద్రస్థితికన్న కోణస్థితివలన కొంత పాపము తక్కువ. వీరికి కేంద్రాధిపత్యముగల్గిన నైసర్గిక శుభ సయోగమము మఱింత యవయోగము చేయును. కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గిక శుభులకు పాపరాశి స్థితిగలిగెనేని శుభులుగా మారుదురు. 3, 6, 8, 11, 12,, స్థానములు పాపస్థానములు. ఇట్లు శుభులుగా మారిన గ్రహములకు 3. 6, 8, 11, 12, స్థానాధిపతుల సంబంధమున్నయెడల శుభత్వము నింక నధికమగును.

నైసర్గిక పాపగ్రహములకు కేంద్రాధిపత్యమువలన శుభత్వమును, కోణాధిపత్యములువలన పాపత్వమును సిద్ధించును. కేంద్రకోణాధిపత్యము లొకేమారుగా గలిగి కేంద్రమందైనను కోణమందైనను ఉనికి గలిగినప్పుడు కేంద్రము ముందు కోణము తరువాత నున్న యెడల కోణాధిపత్యమువలన గలిగిన పాపత్వమే మిగులును. ఈ గ్రహములకు కేంద్రములు, కోణములు, స్వక్షేత్రములై నవెంత హెచ్చుగునో నంత హెచ్చు పాపఫలమును గలుగును.

సామాన్యమైన ఎక్కువ యోగము నిచ్చెదరు. నైసర్గికపాపులకు కేంద్రకోణములకు మాత్రమే ఆధిపత్యము పట్టినయెడల వారు కేంద్రములందున్నను, కోణములందున్నను ప్రబలయోగము నిచ్చెదరు. ఈ యోగము తులాలగ్నమునకు తప్ప తక్కిన లగ్నములకు జరుగదు. తులాలగ్నమునకు మాత్రము నైసర్గికపాపులకు 3, 6, 8, 11, 12 తృతీయ షష్ఠాష్టమ యేకాదశ ద్వాదశములయందున్న యోగమును. తులాలగ్నమునకు శని, కేంద్రాధిపతియైనను ద్వితీయాధిపత్యముకూడ పట్టును గనుక ద్వితీయాధిపత్యముతో గూడిన కేంద్రాధిపత్యము శుభము గనుక కేంద్రకోణములయందున్నయెడల మంచియోగము నిచ్చువాడగును. నైసర్గికపాపులయిన రవి శనులు కేంద్రాధిపత్యముపట్టి యా కేంద్రములో రవి శనులు, కలిసినయెడల, మంచి రాజయోగ మిచ్చువారగుదురు. ఈ కేంద్రములు వారికి శత్రుక్షేత్రములగు కుంభ సింహ రాసులైనయెడల మరింత ప్రబలయోగము నిచ్చువారగుదురు. నైసర్గిక పాపగ్రహములకు (3, 6, 8, 11, 12) తృతీయషష్ఠాష్టమలాభ వ్యయస్థానములలో రెండింటికి నాధిపత్యము పట్టినప్పుడు వారి షష్ఠాష్టమలాభ వ్యయస్థానములయం దుండకూడదు. అనగా యోగమునీయరు. కేంద్రకోణములలో నున్నయెడల సామాన్యముగా మంచియోగ మిచ్చెదరు. నైసర్గికపాపులకు కేంద్రాధిపత్య శుభత్వము లగ్నకేంద్రముకంటె చతుర్థము దానికంటె సప్తమము. దానికంటె దశమము, (ఉత్తరోత్తరము) బలము యెక్కువ.

నైసర్గిక శుభులు

1. నైసర్గిక శుభులకు నుభయ కేంద్రాధిపత్యము పట్టినపుడు కేంద్రస్థితిగలిగినేని యోగమునియ్యరు. కోణమునందుండినను అంత శుభత్వము చెప్పుటకు వీలులేదు. వీరు కేంద్రాధిపతులై తృతీయ

షష్ఠాష్టమలాభవ్యయములం దున్నప్పుడు మంచియోగ మిచ్చెదరు. ఈ పాపస్థానములు ఉచ్చస్థానము లైనయెడల మరింత యోగము చేయుదురు. ఇవి కుజక్షేత్రములైనను యోగముపట్టును.

2. వీరికి కేంద్రకోణాధిపత్యముపట్టి కేంద్రమందున్నప్పుడు మంచియోగము నియ్యరు. సామాన్యముగా జరుగును. కోణమందున్నయెడల కొంచెము మంచి కనబడును. కేంద్రస్థితికంటె కోణస్థితి కొంచెము శుభము. వీరు పాపస్థానములగు 3, 6, 3, 11, 12 తృతీయ షష్టాష్టమ లాభ వ్యయస్థానములందున్నప్పుడు మంచి యోగము నిచ్చెదరు. ఉచ్చ అయినయెడల మరింత యోగము, నీచ అయిన నశుభము కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గికశుభులు. కేంద్రాధిపత్యము పట్టిన వేరు నైసర్గిక శుభులతో గలిసి కేంద్రమందున్నయెడల మరింత అవయోగము గలుగును. వీరు కేంద్రకోణములందుగాక, తృతీయ షష్టాష్టమ లాభ వ్యయములం దుండిన మంచి యోగము నిచ్చెదరు.

నైసర్గిక శుభులకు ముందుగా కేంద్రాధిపత్యము గలిగి పిమ్మట తృతీయ షష్టాష్టమ లాభ వ్యయములలో నొక దానికి నాధిపత్యము గలిగినప్పుడు వీరు కేంద్రకోణములం దుండిరేని మంచియోగము. మిశ్రరాశియగు ద్వితీయమందున్నయెడల సామాన్యయోగము 8, 6, 8, 11, 12 స్థానములం దున్నప్పుడు మంచియోగము నీయరు.

వీరికి ముందుగా పాపస్థానములకు నాధిపత్యము గలిగి పిమ్మట కేంద్రాధిపత్యము గలిగినయెడల వారు కేంద్రమం దుండుటవలన అంత మంచియోగమీయరు. కోణమం దుండుట మంచిది.

వీరికి ద్వితీయమగు మిశ్రరాశికి నాధిపత్యము గలిగి కోణాధిపత్యము గలిగినయెడల ఆ ద్వితీయమందే యుండుట గోణస్థితికంటె మంచి యోగమిచ్చును. ఆ ద్వితీయమందె లాభాధిపతితో గలిసి

యున్న యెడల మంచి యోగము. కోణస్థితివలన ప్రబలయోగము చెప్పుటకు వీలులేదు. వీరికి తృతీయ కోణాధిపత్యము గలిగి కేంద్రములందున్న యెడల సామాన్యయోగము.

వీరు తృతీయ షష్ఠాష్టమ లాభ వ్యయములందున్నప్పుడు మంచియోగము నిచ్చెదరు. ద్వితీయకోణాధిపత్యములు పట్టిన నైసర్గిక శుభులకు తృతీయ షష్ఠాష్టమ లాభ వ్యయాధిపతులతో గలిసి కేంద్రకోణముల యందున్నను కొంత యోగమిచ్చెదరు.

ద్వితీయ లాభాధిపత్యముపట్టి నైసర్గికశుభులు కేంద్రకోణముల యందున్న యెడల మంచియోగ మిచ్చెదరు. వీరు ధనమందున్న యెడల సామాన్య యోగము, తృతీయ షష్ఠాష్టమ లాభ వ్యయములయందున్న యెడల యోగము నియ్యరు. ద్వితీయ లాభాధిపత్యము పట్టిన శుభులు కోణాధిపతులతో గలసి ద్వితీయమందున్న యెడల మంచియోగము. వీరు లాభమందున్నను ధనలాభాధిపతుల దశలకంటె వారితో గలిసియున్న కోణాధిపతుల దశలెక్కువ యోగమునిచ్చును.

నైసర్గిక శుభులకు తృతీయ షష్ఠాష్టమ లాభ వ్యయములకు నాధిపత్యము గలిగి కేంద్రకోణముల యందున్న యెడల మంచి యోగము నిచ్చెదరు. నైసర్గికశుభులు తృతీయ షష్ఠాష్టమ లాభ వ్యయాధిపతులై యా స్థానములయందె యున్న యెడల నవయోగము నియ్యరు. ఈ నైసర్గిక శుభులకు రెండాధిపత్యములు గూడ తృతీయ షష్ఠాష్టమ లాభ వ్యయములలోని వేఱైయాపాపస్థానములందె స్థితి గలిగినయెడల యోగము నియ్యరు. ఇది మకరలగ్నమునకు మాత్రము వర్తించదు. వీరు కేంద్రకోణముల యందున్న యెడల మంచియోగము నిచ్చెదరు.

నైసర్గిక శుభులకు కేంద్రకోణములును, ద్వితీయమునుగాక

వలన కేంద్రకోణాధిపత్యము పట్టిన నైసర్గిక శుభుల యొక్క పాపత్వ మును గూడ కొంత తగ్గించెదరు. అట్లగా వారును కేవలము నవ యోగము చేయరు.

కేంద్రకోణాధిపత్యము పట్టిన నైసర్గిక శుభులు 3 6, 8, 11, 12 స్థానముల యాధిపత్యము గలిగిన నైసర్గిక శుభులతో కలిసి 3, 6, 8, 11, 12 స్థానములం దున్న యెడల వారి దశాంతర్దశల యందు మంచి యోగము నిచ్చెదరు. తృతీయ షష్టాష్టమ లాభ వ్యయాధిపత్యము పట్టిన నైసర్గిక శుభులు యోగము చేయుదురు.

నైసర్గిక శుభులను గురుశుక్రులకు నుభయ కేంద్రాధిపత్యము పట్టి తృతీయ షష్టాష్టమ లాభ వ్యయములలో నొకటి వారి కుచ్చయై యుండిన యెడల జాతకునకు గొప్ప యోగము పట్టును. నీచమయినను యోగమె.

నైసర్గిక శుభులగు గురుశుక్రులకు కేంద్రాధిపత్యములును, తృతీయ షష్టాష్టమ లాభ వ్యయములలోనివే యై వారికి కేంద్రస్థితి గలిగి యక్కడ నుచ్చ గలిగిన యెడల గొప్ప యోగము పట్టును.

గద్య

ఇది శ్రీ పార్వతీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ మాద్గల్యసగోత్ర
పవిత్ర శ్రీ వాద్రేవు వంశపయః పారావార రాకాసుధా
కర శ్రీ రామ స్వామిశ్వరార్యపౌత్ర వేంకటరాజా
మాత్యపుత్ర సుకవిజనవిధేయ సూర్యనా
రాయణమూర్త్యాభిధేయ ప్రణీతంబైన
వచనరూపంబగు జాతక నారాయణీ
యమను జ్యోతిష గ్రంథంబున
ప్రథమ ఖండంబునందు
గ్రహబలాధ్యాయము
సంపూర్ణము

శ్రీ జాతక నారాయణీయము

ప్రథమ ఖండము

బాలారిష్టాధ్యాయము

లగ్నాష్టమాధిపతులు వ్యయమందుండి కేంద్రకోణముల యందుగాని, లాభమునందుగాని, గురు, బుధ, శుక్ర పూర్ణచంద్రులు లేనియెడల బాలారిష్టయోగము.

కేంద్రములయందు పాపగ్రహములుండి యేకాదశము తప్ప తృతీయ షష్ఠాష్టమవ్యయములందు నైసర్గిక శుభులున్నయెడల బాలారిష్టము. నైసర్గికశుభులకు నాధిపత్యసంబంధము చూడ నవసరము లేదు. (2) లగ్నమందు శని, (మకరముతప్ప) చతుర్థమందుగాని, సప్తమమందుగాని, రవి కుజులుండి నైసర్గిక శుభగ్రహములు తృతీయమందు షష్ఠమునందు, అష్టమము నందు, వ్యయమునందున్నను, బాలారిష్టములు. (3) చంద్రుడు బలహీనుడై లగ్నమందున్నను, కేంద్రములో నెక్కడనున్నను, బాలారిష్టము. (4) నైసర్గికపాపులు తృతీయ షష్ఠాష్టమ వ్యయములందుండినను, లాభమందుగాని, కేంద్ర కోణము లందుగాని, నైసర్గిక శుభులలో నొక్కడైనను లేనియెడల బాలారిష్టము. (5) లగ్నమందు నైసర్గికపాపులుండి తక్కినగ్రహ ములు (రాహుకేతువులుతప్ప) వ్యయమందు బడినయెడల బాలా రిష్టము. (6) తృతీయ షష్ఠాష్టమములయందు తక్కినగ్రహము

లుండి లగ్నమందు నైసర్గిక పాపులున్న బాలారిష్టము. (7) లగ్నమందు నైసర్గిక పాపులలో నొకడైననుండి తక్కిన గ్రహములన్ని ద్వితీయమందున్న యెడల బాలారిష్టము. (8) నైసర్గిక పాపులు తృతీయాష్టములందుండి ద్వితీయమందు నైసర్గిక శుభు లందరున్న యెడల బాలారిష్టము. (9) తృతీయాష్టములందు నైసర్గిక పాపులుండి షష్టమునందుగాని, వ్యయమందుగాని, షష్టవ్యయములందుగాని నైసర్గిక శుభు లందరును జేరిన యెడల బాలారిష్టయోగము. (10) అష్టమునందు శనియున్నను కేంద్ర కోణములందొకడు నైసర్గిక శుభుడైన లేనప్పుడు బాలారిష్టము. (11) కేంద్రములయందు నైసర్గిక పాపులుండి ద్వితీయమందు నైసర్గిక శుభులందరును గలిసిన యెడల బాలారిష్టము. (12) ద్వితీయమందును షష్టమునందును నైసర్గిక శుభులుండి నైసర్గిక పాపులు నక్కడగాని మరియే రాసులలోగాని యున్నను బాలారిష్టము. (13) నైసర్గిక శుభులందరను జన్మలగ్నమునకును చంద్రలగ్నమునకునుగూడ తృతీయ షష్టమ వ్యయములందు బడిన యెడల బాలారిష్టము. (14) నైసర్గిక శుభగ్రహములన్నియును నాయుస్థానములగు తృతీయాష్టములందున్నను, కేంద్రములందు నైసర్గిక పాపులున్న యెడల బాలారిష్టము. (15) ఏ జాతకునకైనను లగ్నాష్టమ వ్యయాధిపతుల దశలు జనన కాలమునకు వచ్చిన యెడల నట్టిదశ గడుచువరకు నాయుర్దాయము నిర్ణయింపరాదు. (16) పైనజెప్పిన బాలారిష్టములు పట్టినప్పుడు లగ్నాష్టమ వ్యయాధిపతులదశలు రాకపోయినను అరిష్టమే.

రి ష్ట భం గ ము లు

గురుశుక్రులును పాపులతో గలియని బుధుడును కేంద్రములందుగాని కోణములందుగాని యున్న యెడల రిష్టము చెప్పగూడదు.

నైసర్గిక శుభులలో నొకడైనను కేంద్రమందుండెనేని రిష్ట

భంగము. ఈ నైసర్గికశుభులు పాపులతో గలిసి పాపక్షేత్రములం దున్నయెడల ఒకప్పుడు రిష్టభంగము చెప్పగూడదు. నైసర్గికశుభులలో నొక్కడైనను కేంద్రమందు లేకపోయినను, కోణమందుండి చంద్రుడు కేంద్రమందుండెనేని రిష్టభంగము.

గురుడు కోణమందుండిన యెడల రిష్టభంగము నైసర్గిక శుభులు కేంద్రములందు గోణములందు లేకపోయినను, ఏకాదశమందుండి చంద్రుడు కేంద్రమందైనను, కోణమందైన నున్నయెడల రిష్ట భంగ మగును.

చంద్రుడు కేంద్రమందుగాని, కోణమందుగాని యుండి యష్టమాధిపతి లాభమందున్న యరిష్టభంగము, చంద్రుడు కేంద్రములందుండి లగ్నాధిపతి లాభమందున్నను రిష్టభంగము. చంద్రుడు కేంద్రమందుండి దీర్ఘాయుఃకారకుడైన శని లాభమందుగాని, అష్టమమందుగాని యున్నయెడల రిష్టభంగము. కోణమందు నైసర్గిక శుభులలో నొకడుండి నైసర్గిక పాపగ్రహములు ఏకాదశమందున్న యెడల రిష్టభంగము నైసర్గికశుభులలో నొకడయినను కేంద్రమందుగాని కోణమందుగాని యుండి అష్టమాధిపతిగాని, లగ్నాధిపతిగాని లాభమందున్నయెడల రిష్టభంగము—చంద్రుడు కేంద్రకోణములలో నుండి యష్టమ లాభాధిపతులకు పరివర్తన గలిగినయెడల రిష్టభంగము.

నైసర్గికశుభులలో నొక్కడయినను గోణమందుండి యష్టమ లాభాధిపతులకైనను, లగ్న లాభాధిపతులకైనను, పరివర్తనము గలిగినప్పుడు రిష్టభంగమగును. నైసర్గికశుభులలో నెవరికైనను లగ్నాధిపత్యము పట్టి లగ్నమందున్నయెడల రిష్టభంగము. అష్టమమందు గురుడుండి, అష్టమాధిపతి లాభమందున్నయెడల రిష్ట భంగము. లాభాధిపతి లగ్నకేంద్రమందుండి లగ్నాధిపతి కేంద్ర

కోణములలో నున్న యెడల కీర్తిభంగము చంద్రుడు లాభమందుండి కేంద్రమునందైనను కోణమందైనను ఒక్క క్షేత్రికి శుభ పన్న యెడల కీర్తిభంగము అష్టమాధిపతి భాగ్యమందుండి భాగ్యాధిపతి లాభమందుండిన కీర్తిభంగము.

లగ్నాష్టమాధిపత్యముగాని, లగ్నాధిపత్యముగాని, అష్టమాధిపత్యముగాని పట్టిన క్షేత్రికి శుభులు భాగ్యమందుగాని లాభమందుగాని యున్న యెడల కీర్తిభంగము. లగ్నమందు శనియున్నను గురునితో కలిసిన యెడల కీర్తిభంగము.

గద్య

ఇది శ్రీ పార్వతీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ మాద్గల్యసగోత్ర
పవిత్ర శ్రీ వాడ్రేవు వంశపయః పారావార రాకాసుధా
కర శ్రీ రామస్వామిశాస్త్రి పౌత్ర వేంకటరాజా
మాత్యపుత్ర సుకవిజనవిధేయ సూర్యనా
రాయణమూర్త్యాభిధేయ ప్రణీతంబైన
వచనరూపంబగు జాతకనారాయణీ
యమను జ్యోతిషగ్రంథంబున
ప్రథమ ఖండంబునందు
బాలారిష్టాధ్యాయము
సంపూర్ణము.

నిశిగాగాని లగ్నమునకు ద్వితీయ చతుర్థములందున్న యెడల భాగ్యా నముగలవాడగును. కేంద్రములందు కేంద్రాధిపత్యము పట్టిన గురు శుక్ర బుధు లున్నయెడల వాహనయోగము. కోణములం దున్నను వాహనయోగము. గృహముకూడ గలవాడగును. వాహనస్థానమందు బృహస్పతి యున్నయెడల వాహనయోగము. ఈ స్థానము మేష వృశ్చికము లైనయెడల మరింత ప్రబలము. ఇట్లే కారకాంశలగ్నమునకును జూడవలెను.

వాహనస్థానాధిపతియును గారకుడును, సప్తమాధిపతియును తృతీయాష్టమవ్యయములలో నెక్కడనున్నను స్వంతగృహముండదు. గురు శుక్రులు కేంద్రకోణములందుండక సప్తమ వ్యయాధిపతులు చతుర్థమందున్నయెడల స్వగృహముండదు. చతుర్థాధిపతి కేంద్ర కోణములలో నెక్కడనున్నను విద్యాబుద్ధులుగలవాడగును. రవి బుధులు విద్యాస్థానమందున్నయెడల జనన సమయమునగాని విఘ్న ములు గలుగును. లగ్న ద్వితీయ చతుర్థాధిపతులు కేంద్రకోణము లలో నెక్కడనున్నను మంచివిద్యాబుద్ధులు గలవాడగును, విద్యా స్థానమందుగాని, పంచమ స్థానమందుగాని గురుడుగాని, గురు చంద్రులుగాని యున్నయెడల విద్యగలవాడు, సుగుణము లుగలవా డగును. శుక్రుడు లాభాధిపతియై చతుర్థమందున్నను విద్యగలవా డగును. శుక్రుడుగాని శుక్ర చంద్రులుగాని విద్యాస్థానమందును నితర కేంద్రములందు నున్నయెడల విద్యవచ్చును. గురునకు విద్యా స్థానాధిపత్యముపట్టి యాస్థానమందున్నయెడల విద్య యంత ప్రబ లముగా నీయదు. ద్వితీయమందు గురువుగాని, శనిగాని, కేతువు గాని యున్నయెడల జదువరి యగును. రాహువు విద్యాస్థానమం దున్న వైద్యసంబంధమైన విద్య సాధారణముగా వచ్చును. కుజుడు తర్కన్యాయసంబంధములగు విద్యలకు గారకుడు. బుధచంద్రులు

వ్యవహారములకును, గ్రంథ విక్రయములకును గారకులు. చంద్రుడును శుక్రుడును శిల్పచిత్రలేఖనములకు గానవిద్యకును. గారకులు. రవి చంద్రులు లోహశాస్త్రములకును. బుధుడు పదార్థ విజ్ఞానమునకును శని రాహువులు గణితమునకును, రవి గురులు సంస్కృతమునకును, గురుడు రాజవిద్యకును, రవిశుక్రులు రాజకార్యములకును శుక్రుడు తెలుగు భాషాజ్ఞానమునకును, తెలుగు కవిత్వమునకును, కేతువు ఆధ్యాత్మికవిద్యకును, శుక్రుడు డాంబికమునకును, గురుడాడంబరములేని కొలది వేషమునకును గారకులు. గురు కేతువులు సత్వగుణప్రధానులు. బుధ శని రాహువులు తమోగుణప్రధానులు. రవి చంద్ర శుక్ర కుజులు రజోగుణప్రధానులు. ఈ గ్రహములలో నేదియైన జతుర్థమందుండిన పైజెప్పిన లక్షణములు ప్రధానముగ నుండును. ఇటులే సప్తమస్థానమునుజూడవలెను. ఇటులే చతుర్థాధిపతియు సప్తమాధిపతియు నేగ్రహముతో జేరి చూడబడియుందురో యెవరి యంశలయం దుందురో ఆసంబంధములగు లక్షణములు గలిగియుండును. లగ్నాధిపతికిగూడ కొంత కారకత్వము గలదు. బుధ కేతువులుకూడ రాహువువలెనే వైద్యవిద్యకు కారకులు.

మాతృభావాధ్యాయము
సంపూర్ణము.

పితృభావాధ్యాయము

లగ్నము మొదలు భాగ్యమును, భాగ్యము మొదలు భాగ్యాత్తు భాగ్యము అనగా పంచమమును, నీ రెంటినిబట్టి పితనుగురించి తెలిసికొనవలెను. పగలు జననమైనవారికి రవియును, రాత్రి జననమైనవారికి శనియును, పితృకారకు లగుదురు. భాగ్యాధిపతి భాగ్యమందుగాని పంచమమందుగాని యుచ్ఛస్థుడైనయెడల దండ్రి

పూర్ణాయుర్దాయమనంబడును, [illegible] భాగ్యమున [illegible], భాగ్యస్థానము తదధిపతికి [illegible] యున్న యెడల పై జెప్పినవిధముగా యోగము గలుగును. భాగ్యాధిపతి భాగ్యమందు కేంద్రాధిపతు తులతో గలిసి యున్నయెడల దండ్రికి మంచి యాయుర్దాయము గలవాడగును. భాగ్యాధిపతి పంచమమందున్నను కేంద్రాధిపతితో గలిసి పంచమమందున్నను తండ్రికి మంచి యాయుర్దాయము. చంద్రుడు పంచమమందైనను, భాగ్యమందైన నుండిన నీయో గము తప్పక చెప్పవలెను. అప్పుడు చంద్రునకు లాభాధిపత్య మున్న మరింత విశేషము. లాభాధిపతి లగ్న పంచమ నవమాధిపతు లతోగాని యేమి నొక్కరితోనైనగాని, కారకునితోగాని కలిసి లగ్నపంచమ భాగ్యలాభములలో నెక్కడనున్నను దండ్రికి మంచి యాయుర్దాయము పట్టును. వీరు కేంద్రములం దున్నను శుభమే. ఇందులో కొన్ని గ్రహములుమాత్రమే శుభముగా నున్నయెడల దండ్రికి మధ్యాయుర్దాయమైనను పట్టును.

పితృస్థానమును గురు శుక్రులలో నెవ్వరు చూచినను శుభమే. పితృస్థానమందు గురు శుక్రులలో నెవ్వరైన నున్నయెడల వారికి సప్తమాధిపత్యము పట్టినట్లయిన జాతకునకు బాల్యము దాటిన తరు వాత బితృమారకము. సాధారణముగా వీరి దశలు వచ్చినపుడు పితృనష్టము చేయుదురు. వీరికి దశలు రానపుడు పితృస్థానమునకు వ్యయమందున్న గ్రహముగాని పితృస్థానాత్తు పితృస్థానమందున్న గ్రహముగాని పితృస్థానమునకు సప్తమాధిపతిగాని పితృస్థానాత్తు ద్వితీయ సప్తమాధిపతులుగాని మారకు లగుదురు. అస్థానమం దున్న గ్రహములు స్థానాధిపతులకంటె నెక్కువ బలవంతులు. భాగ్యాధిపతి బలవంతుడైన నాధిపత్యశుభులతో గలిసియుండి భాగ్యమందు శుక్రుడుండి కేంద్రమందు బృహస్పతి యున్నయెడల

జాతకునకు తండ్రి బహుభాగ్యవంతుడుగా నుండును. దశమమందు గాని వ్యయమందుగాని కుజుండి భాగ్యాధిపతి నీచయం దున్న యెడల తండ్రి ధనము లేనివాడగును భాగ్యాధిపతి పరమోచ్చయం దుండినగాని, బృహస్పతి భాగ్యాంశయం దుండినగాని లగ్నమునకు చతుర్థాష్టమములలో నెక్కడయినను శుక్రుడున్నయెడల తండ్రి దీర్ఘాయువు గలవాడగును. భాగ్యాధిపతి కేంద్రకోణములలోనుండి గురునిచే జూడబడిన యెడల జాతకుని తండ్రి సంపద యోగముగలవాడును, వాహనముగలవాడును అగును. భాగ్య రాజ్యాధిపతులకు బరివర్తన గలిగినచో జాతకుడు సత్కీర్తిగలవాడును తండ్రి కీర్తివంతుడును, ధనవంతుడును నగును. గురుదృష్టిగలిగిన జాతకుడు రాజలక్షణములు గలవాడగును.

లగ్నాత్తు పంచమ నవమములలో సూర్యుండుండి భాగ్యాధిపతి కేంద్రకోణములలో నెక్కడనైననుండి గురునిచే జూడబడిన యెడల జాతకుని తండ్రి భాగ్యవంతుడగును.

పితృమారకమునకు అష్టమాధిపతికూడ చాల ప్రబలమారకుడు. ఒకప్పుడు ఈ అష్టమాధిపతి చంపుట కలదు.

పితృభావాధ్యాయము
సంపూర్ణము.

భ్రాతృభావాధ్యాయము

(తృతీయమునుబట్టి కనిష్టసోదరులను ఏకాదశమునుబట్టి జ్యేష్ట సోదరులను దెలియదగును. కుజుడు కనిష్టసోదర కారకుడు. శని జ్యేష్ట సోదర కారకుడు.) లగ్న తృతీయాధిపతులు షష్ఠాష్టమవ్యయములందున్న యెడల భ్రాతృనాశనము. అంగారకుడు తృతీయమందున్నను భ్రాతృనాశనము గలుగును. వీనికుచ్చమైన యెడల పరిమితసఖ్యము.

అంగారకుడు తృతీయాధిపతి, తృతీయ షష్ఠాష్టమ వ్యయములం దున్న యెడల సోదరులు గలుగకపోవుటగాని నాశనమైనగాని జరుగును. కుజుడు తృతీయ పంచమాష్టమములలో నెక్కడనైన రాహువుతో గలసి యుండిన యెడల నంగీ జాతకునకొక్కడే సోదరుడుండును. కుజరాహువులలో నొకడైన పంచమ తృతీయాష్టమము లలోనుండి చెడువారిచే జూడబడిన యెడలగాని కూడబడినగాని దనకంటె ముందు వెనుక సోదరులు నశింతురు. లాభాధిపతి తృతీయమందుండి శని యేకాదశమందున్న యెడల జ్యేష్ఠసోదరులు మంచిస్థితిలోనుందురు. పంచమ సప్తమాధిపతులు ఏకాదశమందున్నను ఈ యోగము పట్టును. వీరు నైసర్గికశుభులైన యెడల యోగము మరింత మంచిది. తృతీయలాభాధిపతులు గురునితో గలిసి కోణములందైన కేంద్రమందైన నున్న యెడల సోదరులకు మంచిస్థితి. వీరి కారోహణము మరింత శుభము. అందు గురునకు స్వక్షేత్రము, ఉచ్చక్షేత్రములైనను శుభము.

భ్రాతృభావమునకు శని పాపుడు కాడు. తృతీయలాభమందున్న శని, భ్రాతృనష్టమును జేయును. తృతీయమందున్న గురు శుక్ర బుధ చంద్రులు భ్రాతృభావమునకు శుభులు. కేతువు వీరందరికంటె భ్రాతృభావమునకు శుభుడు. కారకుడైనకుజుడు తృతీయమందున్న యెడల భ్రాతృనాశనము తప్పదు. ఈ కుజదృష్టియును, భ్రాతృభావమునకు హానికరమైనదే.

తృతీయ లాభాధిపతులు, అష్టమ వ్యయాధిపతులతో గలసి యష్టమవ్యయములలో నెక్కడనున్నను భ్రాతృనాశనము. శనికి లాభాధిపత్యముపట్టి యష్టమ వ్యయములలో నెక్కడనున్నను, జ్యేష్ఠభ్రాతృనష్టము. కారకుడైన కుజుడు అష్టమ వ్యయాధిపతులతో గలిసిగాని, విడిగాగాని యష్టమ వ్యయములలో నుండిన

భ్రాతృనాశనము. తృతీయాధిపతిగాని, కారకుడుగాని, కేంద్రములందు, సమక్షేత్రములందు నున్నయెడల భ్రాతృవృద్ధి. తృతీయాధిపతి ద్వితీయమందును ద్వితీయాధిపతి తృతీయమందు నుండినను, తృతీయ భాగ్యాధిపతులు బలవత్తర షష్ఠినను, ద్వితీయ తృతీయాధిపతులుగాని, తృతీయ లాభాధిపతులుగాని, తృతీయ భాగ్యాధిపతులుగాని కలిసి ద్వితీయ, తృతీయ, భాగ్యలాభములలో నెక్కడనున్నను సోదరవృద్ధి. కేంద్రములందున్నను గోచారవశము శుభము.

ఈ యోగము కుజునకు (కన్యాలగ్నమునకు తప్ప) తృతీయాధిపతిగ నుండకూడదు. బుధుడు తృతీయలాభములలో నుండిన సోదరులు గలవారును, సోదరులు మేధావంతులును నగుదురు. సాధారణముగ భ్రాతృస్థానములందు స్త్రీగ్రహములున్నయెడల అక్కచెల్లెండ్రును, పురుషగ్రహము లున్నయెడల అన్నదమ్ములును, వృద్ధిగలుగును. మిశ్రగ్రహ సంబంధమువలన మిశ్రవృద్ధిగలుగును. వీరు నైసర్గికశుభులైనయెడల నెక్కువ వృద్ధియు, నైసర్గిక పాపులయిన దక్కువవృద్ధియు నని చెప్పవలెను. భ్రాతృస్థానములు పురుషగ్రహరాసులైనది, స్త్రీగ్రహరాసులైనది చూచికొనవలెను. భ్రాతృస్థానము, ఓజయుగ్మరాసులలో నేదియైనదో దెలియవలెను. భ్రాతృస్థానములందున్నవి స్త్రీగ్రహములై భ్రాతృస్థానములు యుగ్మరాసులైనయెడల అక్కచెల్లెండ్లవృద్ధి యెక్కువ. ఓజరాసులై స్త్రీగ్రహములున్నయెడల మిశ్రఫలము. ఓజరాసులై పురుషగ్రహములున్నయెడల అన్నదమ్ముల కెక్కువసంభవము. అక్కచెల్లెండ్రకు దక్కువ.

భ్రాతృభావాధ్యాయము

సంపూర్ణము.

శ్రీ జాతక నారాయణీయము

ప్రథమ ఖండము

షష్ఠభావాధ్యాయము

ఈ భావమునుబట్టి, ఋణము, శత్రువులు, అపకీర్తి, దాయాది వర్గము జూడవలెను.

స్త్రీ జాతకమునకుగాని, పురుషజాతకమునకుగాని, యిది సమానముగ జూడవలెను. షష్ఠస్థానమునకు షష్ఠమనగా నేకాదశమునుగూడ జూడవలెను. తృతీయ ద్వాదశములకుగూడ నీసంబంధమున్నది. సాధారణముగా నేజాతకములోనైనను తృతీయ షష్ఠ వ్యయాధిపతులు పంచమ భాగ్యలాభములలో నున్నయెడల ఋణముగలవాడగును. వీరికి లాభస్థాన మెక్కువబలము. లాభాధిపతిమాత్రము తృతీయ షష్ఠాధిపతులలో గలియక లాభమందుగాని పంచమమందుగాని భాగ్యమందుగాని యున్నయెడల మంచి ధనయోగము. ఈ పంచమ నవమ లాభములలోగాని ద్వితీయమందుగాని ధనాధిపతితో గలసిన యెడల మంచిధనయోగము. ఈలాభాధిపతి పంచమ నవమ భాగ్యాధిపతులలో నెవ్వరితోనైన గలిసి ద్వితీయ పంచమ నవమ లాభములలో నెక్కడనున్నను మంచి ధనయోగము. వీరితో ద్వితీయాధిపతి కలిసినను మంచి ధనయోగమే. లాభాధిపతి ధన పంచమ నవమాధిపతులతో నెవ్వరితో

నైనను గలిసి కేంద్రములలో నున్న యెడల మంచి ధనయోగము. కేంద్రములు ఉత్తరోత్తర బలీయములు. వీరు నైసర్గిక పాపులై నీచయందున్న మరింత బలము. లాభాధిపతి తృతీయ షష్ఠవ్యయాధిపతులలో నెవ్వరితో నైన కలిసి కేంద్రములందున్న యెడల సామాన్యముగ నుండును.

తృతీయ షష్ఠలాభవ్యయాధిపతులు నైసర్గిక శుభులై కేంద్రములందున్న యెడల కొంత ఋణయోగమున్నను మంచి రాజయోగముగూడ నిత్తురు. షష్ఠాధిపత్యము పట్టిన నైసర్గికశుభులకు కోణాధిపత్యముగూడ కలిగి కోణమందే యున్న యెడల సామాన్యరాజయోగ మిచ్చెదరు. కేంద్రములందున్న మంచి రాజయోగ మిచ్చెదరు. కేంద్రములందు వీరికి తృతీయాష్టమవ్యయాధిపత్యములు గలిగిన నైసర్గిక శుభులు కలిసినప్పుడు వారిలో నెవరిదశ వచ్చినను రాజయోగ మిచ్చెదరు.

అటుల నైసర్గిక పాపులు కలిసిన రాజయోగము నీయజాలరు. పైగా ఋణబాధగూడ పెట్టెదరు.

నైసర్గిక శుభులకు కేవలము పాపాధిపత్యములు అనగా తృతీయాష్టమాధిపత్యములుగాని, షష్ఠవ్యయాధిపత్యములుగాని, తృతీయవ్యయాధిపత్యములుగాని, షష్ఠమ లాభాధిపత్యములుగాని కలిగి కోణములందున్న యెడల ఋణాధిక్యతకలుగును. వీరు కేంద్రములలోనున్న యెడల ఋణబాధ కొంచెమున్నను మంచి రాజయోగము పట్టును. వీరు తృతీయ షష్ఠాష్టమ వ్యయాధిపతులతో కలిసి షష్ఠాష్టమవ్యయములలో నెక్కడనున్నను విపరీత రాజయోగము పట్టును. గాని జాతకుడు స్వయముగా కొన్ని ఋణములు చేయును. ధనాధిపతి ఋణమందును, ఋణాధిపతి ధనమందు నున్న యెడల సాధారణముగా ఋణజాతకమే యగును. వీనికి కేంద్రకోణాధి

పత్యముమాత్రమే గలిగిన గ్రహముల దృష్టిసంబంధములు గలిగిన యెడల యంత ఋణబాధ యుండదు. బాధ స్థితిగా స్థానాధిపతులకు పరివర్తనగలిగినను వైరోధముగ జూచికొనవలెను. కన్యాలగ్నము నకునాము. దీనికి కారణము వ్యయమందున్న శుక్రుడు యోగకారకుడగును. నీచపడి స్థితియందున్న రవి యోగకారకుడు. గాని సంభవమునకు ధన వ్యయము చేయువాడగును.

నైసర్గిక పాపులకు తృతీయ షష్ఠవ్యయాధిపత్యము గలిగి కేంద్రములందున్న యెడల సామాన్యముగ నుండును. వీరికి తృతీయ షష్ఠాష్టమ వ్యయాధిపత్యములు గలిగిన నైసర్గిక శుభుల సంబంధము గలిగినపుడు నైసర్గిక పాపులును, శుభులును గూడ రాజయోగ మిచ్చెదరు. వీరికి షష్ఠాష్టమ వ్యయాధిపత్యములు పట్టిన నైసర్గిక పాపుల సంబంధమున్నప్పుడు రాజయోగమీయరు.

నైసర్గిక పాపులకు లాభాధిపత్యము గలిగి దేహాకాశమందున్న యెడల గొంత రాజయోగము, గొంత ఋణయోగమునుగూడ జేయుదురు. కోణములందున్న నటులే చేయుదురు. షష్ఠాష్టమ వ్యయములందుండిన బూర్తిగ నవయోగము.

ఏ లగ్నమునకైనను షష్ఠ లాభాధిపత్యము గల గ్రహములు తృతీయ షష్ఠాష్టమ వ్యయములందుండగూడదు. ఒక్క లాభాధిపతి మాత్రము లాభమందుండుట శుభము. కేంద్రకోణాధిపత్యము పట్టిన నైసర్గికశుభులు షష్ఠాష్టమ వ్యయములందున్నను రాజయోగమును భంగముచేయరు. ఋణబాధ కొంతయుండును. వీరు ధనలాభాధిపతులతోగలిసి ద్వితీయ లాభములందున్నయెడల మంచి ధనలాభ మిచ్చెదరు. కేంద్రకోణములందున్నను ధనయోగము. కోణాధిపత్యము పట్టిన నైసర్గికశుభులు ధన లాభాధిపతులతో నవరితో నైనగలిసి యాస్థానములలోగాని కేంద్రకోణములలోగాని యున్న

యెడల ధనయోగము. కోణాధిపత్యము పట్టిన నైసర్గికశుభులు ధన లాభాధిపతులతో గలియకపోయినను, ద్వితీయ లాభస్థానములలో నున్న మంచి ధనయోగము. కేంద్రకోణములందున్నపుడు సామాన్యము. కోణాధిపత్యముగల నైసర్గికపాపులు తృతీయ షష్ఠాష్టమ వ్యయములందున్నప్పుడు కాక, తృతీయ షష్ఠాష్టమ వ్యయాధిపతులతో గలిసి 3, 6, 8 12 స్థానములలో నుండినగాని ఋణబాధ విశేషము. వీరు కేంద్రకోణములందు తృతీయ షష్ఠాష్టమ వ్యయాధిపతులతో గలిసియున్న సామాన్యయోగము, ఋణబాధయు నుండును. లాభాధిపతి తృతీయ షష్ఠాష్టమవ్యయములలో నెక్కడనైననుండి ద్వితీయాధిపతి లగ్నమందుండుగాని, లగ్నాధిపతి ద్వితీయమందుగాని యున్నయెడల ధనవ్యయ మెక్కువగనుండును. లగ్నాధిపతి ద్వితీయమందు, ద్వితీయాధిపతి లగ్నమందు నున్నయెడల వ్యయమెక్కువగ నుండును. ద్వితీయాధిపతి ద్వితీయమందుండి లగ్నాధిపతి లగ్నమందున్నయెడల ధనయోగము.

వ్యయాధిపతి ద్వితీయమందుండి ద్వితీయాధిపతి షష్ఠమందున్న ధనసంపాదన తక్కువగనుండును. షష్ఠాధిపతికూడ లాభమందున్న నీయోగము మరింత విశేషము. ద్వితీయమందున్న కేతువు ధనయోగ మిచ్చును. తృతీయవ్యయములందున్న కేతువుగూడ మంచి యోగమిచ్చును. ఈ రాసులలో గేతువునకు శుక్రసంబంధమున్న నీయోగమునకు ప్రతిబంధకము.

కోణలాభాధిపత్యము పట్టిన చంద్రుడు ద్వితీయమందుండుట ధనయోగమునకు మంచిది. రాహువు ద్వితీయమందున్నయెడల సామాన్యముగ నుండును.

(ఏకాదశమందున్న రాహువు కొంత ధనయోగమిచ్చును. షష్ఠాష్టమములందున్న రాహువు యోగమునకు మంచివాడు. అవి శ్లోవ

సింహాసనుడైనయెడల కళత్రసుఖము, వ్యయమందున్న రాహువు యోగము క్షీణింప జేయును, తనకు నష్టస్థానమందున్న కూడ యోగము నీయదు

రాహువు వ్యయమందున్నను వానికి బింబుడైనచో నారా శిలో నష్టవయొడల ధనవ్యయము చేసి కొంత పేరుప్రతిష్ఠలిచ్చును.

కేంద్రములలోనున్న రాహువునకు కోణములందున్న రాహువునకు సంబంధము మంచిదగును. దానికి షష్టాష్టమ వ్యయాధిపత్యములులేని చంద్రుని సంబంధము కలుగుట మంచిది. కేతువేకాదశమందున్నను సంతయోగము చెప్పకూడదు.

సప్తభావాధ్యాయము
సంపూర్ణము.

కర్మజీవాధ్యాయము

ఇదియే పదవయిల్లు. దశమాధిపతి నైసర్గికశుభుడై స్వక్షేత్రమందున్నయెడల శుభకర్మ చేయువాడగును. కర్మస్థానము పాపరాశియై నైసర్గికశుభులున్నయెడల సత్కర్మ చేయువాడగును. కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గికపాపు లున్నను సత్కర్మచేయువాడగును. కోణాధిపత్యము పట్టిన నైసర్గికశుభులున్నను మంచికర్మ చేయువాడగును. లాభాధిపతి దశమందున్నను సత్కర్మచేయును. గురుడు కర్మస్థానమందున్నను, జూచినను డాంబికములేని సత్కర్మచేయును. ఈ గురుడు శనితో జేరిగాని, చూడబడిగాని యుండిన మంచికర్మ చేయును, కర్మస్థానమందు శనియున్నను, జూచినను నాచారవ్యవహారములు తక్కువగానున్నను మంచికర్మ చేయును. కర్మస్థానమందు శుక్రుడుగాని, చంద్రుడుగాని యున్నయెడల డంబము

హెచ్చుగా నుండును. అపకార్యోపకారములును తక్కువ. రవియైన గురుడైన నుండిన నిదే ఫలము. దశమాధిపతి షష్ఠాష్టమవ్యయ ములలోనుండి కర్మస్థానమునకు శని గురులు దృష్టి లేనియెడల సత్కర్మహీనుడగును. పదింట షష్ఠమవ్యయాధిపతులలో నొకడుండి కర్మస్థానమునకు నైసర్గిక శుభగ్రహ సంబంధము లేనియెడల సత్కర్మ లేనివాడగును. కర్మస్థానాధిపతి పాపరాసులయందున్నను చతుర్థమందు గురు శనులలో నెవరైన నున్నయెడల సత్కర్మ చేయువాడగును. కర్మాధిపతి నైసర్గికశుభులతో నెవరితో నైనగాని శనితో గాని, కేతువుతో గాని కలిసినయెడల మంచిప్రవర్తన గలు గును. కర్మాధిపతి షష్ఠాష్టమవ్యయములలోనుండి కేతువు కేంద్ర మందుండి పదింట నైసర్గిక పాపులుండిన కర్మహీనుడగును. నైసర్గిక శుభులు షష్ఠాష్టమ వ్యయములలో నుండి దశమమందు రాహు వున్నయెడల కర్మహీనుడగును. కర్మాధిపతి బలహీనుడై పాప స్థానములందుండి కేతువు కేంద్రకోణములందున్నయెడల కర్మ హీనుడగును. దశమాధిపతి రాహువుతో గలిసి యష్టమమందున్న యెడల పాపకార్యములు చేయును. కర్మస్థానమందు షష్ఠమవ్యయాధి పతులెవరైన నుండిన గురు బుధులు వ్యయమందున్నయెడల కర్మ హీనుడగును. అప్పుడు శని పదింట నుండిన సత్కర్మచేయువాడే యగును. శని కుజులు దశమమందుండి, కర్మస్థానాధిపతి గురుడు, షష్ఠాష్టమ వ్యయములందున్నయెడల కర్మహీనుడగును. దశమాధి పతి భాగ్యమందు, పంచమమునందు, కేంద్రములందైన నుండి పంచమ భాగ్యాధిపతులలో నెవరైన రాజ్యమందున్నయెడల జాత కుడు పౌరుషవంతుడును, కీర్తివంతుడును, సత్కర్మ చేయువాడు నగును. తృతీయ షష్ఠమాధిపతులలో నెవరైన దశమందుండి వారి దశలు వచ్చినయెడల వెనుకీర్తిగలవాడగును. కర్మస్థానాధిపతి నీచ

యుండుండి కర్మస్థానము స్థైర్యస్థిక శుభగ్రహయుక్తమును, దృష్టము గు కానియెడల కర్మహీనుడగును. లగ్నమందు గురు రాహువులు, సప్తమమందు శనియునుండి దశమాధిపతి, తృతీయషష్టాష్టమవ్యయములలోనున్న జాతకుడు వర్ణసంకరు డగును. లగ్నాధిపతి లగ్నమందుండి దశమాధిపతి దశమమందుండినను వారికి బలవత్త్వ గలిగినను జాతకుడు మానవంతుడును, కీర్తివంతుడును. లగ్నముగ గాని, కారకాంశలగ్నముగాని వారికి దశమములందుగాని శని యున్నయెడల ప్రసిద్ధమయిన సత్కర్మచే జీవించువాడగును. జాతకుడు చాల స్వాతంత్ర్యశక్తిగలవాడు నగును. ఈస్థానములలో శుక్రుడైనను, చంద్రుడైనను, శుక్రచంద్రులైన నున్నయెడల రాజకీయమైన యుద్యోగము చేయువాడును, దీర్ఘాయుర్దాయవంతుడును, మంచి యూహలుగలవాడును, భోగియు నగును. అనుభవముచే జూచిన, గురువున్నను జూచిన, నుద్యోగముగలవా డగును. దశమందు రవియున్నను రాజకీయోద్యోగి యగును. కుజుడు దశమమందున్నయెడల స్వాతంత్రజీవనముగలవాడగును. బుధుడుండిన వ్యవహారసంబంధమైన జీవనము గలుగును. కొందరు చంద్రునిచే నీ యోగమును జెప్పుచున్నారు. ఈ యోగములు జన్మలగ్నముకంటె కారకాంశలగ్నమునుబట్టి ప్రబలముగా జరుగును.

వరాహమిహిరాదులు దశమమందు, శుభగ్రహముచే జూడబడక నున్నట్టి రవి, శని, కుజులుచే భృతక మనుజులు (కూలిమనుష్యులు) పుట్టుదురని వ్రాసినారు. ఇందులో రవి యున్నయెడల వీరిలో శ్రేష్ఠులనియును, కుజుడున్నయెడల మధ్యములనియును, శనియున్నయెడల నధములనియును జెప్పినారు. వీరికి నావశము ముచ్చమైనయెడల నీయోగమునకు విపర్యయముగ జరుగును. వీరికి నీచస్థానమైనయెడల నీచస్వభావము గలవారగుదురు. ఈ దశమ

ము౦దు నైసర్గికశుభులగా. ఉచ్చస్వక్షేత్ర గ్రహము లున్న యెడల వీరు నైసర్గిక పాపులైనను మిక్కిలి సౌభాగ్యవంతుల జేయుదురు.

(ఈ భావమున "కర్మ" అనగా సేవలను ఆచారవ్యవహారము లనియే యూహించదగును. ఒకప్పుడు జాతకుని ఆచారవ్యవహార కర్మలయందు విముఖుడైనను సత్కర్మ అనగా ఇతరులకు ఉపకారము చేయువాడు, అసత్యమాడనివాడు, మంచిగుణములు కలవాడును అగును.)

కర్మ భావాధ్యాయము
సంపూర్ణము.

రాజయోగాధ్యాయము

గ్రహములన్నిటికి గారకత్వముచేతను నాధిపత్యమువలన శుభాశుభ ఫలము లిచ్చెడి శక్తియున్నను వారి స్థితివలన నట్టి శుభాశుభ ఫలనిర్ణయము జేయుగలయును.

గ్రహములన్నిటికి జరరాసులకంటె స్థిరరాసులును నంతకంటె ద్విస్వభావరాసులును యోగమునకు బలవత్తరములు. కనుకనే మహర్షులు గ్రహములన్నియు ద్విస్వభావరాసులలోనుండుట గొప్ప రాజయోగమని జెప్పిరి. చరమునందున్న గ్రహములు రాజయోగము నియ్యవు. స్థిరరాసులందున్నను గొంత యోగము గలదు.

గ్రహములకు భాగ్యరాజ్యాధిపతులలో నొకడైన బట్టి అష్టమ లాభములలో నొకటి బట్టినయెడల నంత రాజయోగము నీయజాలరు. యోగభంగమునుగూడ జేయజాలుదురు.

భాగ్యరాజ్యాధిపత్యములు గలిగిన గ్రహములకు షష్ఠవ్యయాధిపత్యములలో నొకడైన గలిగినను రాజయోగమునకు భంగము

కలుగను. గాని, షష్ఠవ్యయాధిపత్య సంబంధముయొక్క ధనవ్యయము, ఋణపీడ, అపకీర్తి కలుగవచ్చును. లాభాధిపత్యము కలిగిన గ్రహము స్వదశాభుక్తులయందు రాజయోగము చేయజాలదు. తనతో కలిసియున్న యోగగ్రహములు అత్యంత రాజయోగము నిచ్చును. ఈ యోగగ్రహములు నైసర్గికశుభులైన యెడల కేంద్రాధిపత్యదోషము పట్టకూడదు. కేంద్రాధిపత్యదోషమువలన నవయోగముకూడ కలుగును. యోగగ్రహములైన పంచమ నవమ రాజ్యాధిపతులకు లాభాధిపతి సంబంధము, లాభస్థితియును యోగమునకు శుభమేగాని శుక్ర కేతువులకుమాత్రము శుభముకాదు.

ధన లాభాధిపతులు కలియుట, ధన లాభాధిపతులకు పరివర్తన కలుగుట ధనాధిపతి కొకనికి లాభస్థితి కలిగినను కేంద్రాధిపత్యములేని గురుడు ధనలాభములం దున్నను మంచి ధనయోగము చెప్పవలెను. గాని

1. ఈ ధనలాభాధిపతులు వ్యయమందున్న యెడల ధనయోగమునకు భంగము కలుగును.

2. ధన లాభాధిపతులు షష్ఠాష్టమములందుండిన నంత విశేష ధనయోగము జెప్పకూడదు.

3. షష్ఠాష్టమ వ్యయాధిపతుల సంబంధముచేత ధన లాభాధిపతులు అంత ధనలాభము నీయరు. ఈ చెప్పిన మూడుయోగములలో మొదటిది బలవత్తరము. రెండు మూడు నంతకంటె క్రమముగా తక్కువ.

ధనాధిపతి లగ్నమందుండి (అది వానికి స్వక్షేత్రమైనను గాక పోయినను) లాభాధిపతి యష్టమవ్యయములలో నెచ్చటనున్నను ధనవ్యయముచు, ధనయోగమునకు గొంత భంగమును కలుగును. లగ్నమందు బిందువులుతగ్గి ద్వితీయమందు పాపగ్రహములున్నను

లగ్నమందు పాప గ్రహములుండి ద్వితీయమందు బిందువులు తగ్గినను ఎన్ని రాజయోగములు పట్టినను రాజయోగభంగము కలుగును.

నైసర్గిక పాపులకు రాజయోగము పట్టినప్పుడు వారు నీచయందున్ననో, వ్యయమందున్ననో యుండిన నత్యంత రాజయోగమిచ్చెదరు. ఈ రెండు నీ కేంద్రము పట్టిన మిక్కిలి మంచిది.

యోగాధిపత్యము పట్టిన మూడు నైసర్గిక పాపగ్రహములకు నీచ కలిగినేని నీచభంగ రాజయోగమని పేరు. ఇది యత్యంత రాజయోగము. సామాన్యముగా ఏ మూడు గ్రహములకు నీచపట్టినను నీచభంగ రాజయోగమని చెప్పెదరు. ఇది తప్పు. ఇది పాప గ్రహములకుమాత్రమే వర్తించును.

కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గికశుభులు పాపస్థానములగు తృతీయ షష్టాష్టమ వ్యయములలో నెచ్చటనున్నను యోగమనియును నైసర్గిక శుభులకు తృతీయ షష్టాష్టమ వ్యయాధిపత్యములు పట్టి కేంద్రములందుండిన యోగమనియును. అందు లగ్నముకంటె చతుర్థము, దానికంటె సప్తమము, దానికంటె దశమకేంద్రము బలవత్తరములనియును యిదివరకు చెప్పబడినది. గాని ఇందులో నైసర్గికశుభులగు గురు, బుధ, శుక్రులలో గురునకు షష్టమమును, బుధునకష్టమమును, శుక్రునకు వ్యయమును ప్రబలములు. నైసర్గిక శుభగ్రహములలో గురునకుమాత్రము పాపాధిపత్యము అనగా తృతీయ షష్టాష్టమ వ్యయాధిపత్యములు కలిగి తిర్గి ఆ పాపస్థానములందున్న యోగమునే ఇచ్చును. ఇది వృషభలగ్నమునకుమాత్రము వర్తించదు. ఉ॥ సింహలగ్నమునకు గురుడు అష్టమాధిపతియయి ద్వాదశమందున్నను యోగించును.

నైసర్గికపాపులకు కేంద్రాధిపత్యము పట్టి చంద్రునితో గలిసి కేంద్రకోణములందున్న యెడల వారిదశలయందు మంచి రాజయోగ మిచ్చెదరు.

చంద్రుడు జే గ్రహములతో గలిసినను శుభుడని చెప్పబడినను బాహ్యచంద్రుడు కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గికశుభులను గలిసి కేంద్రకోణములలో నుండిన యోగము నీయజాలరు. ఈ చంద్రుడు రెండు యోగగ్రహముల మధ్యనున్నపుడు రెండు యోగగ్రహములును వారివారి దశలయందు మంచి రాజయోగ మిచ్చెదరు గాని యీ రెండు రాజయోగ గ్రహములును చంద్రుడును కేంద్రాధిపతులై కేంద్రమందుండిన యోగభంగమే యగును. ఈ కేంద్రము కర్కటమైన మరింత నవయోగము. ఉభయ కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గిక శుభగ్రహములు కేంద్రములందు కేంద్రాధిపత్యము పట్టని ఇతర నైసర్గిక శుభగ్రహములతో గలిసిన యెడల వీరియ్యగల శుభమునుగూడ వారు తగ్గించెదరు. రెండు యోగగ్రహములు కలిసినప్పు డా యోగగ్రహములలో నొకటి శీఘ్రగ్రహమును, రెండవది మందగ్రహమును అయిన యెడల మందగ్రహ మా రాశిలో నెక్కువ భాగములు భుక్తమై యుండగను, శీఘ్రగ్రహ మా రాశిలో దక్కువభాగములు నడిచి, వెనుకనుండిన రెండుగ్రహములును మంచి రాజయోగ మిచ్చెదరు. ఈ రెండిటిమధ్యను జంద్రుడుండిన మిక్కిలి యెక్కువ యోగము నిచ్చెదరు. ఇది భిన్నమై శీఘ్రుడు ముందరను రెండవవాడు వెనుకను యుండిన యోగభంగము జరుగును. అనగా నిద్దరును యోగము చేయరు.

శీఘ్రగ్రహములు వరుసగా చంద్రుడు, కుజుడు, బుధుడు, శుక్రుడు.

మందగ్రహములు వరుసగా శని, బుధుడు, రవి.

ఇందు జెప్పఁబడిన యోగగ్రహముల వివరము. ఇవి మూడు విధములు :—

1. భాగ్యరాజ్యాధిపతులు పంచమరాజ్యాధిపతులుపంచమ భాగ్యాధిపతులు.
2. పంచమ లగ్నాధిపతులు, పంచమ వాహనాధిపతులు, లగ్న రాజ్యాధిపతులు, లగ్న నవమాధిపతులు.
3. చతుర్థ రాజ్యాధిపతులు, చతుర్థ భాగ్యాధిపతులు లగ్న చతుర్థాధిపతులు.

ఈ మూడువిధములందును మొదటిది యెక్కువ బలముగల యోగము. రెండవది మధ్యమము. మూడవది యంతకంటె గొంచెము తక్కువ.

కేంద్రకోణాధిపత్యములు రెండును గలిగిన నైసర్గికశుభునకు కోణస్థితివలన కేంద్రాధిపత్యదోషము తగ్గి కోణాధిపత్యశుభము మిగులును. గనుక యోగమునిచ్చును. కేంద్రస్థితివలన యోగము నీయఁజాలఁడు. గాని యీ నైసర్గికశుభునకు కేంద్రమందున్నను దృతీయవ్యయాధిపతి సంబంధముగాని షష్టాష్టమాధిపతుల సంబంధముగాని కలిగినయెడల గొంతపాపత్వముతగ్గి యోగము చేయును.

కేంద్రాధిపత్యము పట్టిన గురుడు షష్టాష్టమవ్యయములలో నేదయిన శుభక్షేత్రమై యందుండిన మంచి రాజయోగ మిచ్చును. కేంద్రాధిపత్యము పట్టిన గురుశుక్రులకు షష్టాష్టమ వ్యయములలో నొకటి యుచ్చమై యందు వారుండినయెడల మంచి రాజయోగ మిచ్చును.

షష్టాష్టమ వ్యయాధిపత్యము పట్టిన గురుశుక్రులు కేంద్ర కోణములందుచ్చస్థులై యుండిన మంచిరాజయోగమిచ్చెదరు. కేంద్రాధి

పత్యము పట్టిన నైసర్గికపాపులు కేంద్రాధిపత్యము పట్టిన నితర నైసర్గికపాపులతో కలిసి పాపగ్రహరాసులగు మేష సింహ వృశ్చిక మకర కుంభములందున్నపుడు మంచి రాజయోగము చేయుదురు.

కేంద్రాధిపత్యము నైసర్గికశుభులకు, కోణాధిపత్యము నైసర్గిక పాపులకును దోషమని యిదివరకు తెలుపబడినది. అటులే కేంద్రాధిపత్యము నైసర్గికపాపులకును, కోణాధిపత్యము నైసర్గికశుభులకును శుభమనియు నిదివరకు వ్రాయబడినది. కాబట్టి కేంద్రాధిపత్యము పట్టిన నైసర్గికపాపులు కలిసినపుడు అది కేంద్రమును, ఒకనికి స్వక్షేత్రమైనయెడల నీ గ్రహములు పరస్పర శత్రువులైనను వారందరును రాజయోగకారకులై మంచి రాజయోగము నిచ్చెదరు. వీరికి చంద్రసంబంధము కలిగిన మరింత రాజయోగము.

పంచమరాజ్యాధిపతులు కలిసినపుడును, భాగ్యరాజ్యాధిపతులు కలిసినపుడును నందులో నొకడు నైసర్గికశుభుడును, రెండవవాడు నైసర్గికపాపియునై, నైసర్గికశుభుడు రాజ్యకేంద్రాధిపతియై, నైసర్గికపాపి కోణాధిపతియై, వీరు కోణములందు కలిసినను రాజయోగ మీయజాలరు. గాని వీరు పాపక్షేత్రములగు తృతీయ షష్ఠ వ్యయములందున్నను మంచియోగ మిచ్చెదరు. ఇందు రెండు గ్రహములును నైసర్గికపాపులై కోణములందున్న రాజయోగము నీయరు. కేంద్రములందు కలిసిన మంచియోగము. పాపస్థానములందు కొంచెము తక్కువ.

ఈ సూత్రము రవిశనులకు వర్తించదు. వీరిలో నొకడు కేంద్రాధిపతియు, నొకడు కోణాధిపతియునై కోణములందు కలిసినను, యోగభంగము చేయక యోగమిచ్చెదరు. కేంద్రములందు తప్పక

యోగమిచ్చెదరు. కేంద్రకోణములు రవి శని క్షేత్రములైన మరింత బలము.

ఇట్లు నైసర్గికశుభులకు కేంద్రాధిపత్యము పట్టక కోణాధిపత్యము మాత్రమే పట్టి యితరాధిపత్యములున్నను కేంద్రకోణములలో నెక్కడ కలిసినను రాజయోగ మిచ్చెదరు.

భాగ్యరాజ్యాధిపతులు కలిసినప్పుడును, పంచమ రాజ్యాధిపతులు కలిసినప్పుడును, భాగ్యాధిపతిగాని పంచమాధిపతిగాని నైసర్గికశుభుడై రాజ్యాధిపతి నైసర్గిక పాపియై కేంద్రకోణములలో నెక్కడ కలిసినను మంచి రాజయోగ మిచ్చెదరు. వీరికి చంద్ర సంబంధము మరింత ([illegible]) ప్రబలము.

లగ్న కేంద్రాధిపత్యము పట్టిన శుక్రునకు లగ్నము, కోణములలోనిది గనుక కేంద్రాధిపత్యదోషము తగ్గించును. ఇట్టి శుక్రునకు షష్టాష్టమాధిపత్యమువలన మరింత శుభత్వముగలవాడగును. వానికి కేంద్రకోణస్థితివలన రాజయోగము కలుగును. కేంద్రమందున్నపుడు యోగభంగము చేయక షష్టాష్టమాధిపత్య సంబంధమైన ఋణబాధ కలుగజేయును.

నీచయందున్న నైసర్గికపాపులు ప్రబలయోగ కారకులు. అనగా పాపులకు నీచబలము. అటులే నీచయందున్న నైసర్గిక శుభు లవయోగము నిచ్చుటకు బలవంతులు.

నైసర్గికశుభుల కుచ్చస్థితి సర్వదా యోగమని చెప్పగూడదు. నీచ నైసర్గిక పాపులకు యోగమునకు శుభమని చెప్పి కాళిదాసు "శుభఃఫల ముతాః" అని అతిజాగ్రత్తగా వ్రాసినాడు. అనగా బలవంతులైన నైసర్గికశుభులు యోగకారకులని చెప్పినాడు గాని యుచ్చను పొందిన శుభులు బలవంతులనిగాని యోగకారకులని గాని చెప్పలేదు. దీనికి కారణమేమనగా ఉచ్చపట్టిన నైసర్గిక

శుభులు ఆధిపత్యస్థితులవలన శుభులుగాగాని పాపులుగాగాని మారి, యోగముగాని అవయోగముగాని యిచ్చెదరు. కేంద్రాధిపత్యము పట్టిని నైసర్గిక శుభులు కేంద్రమందుండి నుచ్చపట్టినపుడు శుభము. కేంద్రాధిపత్యముపట్టి, తృతీయ షష్టాష్టమవ్యయములందుండినను, ఉచ్చపట్టినను శుభము.

ఉచ్చ నీచలు పట్టిన గ్రహములు యోగము నిచ్చుటకు మంచి వారైనను వారికి నే కారకత్వములు గలవో యా కారకత్వము నందును నే భావములకు నాధిపత్యముగలదో యా భావము లందును నుచ్చనీచగుణములు గనబడును. నీచగ్రహము కేంద్ర కోణములందుండిన పైనిజెప్పిన నైచ్యము చాలవరకు దగ్గును. శుభగ్రహములుండిన శుభము హెచ్చును. గనుక పారాశరుడు, శ్రీపతి, వరాహమిహిరుడును నుచ్చయందున్న గ్రహము రాజ యోగ మిచ్చుటేగాక నౌదార్యాది సుగుణములనుగూడ నిచ్చు నని నొక్కి వక్కాణించిరి. జైమినిమహర్షి "ఉచ్చనీచేతస్మిన్" అని చెప్పినప్పుడు నీచయందున్న గ్రహముగూడ నౌదార్యాది గుణ ముల నిచ్చునని చెప్పినట్లు కనబడుచున్నది. కాని ఈ యభిప్రా యము సరియైనది కాదు. ఈయన యభిప్రాయము యోగము నిర్ణ యించుటకు మాత్రమేనని యూహించవలెను. ఔదార్యాది సుగుణముల విషయములో వర్తించదు. ఉ॥ కన్యాలగ్నమునకు గురువు ఉచ్చలోనుండి ఏకాదశమందున్నను యోగించదు. అట్టి గురుడు మీనలగ్నమునకు ఏకాదశమందు నీచపడినను యోగిం చదు. ఈ మీనలగ్నమునకు పంచమమందు ఉచ్చలో నున్నను యోగించదు.

గురు రాహువులు కలిసినపుడును మరికొంతరి మతమున గురు శనులు కలిసినపుడును గురు ఛండాలయోగమని చెప్పుదురు. అట్టి

గురుడు యోగము చేయడని తాత్పర్యము. అయినను కేంద్రాధిపత్యము పట్టిన గురుడు కేంద్రాధిపత్యములేని శనితో గలిసినపుడు శుభముచేయడని చెప్పినమాట వర్తించదు. అట్టి గురుశనులు కేంద్రమందు గలిసినను శుభయోగము చేయరు. ధనుర్లగ్నమునకు లగ్నమున శనిగురులు కలసిన మంచియోగము చేయుదురు.

లగ్నము లన్నిటిలో కుంభలగ్న మధమమని వరాహమిహిరుడు చెప్పెను. జైమిని దీనినంతగా పాటించినట్లు తోచదు. గాని వరాహమిహిరుని యభిప్రాయమె సరియైనదని తోచుచున్నది. రవికుజులకు తప్ప తక్కిన గ్రహములకు నాధిపత్యదోషములు హెచ్చుగా గలవు. గొప్ప రాజయోగములు పట్టుట కవకాశములు తక్కువ. అంతేగాని పట్టవని చెప్పగూడదు. కొలివి తేటలు రాణించవని చెప్పవలెను. గురునకు కేంద్రాధిపత్యము పట్టక కేతువుతో గలిసి కేంద్రకోణములం దున్నయెడల నిద్దరును యోగము నిచ్చెదరు. కేంద్రాధిపత్యముపట్టిన గురుడు తృతీయవ్యయములందు కేతువుతో గలిసియున్నపుడు గురుకేతువు లిద్దరును ప్రబలయోగకారకు లగుదురు. అందు కేతువు మరింత యోగము నిచ్చును. పైవిధముననే బుధకేతువులకును జూడవలెను.

కేతువు ద్వితీయమందున్న ధనయోగము నిచ్చును. తృతీయ వ్యయములందున్నను మంచియోగము నిచ్చును. ఏకాదశమునందంతయోగము చెప్పరాదు. శుక్రకేతువులు గలియుట మంచిది కాదు. వీరు షష్టాష్టమవ్యయములందైనను, శనిక్షేత్రములందైనను గలియుట మంచిది కాదు.

వృషభలగ్నమునకు మాత్రము కేంద్రాధిపత్యము పట్టిన రవి కోణాధిపత్యము పట్టిన బుధునితో నెక్కడ గలిసినను శుభము నీయడు. ఇది యనుభవముచేత చెప్పినమాట. రవి బుధులు విడి

విడిగా నుండుటయే మంచిది. ఈ లగ్నమునకు రవి శనులు కలియుట మంచిది. రవి, శనిక్షేత్రములలో కలిసిన నత్యంత శుభము. వీరికి కేంద్రస్థితియైనను చెడుగు చేయరు. యోగభంగము కాజాలదు. ఈ లగ్నమునకు రవి సింహమందును, శని మకర కుంభములలో నెక్కడనున్నను మంచియోగము కలుగును. గురుడు తృతీయాష్టమములందున్నను, వానికే యాధిపత్యములున్నను శుభమును జేయును. శుక్రుడు ద్వితీయషష్ఠములందు యోగము నిచ్చును.

రాహువు 4, 7, 9, 10, 11 స్థానములందు యోగమునిచ్చును. షష్ఠాష్టమములందును మంచియోగ మిచ్చును. లగ్నము మొదలుకొని యష్టమమందుగాని, చంద్రున కష్టమమందుగాని రవియున్న జాతకుడు పౌరుషవంతుడును, ఆయుర్దాయముగలవాడు నగును. ఇది బాలారిష్టమునకు భంగయోగముగా జెప్పవచ్చును. రవి చంద్రులకు షష్ఠాష్టమస్థితి చాలమంచిది.

తులాలగ్నమునకు లగ్నవ్యయములందున్నపుడు తప్ప శనియోగకారకుడు కాడు. శనిశుక్రులు యోగకారకులైనపు డస్తంగతులైనను యోగమునిచ్చెదరు. అనగా నస్తంగతులైనను శనిశుక్రులు బలవంతులే. శని ఋజుగతిలో నున్నపుడు బలవంతుడు. కుజుడు శత్రుక్షేత్రములోనున్నను బలవంతుడె. నైసర్గిక శుభులు శుక్లపక్షమునందును, నైసర్గిక పాపులు కృష్ణపక్షమునందును బలవంతులు గాని నైసర్గికశుభుడైనను గురుడుమాత్రము కృష్ణపక్షమునందు బలవంతుడు. క్షీణచంద్రుడు పాతిక పాపుడు అటులే పాపయుతుడైన బుధుడు పాతిక పాపి, సూర్యుడర్థపాపి, కుజుడు ముప్పాతిక పాపి, శనిరాహువులు పూర్ణపాపులు. ఇవి నైసర్గిక పాపత్వములు ఆధిపత్యము చేత నైసర్గికశుభులకును, పాపులకునుగూడ పైగా పాపత్వము సిద్ధించును. క్షీణచంద్రునకు కేంద్రాధిపత్యము పాతిక

పాపము. అటులే పాపయుక్తుడైన బుధునకును, పాపయుక్తుడు కానపుడు కేంద్రాధిపత్యము పట్టిన బుధు డర్థపాపి. శుక్రుడు కేంద్రాధిపత్యమున మత్యధిక పాపి. గురు పూర్ణచంద్రులు, పూర్ణ పాపులు.

ద్వితీయమునందున్న గురుడు ధనయోగము నిచ్చును. ద్వితీయమందున్న శనివలన మంచివాక్కును, కపటత్వమును కఠినహృదయమును, పూర్వవిద్యలం దభిలాషయు నుండును. రాజ్యకేంద్రాధిపత్యము పట్టిన గురుడు తృతీయమందున్న యోగమునిచ్చును. భాగ్యాధిపత్యముపట్టిన గురుడష్టమమందున్నను యోగమునిచ్చును. ఇతర నైసర్గికశుభు లీయజాలరు.

మీనలగ్నమునకు శనిశుక్రులు గలిసిన మంచి రాజయోగము. అష్టమభాగ్యాధిపతులుగాని, షష్టమభాగ్యాధిపతులుగాని కలిసినపుడు షష్ఠాధిపతియు, అష్టమాధిపతియు యోగము నిచ్చెదరు. భాగ్యాధిపతిదశ సామాన్యముగ నుండును. అటులే రాజ్యలాభాధిపతులు గలిసినపుడు రాజ్యాధిపతిదశకంటె లాభాధిపతిదశ ప్రబలముగ నుండును. బుధుడు తృతీయమందుండిన జాతకుడు పిరికివాడును, కేతువుతో కూడిన పౌరుషవంతుడు నగును. నైసర్గికపాపులు తృతీయషష్టములందున్న జాతకుడు పౌరుషవంతుడగును. ఈ తృతీయ షష్టములందు నైసర్గిక పాపులు సమముగా నున్నయెడల మంచి రాజయోగముకూడ పట్టును. సప్తమమందు శుక్రుడుండిన కళత్రహాని, గురుడు బలహీనుడై పంచమ నవమములందున్నయెడల నల్పాయుష్మంతులగు పుత్రులు గలుగుదురు, లేక గొంతకష్టము చెప్పవలెను. శని యష్టమమందున్నయెడల ప్రబలమారకుడై యితరులను జంపనీయక తానే చంపును. ఈ శనిజా[illegible] కాలమునందు వచ్చిన చంపును. ద్వితీయమందైన [illegible]

యుండిన స్త్రీలోలత యెక్కువ గలుగును. చతుర్థమునుండిన శని త్వరగా అంత్యభాగమున హీనుడగును.

కేతువు ద్వితీయమందున్నయెడల నుండి వాక్కుండదు. గొంతు రోగము మనఃచాంచల్యము కలుగును. రాహువుండిన మైత్రి సాంగత్యమును, సమయమునకు తగు ధైర్యమును గలుగును. రాహువు సప్తమ మందుండిన మంచి దైవభక్తియు కలుగును. రాహువునకు గురు శని సంబంధము లేనిచో ఈ యోగమునకు భంగము. మకరలగ్నమునకు శనిశుక్రులు ధనలాభములలో నెక్కడగలిసినను మంచి ధనలాభము. ఈ లగ్నమునకు శని బుధులు లగ్న, ధన, భాగ్యరాజ్యములలో నెక్కడగలిసియున్నను మంచియోగము. ధనుర్లగ్నమునకు శని యున్నయుండినను మంచియోగమిచ్చును. సింహలగ్నమునకు గురుశుక్రులు గలిసినయెడల యోగభంగము. శుక్రకుజులయోగము మంచి రాజయోగము. వీరు ద్వితీయమందైన తృతీయమందైనను మంచి రాజయోగ మిచ్చెదరు. వృషభమునందు గలిసిన యోగము నీయరు. చంద్రునకు తృతీయమున శుక్రుడుండిన యోగము.

వృశ్చికలగ్నమునకు గురుబుధులు కేంద్రకోణములందైనను, నేకాదశమందైన, ద్వితీయమందైన గలిసినయెడల మంచిరాజయోగము. గురుబుధులతో శుక్రుడుకూడ గలిసినయెడల శుక్రదశలో ప్రబలయోగము చేసి గురుబుధదశలు సామాన్యముగ నుండును. వీరితో చంద్రుడు కలిసినచో మరింత ప్రబలము.

మేషలగ్నమునకు శుక్రుడు వ్యయమందున్న ప్రబలయోగము. తులాలగ్నమునకు రవి, బుధ, కుజ, శనులు ఒకచోట గలిసిన మంచి రాజయోగము. వీరిలో గొందరు లగ్నమందును, గొందరు లాభదశమందును గలిసినను మంచిదే.

వృషభలగ్నమునకు బుధునితో కలియని రవిచంద్రులు కేంద్ర

మందము గలిసిన మంచియోగము. ఈ లగ్నమునకు రవితో కలియని బుధుడు తృతీయమందు మంచివాడు.

కుంభలగ్నమునకు రవిబుధులు పంచమమునందును, గురుడేకాదశమందు నుండినపుడు గురుదశ సామాన్యముగా నుండి రవి బుధ దశలు ప్రబలయోగము చేయును.

ఈ గ్రంథమున వ్రాయబడిన గ్రహబలాధ్యాయములోని యోగములున్ను, రాజయోగాధ్యాయములోని యోగములున్ను అనేక వేల విషయములు నేను వ్రాసిన యోగావళీఖండము రెండవ భాగమున విపులముగా వ్రాయబడినవి.

రాజయోగాధ్యాయము

సంపూర్ణము.

మోక్షభావాధ్యాయము

వ్యయాధిపతి నైసర్గికశుభుడై శుభరాసులలో నున్నయెడల జాతకునకు సుఖాయాస మరణము. మరణానంతరముగూడ గీర్తి గలవాడగును. వ్యయాధిపతి గురుడై వ్యయమందేయుండిన నీశ్వర భక్తుడును, సద్బుద్ధిగలవాడును, పిత్రులోకము పొందువాడును, సత్కీర్తితో మరణించువాడునగును. వ్యయాధిపతి గురుడై కేంద్ర కోణములందున్నను సత్కీర్తిగలవాడును మంచిలోకములను బోవువాడు నగును. వ్యయాధిపతి గురుడై తృతీయ షష్ఠాష్టమములందున్నయెడల గొంత అపకీర్తి గలవాడగును. లాభమందున్నయెడల మంచికీర్తి గలవాడు మంచిగతులు గలవాడు నగును.

శుక్రుడు గురు కేతువులతో గలియక నితరగ్రహములతో గలిసినను, షష్ఠాష్టమవ్యయములలో నున్నయెడల నపకీర్తితోను,

క్తితోను మరణించును గాని వ్యయమందు రవి గురు కేతువు
ఎవరున్నను వైనజెప్పిన యోగమునకు భంగముకలిగి
క్తితో బోవును.

వ్యయాధిపతి శుక్రుడై వ్యయమందుండిన ఐశ్వర్యకోరికలు కల
ధనకామముల గాంక్షలతో మరణించును. ఈ శుక్రుడు
నితోగాని కేతువుతోగాని కలిసి కేంద్రములందుగాని కోణము
గాని వ్యయమందుగాని లగ్నమందుగాని యుండిన వైని
న యోగముకలుగదు. మోక్షముకలుగును. శుక్రకుజులు కలిసి
చెప్పిన స్థానములలోనుండిన నధికారకాంక్షలతో బోవును. రవి
లుకలిసిన విదేశఫలితము. శనిశుక్రులుకలిసిన మనస్సంతుష్టితో
ను. శుక్రరాహువులు కలిసిన పిశాచజన్మము కలుగును.

వ్యయాధిపతి బుధుడై వ్యయకేంద్ర కోణములందు యున్న
ల శివభక్తికలవాడై మంచిలోకమునకు బోవును. ఈ బుధుడు
గురు, కేతువులలో నెవరితోనైన కలిసి తృతీయ షష్టాష్ట
ములలోనున్న మిశ్రఫలము చెప్పవలెను. ఈ బుధుడు నైసర్గిక
లైన రవికుజులతో కలిసి కేంద్రకోణములందుగాని యేకాదశ
మగాని యున్నయెడల సూర్యోపాసకు డగును. పుణ్యకార్య
చేయువాడు నగును. ఈ బుధుడు రవి, కుజులతో కలిసి
షష్టాష్టమములందున్నయెడల విపర్యయముగా జరుగును.
క పాపులు వ్యయాధిపతులై వారికి నైసర్గికశుభులు సంబం
కలిగి కేంద్రకోణ లాభములందున్న సునాయాస మరణ
బొందును. భక్తికలవాడు నగును. వ్యయాధిపత్యము పట్టిన
క పాపులు కేతువుతప్ప, నితర నైసర్గికపాపులతో కలిసి
మందుగాని తృతీయ షష్టాష్టమములందుగాని యున్నయెడల
డు అంత మంచికీర్తి కలవాడు కాడు.

ఏ లగ్నమునకైనను వ్యయమునందు శనికేతువులున్నను మోక్షముకలుగును. [illegible] గురుబుధులు [illegible]. శుక్ర చంద్రులతో నున్నచో మోక్షము చెప్పగూడదు. లగ్నమునకు ద్వితీయాదిస్థానములందు అనగా ద్వితీయమునందు రవి, వ్యయమందు కుజుడున్నయెడల మోక్షప్రాప్తి కలుగును. కేతువు లాభాధిపతితో కలిసినచో మోక్షప్రాప్తి కలుగును. ఒక కుజుడుమాత్రము వ్యయమునందున్నయెడల మోక్షప్రాప్తి చెప్పగూడదు. రవి భాగ్యమందున్నయెడల సూర్యోపాసకులౌదురు.

మోక్షభావాధ్యాయము
సంపూర్ణము.

నైర్యాణికాధ్యాయము

అష్టమాధిపతినిబట్టియు, అష్టమమందున్న గ్రహములనుబట్టియు మరణస్వభావమును నిర్ణయింపవలెను.

వీరిలో నెక్కువ బలవంతులలో వారికి జెప్పబడిన ధాతుప్రకోపమువలన మరణము నిర్ణయింపవలెను.

రవికి పైత్యము, చంద్రునకు వాతశ్లేష్మములు. గురునకు శ్లేష్మము, కుజునకు పైత్యము, బుధునకు వాతపిత్తశ్లేష్మములు, శుక్రునకు వాతశ్లేష్మములు, శనికి వాతము.

మరియు వారికి జెప్పబడిన ధాతువులవలన గాని, రోగములవలన గాని మరణము కలుగును.

రవికి:—అగ్ని, దాని సంబంధము.

చంద్రునకు:—జలసంబంధము, రాజయక్ష్మ మొ॥

జు :—కేశి. రక్తస్రావము, గడ్డలు మొ॥ చర్మవ్యాధులు, మశూచికము, మూత్రవ్యాధులు మొదలగునవి.

ధనుస్సు :—అంకనసంబంధమైన రోగములు, జ్వరాలు, మొదలి సంబంధము.

మకరం :—తెలియజాలని దీర్ఘవ్యాధులు.

కుంభకు :—దప్పి, ఉదర రోగము.

మీ :—ఆకలి, వాతరోగము.

అష్టమమందు గ్రహములు లేనియెడల. జన్మద్రేక్కాణమునకు ... ద్రేక్కాణమునకు నాధిపత్యముగల గ్రహముయొక్క ... ము ననుసరించి మరణము గలుగును. అనగా సప్తమాధిపతికి ... నై చెప్పిన ద్రేక్కాణాధిపతికిగాని యష్టమమందున్న గ్రహ... నకుగాని, షష్టాష్టమ వ్యయాధిపతులతోగాని, సైసర్గిక పాపు ... గాని సంబంధము కలిగినపుడు పాపత్వమునందు బలవంతులై ... సంబంధమైన ధాతువుల జేతను, రోగముల జేతను, బాధపడి ... రణమునొందును.

అటులే నైసర్గిక శుభులతో కలిసిగాని, కేంద్రకోణములందుండిన ..., కలిగినపుడు వారికిజెప్పిన ధాతుప్రకోపముల జేత మరణము ... గును. అయినను బాధపడక ననాయాసమరణము గలుగును. ... మాధిపతి పూర్ణజలరాసులందుండిన జలసంబంధములగు రోగ ... వలనను, గండమువలనను మరణము గలుగును. ఈ యోగము ... దకుజులకు నిశ్చయముగ జెప్పవలెను.

కర్కాట మీనములు పూర్ణజలరాసులలో ముఖ్యములు.

గ్రహములకు గర్కాట మీనములు జలగండరాసులలో ... ముఖ్యములు.

అవకేరానిస. ... [illegible]

మీన కర్కాటకములయందున్న యెడల జలగండమునకు బల వంతుడు. ఈ యష్టమ ప్రదేశాధిపత్యము కుజచంద్రులకుబట్టి వీరు కర్కాటక మీనములలోనుండిన జలగండముచే మరణము తప్పదు. అటులే మీన కర్కాటకములు చతుర్థదశమములో నొకటై యుండు చంద్రకుజులలో నెవరుండినను జలగండము. కుజు నకు జలతుర్థమునకంటె దశమము బలమెక్కువ. అష్టమాధిపతి రవి కుజుల సింహములో నున్నప్పుడు చెప్పవల్లను అగ్నివల్లను, స్ఫోట కాదులవలనగాని గండము. కుజునివలన రహస్య ప్రదేశములలో గ్రిమిసంబంధమైన రోగములవలన గండము. బుధునివలన బంధువుల చేతను, స్ఫోటకాదివ్యాధులచేతను గండము. శుక్రునివలన శత్రు వులచేతను, రాజకీయ వ్యవహారములచేతను, స్త్రీలచేతను పతి తాపము మొదలగువానిచే గలుగు రోగములచేతను గండము. శనివలన జ్వరాదులచేతను, వాతరోగములచేతను అకాలమరణము గలుగును, బృహస్పతివలన శ్లేష్మసంబంధమైన రోగములచేతను ఉపాసనము వలనను మరణము.

మరణానంతరమునందు జీవుని యవస్థ

షష్ట సప్తమాధిపతులనుబట్టిగాని యా స్థానమందున్న గ్రహ ములనుబట్టిగాని యనగా వీరియందలి బలాధికగ్రహమునుబట్టి జీవునకు వారికిచెప్పిన లోకములు కలుగును.

బృహస్పతిచే దేవలోకము, శుక్రచంద్రులచే పితృలోకము, రవి కుజులచే తిర్యగ్లోకము శని బుధులచే నరకము గలుగును.

ఏ జాతకమునకైన నరకకారకులైన శని బుధులు పాపులై యుండినను, జాతకములో గురు దుచ్చయందుగాని, ధనుర్మీనము లందుగాని యుండినను శని బుధులలో నెవ్వరైన గురుని రాశు లందుగాని, గురు నవాంశలయందుగాని యుండినను ఈ గురుడు

బలవంతులైన శని బుధుల యుండ్లలో నుండినను నరకయోగము గలుగక మంచిలోకములు గలుగును.

పైనిచెప్పిన మరణస్వభావమునకు కారకులైన గ్రహములకు చరస్థిరద్విస్వభావరాసులలో దేనికి నాధిపత్యము గలుగునో యట్టి రాసులలో నున్నప్పుడు మిగుల బలవంతులు.

ఉదా: శని స్థిర రాశికి (అనగా కుంభమునకు) అధిపతి.

ఆ శని స్థిరరాసులగు వృషభ, సింహ, వృశ్చిక, కుంభరాసులందున్నపు డెక్కువ బలవంతుడు.

ఒకే గ్రహమునకు చరస్థిరములకు నాధిపత్యముగలిగినయెడల నా గ్రహము చరస్థిరములలో నెందున్నను సమాన బలవంతుడు.

ద్విస్వభావరాసులకు మాత్రమే నాధిపత్యముగల బుధ గురులు ద్విస్వభావరాసులందున్నపు డెక్కువ బలవంతులు. అటులే చంద్రుడొక్క చరరాశికే యధిపతి గనుక మేష, కర్కాటక, తుల, మకరములందెక్కువ బలవంతుడు.

మరణహేతువులకు నీ బలమునుగూడ నాలోచించవలెను. రాసులయొక్క త్రైవిధ్యమునుబట్టి చరస్థిర ద్విస్వభావరాసులనుబట్టి మరణమునకు దేశనిరూపణము చేయవచ్చును.

మరణకారక గ్రహములు చరస్థిరరాసులలో స్థితినిబట్టిగాని, చరస్థిరద్విస్వభావరాసులయాధిపత్యమునుబట్టిగానిబలానుసారముగ

1. చరరాసియందున్నయెడల నితర దేశములలోను

2. స్థిరరాసియైన స్వగ్రామమందును,

3. ద్విస్వభావరాశియైన కేవలము స్వగ్రామముగాక దానికి సమానమైన నితర గ్రామమునందు మరణము నొందును.

ఈ నిర్ణయము మరణకాలమునందలి దశాంతర్దశావిదశలనుబట్టి యోచించవలెను.

నైర్యాణికాధ్యాయము—సంపూర్ణము.

శ్రీ జాతక నారాయణీయము

ప్రథమ ఖండము

స్త్రీజాతకాధ్యాయము

స్త్రీజాతకమునకు లగ్నమునుబట్టి యంగసౌష్టవమును, చతుర్థమునుబట్టి ప్రవర్తనయు, పంచమమునుబట్టి సంతానమును, ప్రసవస్వభావమును, సప్తమమునుబట్టి కళత్రమును, అష్టమమునుబట్టి సౌభాగ్యమును తెలుసుకొనవలెను. అష్టమము సౌభాగ్యస్థానము గనుక ద్వితీయమందున్న గ్రహములు అష్టమస్థానమును జూచును. గనుక సౌభాగ్యవిషయములో ద్వితీయమందున్న గ్రహములను గూడ నాలోచించవలెను. స్త్రీజాతకమునకు విశేష మేమనగా, పంచమమునుబట్టి ప్రసవవేదన నిరూపించవలెను. అష్టమము ఆయుస్థానమేగాక సౌభాగ్యము తెలుసుకొనుటకును నుపయోగించును. అనుభవమునుబట్టిచూడగా పురుష జాతకమునకును, స్త్రీజాతకమునకునుగూడ చతుర్థస్థానమునుబట్టియే ప్రవర్తన తెలిసికొనవలెను. స్త్రీజాతకమునకు సౌభాగ్యస్థానమగు నష్టమమందు పాపగ్రహము లుండగూడదు. గ్రహవర్జితమైయుండుట నుత్తమము. అటులే ద్వితీయమందును పాపగ్రహము లుండగూడదు. అష్టమమందున్న పాపగ్రహదశ వచ్చినప్పుడు స్త్రీజాతకమునకు సౌభాగ్యనష్టము చేయును. అష్టమాధిపతి దశవచ్చినప్పుడు భర్త యాయుర్దాయమునుబట్టి నష్టమును నిరూపించవలెను. ద్వితీయస్థానమందున్న పాపగ్రహముల దశలును నట్టులే. సప్తమమందున్న పాపగ్రహా

ములు [illegible] అష్టమస్థానమందున్న పాపులకంటె ద్వితీయ మునకు, [illegible] సప్తమమునకు తక్కువ బలము [illegible]

అష్టమస్థానము వైధవ్య[illegible] యొక్క సౌభాగ్యస్థానము. [illegible] యొకల వైధవ్య[illegible] [illegible] సౌభాగ్యము [illegible]

సౌభాగ్యస్థానము [illegible] భాగ్య[illegible]పతిగాని [illegible] వైధవ్య[illegible] యొకల శ్రేష్ఠ[illegible]ము. [illegible] వైధవ్యకారకులైన [illegible] యొకల [illegible] మంచిది. [illegible] లాభాధిపతియైనను సౌభాగ్యహీనము చేయును. సౌభాగ్య స్థానాధిపతి యోగ దశయందున్న సౌభాగ్యవృద్ధి. స్త్రీజాతకములో సౌభాగ్యము కనపడని యెడల పురుషజాతకములో నాయుర్దాయము కనపడినను నా ఆయుర్దాయమును క్షీణింపజేసి స్వల్పాయుష్యములు ప్రబలములై పురుషునకు మారకము జేయును. స్త్రీజాతకమునకు గల శుభాశుభయోగములు భర్తకు జెప్పవలెనని ఋషుల యభి మతము. ఇందలి సాంప్రదాయ మేమనగ లగ్న సప్తమాష్టమములను బట్టి భర్తకు నాయుర్దాయమును నిర్ణయించి స్త్రీజాతకమునందలి శుభాశుభయోగములు భర్త అనుభవించుటకు నవకాశమున్న యెడల భర్త, అది లేనియెడల స్త్రీకిని జెప్పవలెను.

స్త్రీకి తన జాతకమునుబట్టి సౌభాగ్యము తక్కువగాను, ఆయు ర్దాయముగూడ తక్కువగా నుండుటయును భర్తజాతకములో భర్త కాయుర్దాయము విశేషముగాను ద్వికళత్రయోగముండుటయును, గలిగినప్పుడు భర్త జాతకములోని ద్వికళత్రయోగము ప్రబలమై స్త్రీకి మారకము జేయును.

ఈ యోగము భర్తజాతకములో ద్వికళత్రయోగము పట్టక పోయినను జరుగును. భర్తజాతకములో ద్వికళత్రయోగమున్న

నాయుర్దాయమునుబట్టి స్త్రీజాతకములో స్త్రీకి సుంచి యాయుర్దాయమును సౌభాగ్యనష్టమును గనుపించినప్పుడు ముందు భర్తకు నష్టమునుజేసి తరువాత స్త్రీకి మారకమునుజేయును.

స్త్రీజాతకములో లగ్నమందు కుజునుండి శని కేతువులలో నొక సప్తమమందును ఒకడు ద్వితీయమందున్న యెడల చిన్నతనములోనే వైధవ్యము ప్రాప్తించును. ఏ లగ్నమునకైనను లగ్నమందున్న గ్రహమునుబట్టి లగ్నాధిపతినిబట్టి, స్త్రీపురుష జాతకములకు రూపములను నిర్ణయించగూడదు. గాని పరాశరమతమునుబట్టి లగ్నమునకుసరించియే రూపమును నిర్ణయించుచున్నారు. నవాంశమునుబట్టి వరాహమిహిర సత్యాచార్య యవనాదులు రూపము నిరూపించుచున్నారు. ఇదియునుగాక ద్రేక్కాణమునుబట్టిగూడ గొందరు నిరూపించుచున్నారు. అనుభవమునుబట్టిచూడ లగ్న నవాంశాధిపతు లెవరితో గలిసియుందురో నెవరియింట నుందురో వారినిబట్టి వర్ణముండునని తేలుచున్నది.

శ్లో॥ ఏనయుక్తో ఏనదృష్టో యుదం శేవా స్థితస్స్వయం ।
ధారాధీశస్తుతద్వర్ణం కళత్రంలభతే పుమాన్ ॥"

అని చెప్పబడినది.

స్త్రీజాతకమునకు శని కుజులు ప్రవర్తనవిషయములో జెడ్డ గ్రహములు. అనగా రెండుగ్రహము లెంత పాడయిన నంత చెడ్డ ప్రవర్తన యుండును. శనికుజులు బలహీనగ్రహముల నంశలయందుండిన యెడలను బలహీనులతో గలిసినను పాపస్థానములగు షష్టాష్టమవ్యయములందున్నను నీచపడినను సప్తంగతులైనను చెడు ప్రవర్తన గలుగును.

వీరికి నైసర్గికశుభులైన గురుసంబంధముగాని, నైసర్గికపాపులైనను కేతువు సంబంధముగాని, చెడుప్రవర్తనమునకు ప్రతిబంధ

కము, శుక్రచంద్రుల సంబంధము నిశ్చయముగా జెసుప్రవర్తన గలిగించును. శనికుజులు బలహీన అంశములలో నున్నచో న స్తం గతులైనను స్త్రీజాతకమునకు జన్మవ్యాధి కలుగును. గురుని అంశ లలో నున్న పుత్ర సంతానవృద్ధి, శని యంశలో నున్నయెడల భర్తను నిందించునదియును బుధ శుక్ర చంద్రాంశలలో నున్న యెడల సౌభాగ్యమువంతురాలును నగును. శని కుజులు బలహీ నాంశలయందున్నయెడల శీల కుష్టువ్యాధికలది యగును. చంద్ర దృష్టి నిశ్చయము చేయును.

స్త్రీజాతకమునకు లగ్నాత్తు చతుర్థమున నైసర్గికశుభుడగు గురు డుండినయెడల మంచి అంగసౌష్టవముకలది అగును. ఈ గురునకు చతుర్థము శుక్రక్షేత్రము అయినయెడల స్త్రీ అతికామవతి యగును. ఈ గురుడు శుక్ర శని నవాంశములయందున్నను ఈ యోగము చెప్పవలెను. గురుడు చతుర్థమందు ఉండక పై విధము అనగా శని శుక్ర నవాంశములయందున్న ఈ యోగము చెప్పబడును. సాధా రణముగా స్త్రీ జాతకమునకు చతుర్థమున గ్రహవర్జితమైయుండుట ప్రశస్తము, నైసర్గికశుభు లుండుట మంచిది కాదు. చతుర్థమందు నైసర్గికశుభు లున్నను శనిదృష్టి ఉన్నయెడలమంచి సుగుణవంతురా లగును. ఈ చతుర్థమున నైసర్గికపాపు లుండినయెడల మంచిగుణ ములు కలది యగును. చతుర్థమునందు శుక్రకుడుండుట మిక్కిలి చెడుగు, చతుర్థమందున్న నైసర్గికశుభులకు చంద్రసంబంధము వలనను, నైసర్గికపాపుల సంబంధమువలనను కొంతదోషము హరించును.

స్త్రీజాతకమునకు కుజదోషమును నిర్ణయించునప్పుడు సాధా రణముగా కుజుడు వానికి దోషముగా చెప్పబడిన, 1, 2, 4, 7, 8, 12 స్థానములలో ఉన్నాడా యను అంశమును మాత్రమే పురుష

జాతకమువలెనే వ్రాయుచున్నారు. ఈ వాడుక మన తెలుగు దేశమునందేగాక, తమిళ, కేరళ, కర్ణాటక దేశములందును వాడుకలో గలదు. కాని సర్వత్రా స్త్రీజాతకమును వర్తించదు. ఇందుకు కారణము పరాశరమిహిరాదులు స్త్రీజాతకమునుగురించి ప్రత్యేకముగ వ్రాయుచు ఈ విషయమును చక్కగా చెప్పినారు. స్త్రీకి సౌభాగ్యస్థానమున నైసర్గిక పాపగ్రహములగు రవి, కుజ, శనులున్నను ద్వితీయమందున్న నైసర్గికశుభులవలన (అనగా) ద్వితీయమందున్న గురు శుక్ర బుధ పూర్ణచంద్రులవలన స్త్రీకి సౌభాగ్యనష్టము కలుగదని వారి యభిప్రాయము. జైమినిమతము వలెనే వారున్ను, అష్టమమందున్నవారికి ద్వితీయమందున్న గ్రహము ప్రతిబంధకగ్రహముగా తీసుకొన్నట్లు కనిపించుచున్నది. ఇంకొక ముఖ్యవిషయ మేమనగా కుజుడు సౌభాగ్యస్థానాధిపతి యయి ఆ స్థానమందున్నయెడల కుజదోషము చెప్పకూడదు. అప్పుడు ద్వితీయమందు నైసర్గికశుభులున్నయెడల అసలే కుజ దోషము లేదు. ఒకప్పుడు భర్త జాతకములో ఆయుర్దాయము లేక మరణించినను అది కుజదోషముక్రింద రాదు. స్త్రీజాతకములో ఉపపదాత్తు ద్వితీయ సప్తమాష్టమములలో పాపగ్రహము లున్న యెడల భర్తనష్టమేగాక ఒకప్పుడు రెండవ వివాహ మగుటయును గలదు. ఈ ద్వితీయాష్టమములలో రాహుకేతువులుండి, శని కుజు లలో నెవ్వరున్నను ఈ యోగము చెప్పవలెను.

స్త్రీకి ప్రసవవిషయమునుగురించి చూచునప్పుడు లగ్నాత్తు పంచమమునుబట్టి చూడవలెనని పైని చెప్పినాను. ఈ పంచమమునకు నైసర్గికశుభుడైన గురునిస్థితిగాని, దృష్టిగాని కలిగినచో స్త్రీ చాల సులువుగా ప్రసవించును. ఇతర శుభగ్రహముల సంబంధముకూడ మంచిదే. ఒకప్పుడు ఆ స్థానమునకు నైసర్గికశుభుల సంబంధ

మున్నను ప్రసవము పాపగ్రహ దశాంతర్దశలలో జరిగిన యెడల కొంతవరకు క్లేశము ఎక్కువగా నుండవచ్చును.

స్త్రీజాతకాధ్యాయము
సంపూర్ణము

ప్రత్యేక యోగాధ్యాయము

కారకసంజ్ఞ :—వరాహమిహిరాదుల మతమున కారకు డనగా గ్రహము స్వక్షేత్రస్థితుడై యా స్వక్షేత్రము కేంద్రమైనయెడల నా గ్రహమునకు కారకత్వము కలుగును. అట్టి కారకగ్రహములు రెండుమూడు జాతకమునందున్నపుడు లగ్న కేంద్రమునందున్న వాని కంటె చతుర్థకేంద్రమందున్నవాడును, వానికంటె సప్తమమందున్నవాడును వానికంటె దశమమందున్నవాడును బలవంతుడు. వీరిలో వీ రొకరికొకరు కారకు లగుదురు. వీరు మంచి రాజయోగ మిచ్చెదరని చెప్పిరి.

మరికొందరి మతమున బలాధిక కారకగ్రహమునకు కేంద్ర కోణములందు పంచమ రాజ్యాధిపతులుగాని, భాగ్య రాజ్యాధి పతులుగాని, యితరయోగ కారకగ్రహములుగాని కలిసియైన గలియక నుండినయెడల మంచి రాజయోగ మిచ్చెదరు.

జైమినీమతమున కారకుడనగా దొమ్మిది గ్రహములలోను భాగాధికగ్రహము; భాగాధికగ్రహ మనగా నే గ్రహము తా నున్నరాశిలో నధిక భాగములు భుక్తిగలుగునో యది భాగాధిక గ్రహము, భాగాధికగ్రహమంశలో నే రాశియందుండునో యది కారకాంశలగ్నము. కారకలగ్న మనబడును. ఈ కారక లగ్న

మునుబట్టి జైమినిమహర్షి తన జ్యోతిషశాస్త్రమును గుణించెను. జన్మలగ్న మితరుల కంత ప్రాముఖ్యమో యీ మహర్షికి గారక లగ్న మంతముఖ్యము.

ప్రత్యేకయోగము లనగా నాధిపత్యసంబంధము చేతగాక కొన్ని గ్రహములను మాత్రము తీసికొని యా గ్రహముల సంయోగము చేతను స్థితినిబట్టియును కొన్ని యోగములు కట్టి వానికి కొన్ని పేర్లు పెట్టిరి. ఇవి యనేకములున్నను నందు ముఖ్యమైనవియు, త్రిమతములవారు నంగీకరించినవియు, ననుభవముచేత సరిపోవుననియు నగు కొన్ని యోగములను ప్రత్యేకయోగములుగ నిందు జేర్కొనబడినవి.

1. బుధాదిత్యయోగము — రవిబుధులు కలియుట, రవిబుధులు సామాన్యముగ కలియుచునేయుందురు. అట్టి వీరియోగము ప్రత్యేకయోగముగ నేలచెప్పిరి? ఈ రవిబుధు లెక్కడకలిసినను యోగమని వారి యభిప్రాయము కాదు. వీరికి స్వక్షేత్ర, ఉచ్చ, మూల త్రికోణరాసులగు మేష, మిథున, సింహ, కన్యలలో వీరు కలిసినపుడు బుధాదిత్యయోగమని పరాశర్యాది మతము. కొందరి యభిప్రాయమున నష్టమమందు కలిసినపుడే యీ యోగము. మరికొందరు ద్విస్వభావరాసులలో కలిసిన నీ యోగము అనిరి గాని యనుభవమునుబట్టిచూడగ రవికి కోణాధిపత్యమును, బుధునకు కేంద్రాధిపత్యమును బట్టక, మేష, మిథున, సింహ, కన్యలలో నెక్కడ కలిసినను నీ యోగఫలములు జరుగుచున్నవి. ఇట్టియోగమున బుట్టినవారు కీర్తివంతులును, ఐశ్వర్యవంతులు నగుదురు.

2. అధియోగము :—ఇది మూడుమతములవారును నెక్కువగ వర్ణించియున్నారు. ఇందు మతభేదములు లేవు. చంద్రునకు షష్ట సప్తమాష్టమములందు నైసర్గికశుభగ్రహము లన్నియు కలిసిగాని,

కలియుండగాని యున్నయెడల నధియోగమగును ఈ యోగమున బుట్టినవారు ప్రభువులు, మంత్రులు, సేనానాయకులు అగుదురని వరాహమిహిరాదులు జెప్పిరి గాని ప్రస్తుతకాలమున నీ యధియోగమున బుట్టినవారు కీర్తివంతులును, పౌరుషవంతులును, ఐశ్వర్యకాములు నగుచున్నారు. చంద్రునకు షష్ఠ సప్తమాష్టమములందున్న నైసర్గికశుభుల దశలు వచ్చినపుడు యోగము నిచ్చెదరు. నైసర్గికశుభులందరు నీ మూడు స్థానములలోనే యుండక మిగిలిన గ్రహములు ఇతర రాసులయందున్న యెడల నధియోగము కానేరదు. నైసర్గికశుభగ్రహములన్నియు నీ మూడు స్థానములలో నిమిడియున్నను, ఈ మూడుస్థానములలో నెక్కడనైన నొక నైసర్గికపాపగ్రహమైన నున్నయెడల నధియోగమునకు భంగము.

3. కేమద్రుమయోగము :—పారాశర్యములో లగ్నాధిపతి నీచయందుండి లగ్నాధిపతి ఏ నవాంశమందుండునో యందు షష్టాష్టమాధిపతు లిద్దరు నున్నయెడల కేమద్రుమయోగముగ జెప్పిరి. కొందరి మతమున రవి, శని, చంద్రులు గలిసి కేంద్రములందుండి రాజ్యాధిపతి వ్యయమందును, వ్యయాధిపతి ధనమందు నున్నయెడల కేమద్రుమయోగము. మరికొందరి మతమున జన్మలగ్నము మొదలు నాలుగు కేంద్రములందును గ్రహములు లేక చంద్రుడే గ్రహముతోను గలియక యున్నచో కేమద్రుమము. మరికొందరి మతమున ధన భాగ్య లాభాధిపతులు వ్యయమందుండిన కేమద్రుమము గాని చంద్రునకు ద్విద్వాదశములందు సూర్య వ్యతిరిక్తగ్రహములలో నెవ్వరును లేనియెడల కేమద్రుమమని వరాహమిహిరుని మతము. జైమిని యీ మతముల నెల్ల నతిక్రమించి వేరగు కేమద్రుమమును నిరూపించెను. జన్మలగ్న, ఆరూఢలగ్న, కారకలగ్నములకు తృతీ

దుష్టస్థానములందు నైసర్గిక పాపగ్రహములు సంఖ్యయందు సమానముగా నుండిన కేమద్రుమయోగమని నిరాకరించెను. ఈ మతము సమంజసముగ తోచుచున్నది. ఈ యోగము దరిద్రయోగము.

4. మాలికాయోగము :—ఏ జాతకమునకైనను, లగ్నము మొదలుకొనియైన, వ్యయము మొదలుకొనియైన సప్తగ్రహములు వరుసరాశులలోనున్న మాలికాయోగము. ఈ యోగము స్వతంత్ర యోగము కాదు. జాతకములో యోగములేనప్పుడీ యోగము స్వతంత్రముగ యోగము చేయదు. కానిజాతకములో యోగమున్నపుడు ఈయోగము దానిని ప్రబలముచేయును. లగ్నముతో కలియక గ్రహములు వరుసగా నున్నను, మాలికాయోగము చెప్పకూడదు.

5. మాలాయోగము :—ఈ యోగము పరాశరులచే ప్రత్యేకము చెప్పబడినది. ఇందు మతాంతరము లనేకము లున్నను వరాహమిహిరుని మతము సమంజసమైనదగుట నిందుదాహరించుచున్నాను. నాలుగు కేంద్రములందు శుభులుండిన మాలాయోగము. ఇందు శుభులనగ నాధిపత్యశుభులని కొందరును, నైసర్గికశుభులని కొందరు నూహించుచున్నారు. అనుభవమునుబట్టిచూచిన నైసర్గిక శుభులును, నాధిపత్యశుభులును కూడనని తోచుచున్నది. మాలాయోగమున బుట్టినవారు మంచి యాయుర్దాయము గలవారును, భోగవంతులును, కీర్తివంతులు నగుదురు.

6. కేసరీయోగము :—చంద్రునకు కేంద్రమునందు బృహస్పతి యున్న గజకేసరీయోగ మందురు. కొందరు గురుశుక్రులు సమసప్తమములలో నుండిన గజకేసరి యందురు. కొందరు గురుశుక్రులు సమసప్తమములలో నుండిన గజకేసరి యందురు. ఇందు మొదటిదే సమంజసము. ఈ యోగమున బుట్టినవారు ఆయుర్దాయవంతులు నగుదురు. ఇదియును స్వతంత్రయోగము కానేరదు.

7. చంద్రమంగళయోగము :— ఈ యోగమునకు చంద్రకుజుల సమాగమము ప్రధానము. ఈ రెండు గ్రహములు మేష వృశ్చిక వృషభ [illegible] కలిసిన ఈ యోగము కలుగును. [illegible] రాసులలో [illegible] ముఖ్యమైనవి [illegible] కలిసిన ఈయోగ [illegible]. ఈ యోగ [illegible] యోగమునకు [illegible] అనుభవమునుబట్టి చూచిన చంద్రుడు పూర్ణచంద్రుడైనప్పుడు కేంద్రాధిపత్యదోషమును, కుజునకు కోణాధిపత్యదోషమును బట్టక అష్టమముండెగాక పైనిజెప్పిన రాసులయందు దెప్పుడు కలిసినను ఈయోగము పట్టునని తోచుచున్నది. ఈ యోగము స్వతంత్ర యోగము. ఈ యోగమున బుట్టినవారు మంచి ఐశ్వర్యవంతులును, కీర్తిమంతులును, సాహసము కలవారు నగుదురు.

8. శనిచంద్రయోగము :—శనిచంద్రులు కేంద్రకోణాధిపతులై పాపరాసులగు మేష, సింహ, వృశ్చిక మకర కుంభములు కేంద్రములై యుండునప్పుడు ఈయోగము.

కొందరు కర్కాటక తులలుగూడ నిందు జేర్చినారు. ఇదియు నొప్పినదే యగును గాని యనుభవమునుబట్టి చూచిన సప్తమ లాభాధిపత్యము శని చంద్రులకు నీ రాసులలో సమాగమము మంచిదని కనబడుచున్నది. రాజవంశములో బుట్టినవారికి సింహాసనాధిపత్యము కలుగుటకు శనికి రాజ్యాధిపత్యమును ఔదార్యాది గుణములు కలుగుటకు, శని యుచ్చస్థుడగుటయు, మేషలగ్నము నకు కేంద్రమగు తులయందు కలిసినప్పుడు కలుగును. అప్పుడు శనికి లాభాధిపత్యము దోషముగా నెంచనక్కరలేదు ఇది రాజ వంశమువారికే; ఇతరులకు శని చంద్రు లీ విధముగ కలిసినయెడల శనిదశలో గొంత యువయోగము కలుగును.

కారణమేమన, చంద్రునకు కేంద్రాధిపత్య దోషమును, శనికి

లాభాధిపత్యదోషమును బట్టును. ఇట్లేగాక నైసర్గిక పాపియగు శనికి గోచ్రస్థితియును, షష్ఠ్యంశమునుగూడ చెడుగా బరిణమించును. శని చంద్రయోగమున బుట్టినవారికి నీ శనిచంద్రుల దశలలో మంచి రాజయోగమును, భాగ్యనయు వాహనయోగము వ్యవహారనైపుణ్యమును గలుగును.

9. శ్రీమంతయోగములు :—పరాశరీయములో నూరు యోగములు చెప్పిరి. ఇవి ప్రత్యేకముగా రాజయోగములు కావు. వీనిని బరీక్షించి చూచిన కారకత్వ, ఆధిపత్యములకు ప్రాముఖ్యత యిచ్చినట్టు కానరాదు. కొన్నిగ్రహములను కొన్ని భావాధిపతులనుబట్టి యా భావములకు సరిపడిన యోగములను నిరూపించిరి గాని వీరి కితరగ్రహముల సంబంధమువలన నెట్టిమార్పులు గలుగునో యవి తీసికొనక కొన్నిగ్రహములను మాత్రమే లెక్కలోనికి దీసికొని యా యా యోగములు వ్రాసినారు. అందువలన నీ యోగములు జాతకములలో బట్టినను నా యోగములకు జెప్పిన ఫలితములు మాత్రము జరుగుటలేదు. ఇటులే వరాహమిహిరాదులును కొన్ని యోగములు జెప్పిరి. అవి యేవనగా,

1. ఏ జాతకమునందైన పైనిజెప్పిన రీతిగా కారకసంజ్ఞగల గ్రహములు గలుగుట.

2. రవికి ద్వితీయరాశి వేసిరాశియని పేరు. ఈ రాశియందు నైసర్గిక శుభు లుండుట.

3. చంద్రునకు కష్టమమందు రవియుండుట లేక సూర్య చంద్రులకు షష్ఠాష్టమ మగుట.

4. చంద్రునకు ద్విద్వాదశమములందుగాని యొకదానియందుగాని రవ్యేతరగ్రహము లుండుట.

5. కేంద్రములు గ్రహశూన్యములుగా నుండకపోవుటయు (ఒక కేంద్రమందైన).

6. దశమకేంద్రమందు నైసర్గికపాపులగు రవి, కుజ, శను లుండకపోవుట మొదలగు కొన్ని ప్రత్యేకయోగములను, ఇవిగాక పదునెనిమిదివందలు (1800) నాభసయోగములను, కొన్ని చాంద్ర యోగములను జెప్పిరి. వీని ఫలితములు ప్రస్తుత కాలములో వారు చెప్పినంతమట్టుకు బట్టక పోవునట్టి స్థితి యున్నదని తెలుపుదును.

జైమినిమహర్షి సూ॥ 'లాభపదే కేంద్రత్రికోణే వా శ్రీమంతః' యనియును, 'వ్యయేసగ్రహే గ్రహదృష్టే వా శ్రీమంతః' యని యును ఈ మొదలగు కొన్ని శ్రీమంతయోగములు జెప్పెను. వీనికి నర్థములు, 1. జన్మలగ్నమునకు ఆరూఢలగ్నము, కేంద్రముగాని, కోణముగాని యైనయెడల శ్రీమంతుడగును. 2. ఆరూఢలగ్నమున కేకాదశమునందు గ్రహమున్నను జూచినను శ్రీమంతుడగునని యర్థము. పైని పేర్కొనిన పరాశర్యునియొక్కయు, వరాహమిహి రాదులయొక్కయు, యోగములన్నియు, జైమినీ మహర్షియొక్క శ్రీమంత యోగములవంటివే. వారు గొప్పయోగములుగ జెప్పినను ప్రస్తుతకాలములో జైమిని శ్రీమంతయోగములకంటె గొప్పవికావు.

విపరీత రాజయోగము

షష్ఠాష్టమ వ్యయాధిపతులు ముగ్గురును గలిసిన యోగము పట్టునని ఋషులందరును జెప్పిరి గాని కాళిదాసులుమాత్రము ఇంత మాత్రమున విపరీతరాజయోగము పట్టదనియు, వీరు షష్ఠాష్టమ వ్యయములలో నెక్కడనైనను గలిసిగాని, విడిగాగాని యుండిన యెడల బట్టుననియును జెప్పెను. ఈయభిప్రాయమే సరిపోవుచున్నది. గురుబుధశుక్రులకు షష్ఠాష్టమ వ్యయాధిపత్యములు గలిగినప్పుడు గురుడు షష్ఠమమునందు, బుధు డష్టమమందును, శుక్రుదు వ్యయ

మానము నుండిన యీ యోగము ప్రబలయోగమగును. గాని మకరలగ్నమునకు నీ యోగము అష్టమునందు పట్టినప్పుడు చాలవరకు యోగభంగము జరుగుచున్నది. అష్టస్థానమందు శుక్ర కేతు సమ్మేళనము యీ యోగమునకు భంగము. ఇది అనుభవములో చాలా జాతకములు పరిశీలించినతరువాత వ్రాయబడినది.

బాధక, వేధక, బంధక, ప్రతిబంధక యోగములు.

ఏ భావమునకైనను, ద్వితీయమునందున్న గ్రహము బాధకగ్రహ మనబడును. తృతీయమునందున్న గ్రహము వేధకగ్రహ మనబడును. చతుర్థమందున్న గ్రహము బంధకగ్రహ మనబడును. అష్టమమందున్న గ్రహము ప్రతిబంధకగ్రహ మనబడును. ఏ భావమునకైనను ద్వితీయ, తృతీయమునందున్న బాధక, వేధక గ్రహములు నైసర్గిక శుభులైనయెడల గొంతవరకు నాభావమునందు శుభము నిత్తురు, నైసర్గిక పాపులైనయెడల శుభము నివ్వరు. నైసర్గిక పాపులకు స్వక్షేత్రమైనయెడల కేవలము పాపత్వము చెప్పగూడదు. ఈ యభిప్రాయము జైమినీమహర్షి గూడ "శుభార్గళాద్ధ్యాతుః" అనగా నే భావమునకైనను ద్వితీయాదశమములయందు నైసర్గికశుభులున్న యెడల నా భావమునకు శుభమని చెప్పినాడు. ఈ యభిప్రాయము ననుభవమునకును గూడ సరిపోవుచున్నది. చదుర్థమందున్నగ్రహము బంధకగ్రహముగ జైమినీమహర్షి కూడ వప్పుకొనయున్నాడు. ఈ గ్రహము నైసర్గికశుభుడైనయెడల శుభుడుగాను, నైసర్గిక పాపుడైనయెడల పాపిగాను జెప్పినాడు. చతుర్థమందున్న గ్రహమును బట్టి వ్యవహారాది చిక్కులు కలుగును. జైమినీమహర్షి చదుర్థ సప్తమములందున్న నైసర్గిక పాపులనుబట్టి కారాగృహవాసము, రాజదండన మొదలగుకష్టములు నిర్ణయించినాడు. అష్టమమందున్న గ్రహము నాభావసంబంధమైన యోగమునకు నాటంకము కలు

కారకలగ్నమగును. ఒకప్పుడు జాతకములో రెండు గ్రహములు భాగాధిక గ్రహములై యున్నయెడల వానిలో ముందు ఏ గ్రహము ఆ పాదమునుండి పోవునో వానిని భాగాధిక గ్రహముగా తీసి కొనవలెను. అప్పుడుకూడ ఆ రెండు గ్రహములు ఒకే కాలమున ముందుకు పోవుచో శీఘ్రగ్రహము భాగాధిక గ్రహము.

ఆరూఢ చక్రము

సూ। యావదీశాశ్రయంపద మృక్షాణాం।


భావాధిపతి యాభావమునకెన్నవయింట నుండునో యక్కడ నుండి యన్నవయిల్లు, ఆ భావపద మగును. జైమినిమహర్షి తొమ్మిది భావములను దీసికొని వాని ననుసరించి తొమ్మిది పదముల నేర్పరచెను. అవి యేవియనగా :—

జన్మ లగ్నమునుబట్టి ఆరూఢలగ్నమును (ఆరూఢపదమును) ధనస్థానమునుబట్టి అనగా లగ్నాత్తు ద్వితీయమునుబట్టి కోశపదమును, తృతీయమునుబట్టి భ్రాతృపదమును, చతుర్థమునుబట్టి మాతృపదమును, పంచమస్థానమునుబట్టి మంత్రపదమును, సప్తమమును బట్టి దారపదమును, నవమమునుబట్టి భాగ్యపదమును, దశమమును బట్టి రాజ్యపదమును, పన్నెండవ యింటినిబట్టి యుపపదమును గనిపెట్టిరి. షష్ఠాష్టమలాభాధిపతులు యోగకారకులు కానేరు మతము జైమినీమహర్షి గూడ నంగీకరించినట్లు, ఈ మూడుభావములకు బదముల నేర్పరచకుండుటచే విశదమగుచున్నది. విశేషమేమన లగ్నాధిపతి లగ్నమందే యున్నపుడు "స్వస్థేదారాః" అనెడు సూత్రమునుబట్టి చతుర్థము, ఆరూఢలగ్నమగును. అటులనే లగ్నాధిపతి లగ్నమునకు సప్తమమందున్నపుడు "సుతస్థేజన్మ" అను సూత్రమునుబట్టి దశమ మారూఢలగ్నమగును.

లగ్నాధిపతి లగ్నసప్తమములలో నెక్కడనున్నను "యావదీశా


“(శయ-పద మృక్షాణాం” అనెడు సూత్రమును బట్టియే జన్మ లగ్నము ఆరూఢలగ్నమగును. కాని యీ రెండు సూత్రములు ప్రత్యేకముగ వ్రాయ నవసరము లేదు. ఈ విషయములో నీలకంఠీ యాది వ్యాఖ్యాతల యభిప్రాయమున నేదో ఒక విధముగా జన్మ లగ్నమును సమర్థించుకొనుట సమంజసము కాదు.

జన్మలగ్నమారూఢలగ్నముగ జేయుట జైమినిమహర్షి మతము కాదని స్పష్టము.



ఆనంద సం॥ ఆషాఢ శు॥ 3 శనివార 32-46 ఆశ్లేష 31-39 దినప్రమాణం 32-42. పూర్వదినె వ్యవ్యమి 32-47.

పుష్యమి	౪	శుక్రః	గు	9
ఆర్ద్ర	౨	రవిః	చం	8
మఖ	3	కుజః	శు	5
పుష్య	౧	బుధః	కే	5
మృగశిర	3	శనిః	ర	4
పుబ్బ	౧	కేతుః	కు	3
ధనిష్ట	౨	గురుః	బు	2
శతభిష	3	రాహు	శ	1



గురున కంశరీతంబె నెక్కువభాగములు భుక్తమైనవి. ఆగురుడు అంశచక్రములో కన్యయందున్నాడు, గనుక కన్యారాశి కారకాంశలగ్నమగును.

హోరాలగ్నము

జాతకుని జన్మదినమున దినప్రమాణము ఘటికాదులుగా జూచుకొని దాని ప్రమాణమును జన్మకాల భాగములు చేయవలెను. అప్పుడు రాశియొక్కటికి రెండుఘడియలు. ఘడియలు వచ్చినచో కల్పవలెను. ఈ లెక్క ప్రకారము జనన కాల ఘడియలవరకు లెక్కించగా నెన్ని రాసులగునో తెలియును. అప్పుడు జన్మలగ్నము మొదలుకొని యన్ని రాసులు లెక్కించవలెను. అదియే హోరాలగ్నమగును. ఇందులకే శాస్త్రప్రమాణముగూడ గట్టవలెను.

విశేషము, జన్మలగ్నము బేసియైనచో సుక్రమైపుగాను. సరి రాశియైనయెడల విషమమైపుగాను లెక్కించవలెను.

ఉదా॥ జనన కాలము సూర్యోదయాది 3-30 దినప్రమాణం 32-42 రాశి ౧ కి 2-43.

3-30 జనన కాల ఘడియలుగనుక రెండవరాశి యగును. కర్కాటకము, జన్మలగ్నము. అది సరిరాశియైనది. గనుక విషమమైపుగా లెక్కించవలెను. అప్పుడు మిథునం హోరాలగ్నమగును.

వెనుకటి చక్రము పంచాంగము జూడుడు..

హోరాలగ్నమునుబట్టికూడ గొన్ని రాజయోగములు చెప్పెదరు.,

ఘటికాలగ్నము. ఇది యాయుర్దాయభాగమున వివరింపబడును.

జైమినిశాస్త్రమునందు శుభులనగా నైసర్గిక శుభులు.

పాపులనగా నైసర్గిక పాపులని యర్థము.

జైమినిసూత్రముల అక్షరసంజ్ఞ ఆ ప్రకారము చూచుకొనవలెను. :

సూ॥ సర్వత్రసవర్ణాభావా రాశయశ్చ. అను సూత్రమునుబట్టి యీ శాస్త్రమునందంతట రాసులను అక్షరసంజ్ఞలచే దెలుపుచున్నాడు.

క ట ప యాది

క మొదలు ఝ వరకు 9 అక్షరములు.

ట ,, ధ ,, 9 ,,

ప ,, మ ,, 5 ,,

య ,, క్ష ,, 9 ,,

ఇది అర్థము చేయుటలో అంకసూత్రము అనగా, కడనుండి మొదలు జూడవలెను. ఉదా: సింహ, శబ్దమునకు అర్థము స=7 హ=8 గనుక వెనుకపైపుగా జూచిన 87 అగును. దీనిని 12 భాగములు చేయగా 3 మిగులును. అందుచేత సింహ, అనగా తృతీయ మర్థమగును. గ్రహముల పీడ్ల వచ్చినప్పుడు అతురసంజ్ఞ చూడకూడదు. ఇందుకు సూ: "న గ్రహాః" అని ఈ మహర్షి చెప్పినాడు.

సూ: 1. అభిపశ్యంతిఋక్షాణి॥

2. పార్శ్వభేచ॥

3. తన్నిష్ఠాశ్చతద్వత్॥

రాసులు 3 భాగములు చేయబడును.

చర,	స్థిర	ద్విస్వభావములు.	
మేష,	వృషభ,	మిథున	మొదటివర్గము I Group.
కర్కటక, సింహ,		కన్య	రెండవవర్గము II Group.
తుల,	వృశ్చికము, ధనస్సు		మూడవవర్గము III Group.
మకరము,కుంభము,	మీనము		నాలుగవవర్గము IV Group.

చర రాశియందున్న గ్రహము స్థిర రాశియందున్న గ్రహమును, స్థిర రాశియందున్నది చర రాశియందున్న దానిని ద్విస్వభావ రాశియందున్నది ద్విస్వభావ రాశియందున్న దానిని జూచును. ఒకేవర్గములోన చరస్థిర రాసులయందలి గ్రహములు చూచుకొనవు. అనగా మేష

మునుచున్న గ్రహము వృషభములోని గ్రహమునకు, వృషభములో నిది మేషములోనివానిని చూచెను. ఇట్లే కర్కాటక, సింహములు తులావృశ్చికములు, మకర కుంభములు సమసప్తములు ఐనవి.

4. సూ : దారభాగ్యశూలస్థార్గళానిధ్యాతుః.

82 — 28. కటపయాది వర్గాక్షరసంఖ్యలచే దార 4 భాగ్య అనగా 2, శూల అనగా 11.

కారకాంశలగ్నమున కున్న ద్వితీయ, చతుర్థ, ఏకాదశస్థానము లందున్న శుభగ్రహములు ధనలాభమును కలిగించును. ఇది జన్మలగ్నమునుబట్టికూడ జరుగును. ఈ శుభగ్రహములు సమానముగ నున్నయెడల నత్యంత ధనయోగ మిచ్చెదరు. లగ్నాత్తు పంచమాధిపతికికూడ నటులె చూచుకొనవలెను. అనగా 2, 4, 11 స్థానముల నాలోచించవలెను. ఈ యోగము మీనము జన్మలగ్నమైనపుడు, ద్వితీయ చతుర్థ ఏకాదశములందున్న గ్రహముల దశల పర్యంతమైన రాజయోగము చేయుదురు. శుభగ్రహములైన చంద్ర, బుధ, గురు, శుక్రులలో గురుబుధులు చతుర్థమునకంటె ద్వితీయలాభములలో నుండునపుడు అధికయోగ మిచ్చెదరు. ఇందుకు కారణము, కేంద్రాధిపత్యము పట్టిన గురు బుధులు, కేంద్రకోణములందున్నయెడల అవయోగ మిచ్చెదరు గనుక ఈ మూడు స్థానములలో చతుర్థము కేంద్రము గనుక నీ గురు బుధులా స్థానమందున్నచో నంతయోగించరు. ఈ 2, 4, 11 స్థానములలో శుభగ్రహములు సమానముగ నుండక చతుర్థమునందు మాత్రము గురుడుగాని, బుధుడుగాని, గురుబుధులు కలిసిగాని యుండిన వారి దశలలో నెవరిదశ వచ్చినను యోగమునియ్యరు సరిగదా గురుబుధుల దశాంతర్దశలలో చిక్కులి యవయోగము చేయుదురు. అట్లే యీ మీనలగ్నమునకు జైమిని చెప్పిన 2, 4,

11 స్థానములందు శుభగ్రహములు సముముగానుండి శుక్రుడు చతుర్థకేంద్రమం దున్నచో వానిదశలో గాని యంతర్దశలలో గాని జాతకునకు మిక్కిలి యత్యంత ధనయోగము చేయును. శుక్రుడు తృతీయాష్టమాధిపతియైనను, ద్వాదశాధిపతిగూడ జెప్పవలెను. ఈ యోగము ఏకాదశమున శుభగ్రహముగాని పాపగ్రహముగాని యుండకపోయినను, ద్వితీయ చతుర్థములలో శుభగ్రహములు సమానసంఖ్యగా నున్నయెడల నీ ధనయోగము గలుగును.

5. సూ : కామస్థానే షష్ఠాయనాః పాపానామ్

3, 6, స్థానములందున్న పాపులు యోగమిచ్చెదరు. ఈ యోగమునకు గ్రహములు సమానముగా నుండవలెను. 4, 5 సూత్రములందు చెప్పిన గలిపి యొకటేయోగము. రాజయోగము పట్టినపుడు నీ రెండును బట్టినది తెలిసి చూడవలెను. ఈ రెంటను బట్టినేని సంస్థానాధిపతియగుటగాని ప్రబలమైన రాజయోగము కలుగుటగాని నిశ్చయము. ఈ రెంటిలో గొన్నిమాత్రమే పట్టిన యెడల నందు జెప్పిన గ్రహముల దశలు వచ్చినపుడు రాజయోగ మిచ్చెదరు.

6. సూ : రిప్ఫనీచ కామస్థా విరోధినః

2, 4, 11 స్థానములందున్న శుభగ్రహములకు క్రమముగ 12, 10, 8 స్థానములందున్న గ్రహములు విరోధిములగును. అనగా ప్రతిబంధకగ్రహములు ద్వితీయమందున్న శుభగ్రహమునకు వ్యయమందే గ్రహమున్నను యోగభంగము చేయును చతుర్థమందున్న శుభగ్రహమునకు దశమందున్న గ్రహములే. మరియు నేకాదశమందున్న శుభగ్రహమునకు దృతీయమందున్న గ్రహములే, గాని పైనిజెప్పిన సూత్రములో దృతీయమందున్న పాపగ్రహము యోగము నిచ్చునని యున్నది. ఇప్పుడు తృతీయమందున్న

గ్రహమే కాదశమునందున్న గ్రహమునకు ప్రతిబంధకముగా నున్నను తృతీయమునందున్నది తక్కువ భాగములు భుక్తియై యుండగా దక్కువబలము గలదై యుండిన లాభమందున్న గ్రహమునకు ప్రతిబంధకము చేయజాలదు. మరియు రాహువు యోగమునే జేయును గనుక మూడు చెప్పిన సూత్రమునకు వైరుధ్యము లేదు.

7. సూ : నన్యూనాభిబలాక్స్వ।

ఆరవసూత్రమున జెప్పినప్రకారము 3, 4, 11 స్థానములందున్న శుభగ్రహములకు 12, 10, 8 స్థానములందలి గ్రహములు వారికంటె బలహీనములైనయెడల రాజయోగమునకు భంగము గలుగదు. వారికంటె బలవంతులైనను, సమానులైనను, సంస్థానాధిపత్యము, మున్నగు గొప్పరాజయోగములకు భంగము చేయుదురుగాని యశుభమునీయరు.

8. సూ : ప్రాగ్వత్త్రికోణే।

పంచమమందున్న శుభులు బలహీనులైనను యోగము నిచ్చెదరు. వీరికి కేంద్రాధిపత్యదోషమున్నను యోగము నిచ్చెదరు. వీరికి చంద్రసంబంధము మరింత మంచిది. స్థానలగ్నమునకుమాత్రము కాదు.

9. సూ : విపరీతం కేతోః।

కేతువితర పాపులవలెగాక నవమమందున్నను యోగించును. కొందరిమతమున పంచమమునను యోగించును గాని కేతువునకు శుక్రసంబంధము గూడదు.

10. సూ : తస్యానుసరణాదమాత్యః।

ఈ సూత్రమునననుసరించి రవిమొదలు సప్తగ్రహములు, రాహుకేతువులలో నొక్కరును, మొత్తము ఎనిమిదిగ్రహము లేవో రా

సులలో నున్నవో యా రాసులలో వారి కెన్నిభాగములు భుక్తియైనవో జూచికొని యందులో నెక్కువభాగములు భుక్తియైన గ్రహము మొదలు క్రమముగ తక్కువభాగములు భుక్తియైనగ్రహమువరకు వరుస నేర్పరచుకొనవలెను. అందులో ప్రథమగ్రహము, లగ్నకారకగ్రహమనియు, లేక ధనాది కారకుడనియు జెప్పవలెను. వీనినిబట్టి లగ్నాధిపతికివలెనే ఫలములను జూచుకొనవలెను.

రెండవదిగా భాగలు భుక్తియైనగ్రహము అమాత్యకారకగ్రహముగను, వీనినిబట్టి బుద్ధియు, ఆలోచనశక్తి మొదలగునవి చూచికొనవలెను.

11. సూ : తస్యభ్రాతా॥ 12. సూ : తస్యమాతా॥

13. సూ : తస్యపుత్రః॥ 14. సూ : తస్యజ్ఞాతిః॥

15. సూ : తస్యదారాశ్చ॥

ఇట్లే 11 వ సూత్రప్రకారము మూడవదిగా భాగలు భుక్తియైన గ్రహము భ్రాతృకారకుడగును. నాల్గవది మాతృకారకుడును, అయిదవది పుత్రకారకుడును, ఆఱవది జ్ఞాతికారకుడును, ఏడవది కళత్రకారకుడును అగును.

ఈ సూత్రములనుబట్టిచూడగా జైమిని మహర్షికూడ కారకులను ఎట్లు నిర్ణయముచేయవలెనో యాసంగతి పారాశర్య మతము ననుసరించుచు, భాగలనుబట్టికూడ పై చెప్పినరీతి కారకత్వము నిర్ణయించెను. ఈ రెండు మతములకు ముఖ్యభేదము రవ్యాది సప్తగ్రహములు పారాశర్యమతమున నెప్పుడును కారకత్వమొక్కటే. ఉ:- సూర్యుడు పితృకారకుడు, చంద్రుడు మాతృకారకుడు, కుజుడు భ్రాతృకారకుడు, మొదలుగా పారాశర్యునిమతము. జైమినిమతమున అట్లు గ్రహాలకు కారకత్వము స్థాపింపబడియుండియు, వారున్న రాసులలో వారున్న భాగమునుబట్టి క్రిందచెప్పినరీతిని కారకత్వముకూడ నిరూపింపబడెను.

వరుస	భుక్తమైన భాగలు	రాశి	గ్రహ	కారకము
1	28 భాగలు	మకరం	శని	తను
2	24 భాగలు	సింహం	బుధ	అమాత్య
3	20 భాగలు	కుంభం	గు	భ్రాతృ
4	16 భాగలు	మేషం	ర	మాతృ
5	14 భాగలు	కర్కాట	శు	పుత్ర
6	10 భాగలు	మిథు	కు	జ్ఞాతి
7	8 భాగలు	ధనస్సు	చం	దార
8	5 భాగలు	మీనం	రా	ఆయుష్కా

ఈ పైన ఉదహరించిన పటమునుబట్టి గ్రహములు తామున్న రాశిలో తమకు భుక్తమైన భాగాధిక్యతనుబట్టి కారకత్వము జైమినిమతము ప్రకారము సిద్ధించునని తెలియును. కాని జైమినిపరాశర్యుని భావనిరూపణ యొప్పుకొనుచు వానికి బలకరముగ భాగాధిక కారకత్వమిచ్చెను. ఉదాహరణ :— పై ఉదహరించిన పటములో గురునకుపారాశర్యములోని పుత్రకారకత్వమును, జైమిని ప్రకారము భ్రాతృకారకత్వము కలిగినది.

16. సూ : మాత్రాసహపుత్రమేకేసమామనంతి॥

పైని ఉదహరించిన 1 వ సూత్రప్రకారము నాలుగవదిగా భాగలు భుక్తమైన మాతృకారకత్వము గ్రహమునుబట్టి పుత్రకారకత్వముకూడ చూచుకొనవచ్చునని ఈ సూత్రము చెప్పుచున్నది.

17. సూ : "భగిన్యారత శ్యాలః"

కుజునిబట్టి సోదరీవిషయమును, భార్య సోదరులవిషయమును జూచుకొనవలెను.

18. సూ : "కనీయాజననీచేతి"

ఈ కుజునిబట్టియే కనిష్ఠసోదరుని గన, కనిష్ఠభ్రాతృవర్గమును జూడ వలయును. (ఈ సూత్రము మూలతాళపత్ర గ్రంథమున ప్రత్యేకముగ వ్రాయబడియున్నది. కొన్నిచోట్ల పైసూత్రములో కలిసియున్నది.)

19. సూ : "మాతులాదయో బాంధవా మాతృసజాతీయా ఇత్యేకే"

మేనమామ మొదలగు తల్లితరపు బంధువులను బుధునిబట్టి నిర్ణయించవలెను.

20. సూ : "పితామహా పతిపుత్రా విశిగురుముఖా దేవ జానీయాత్"

తండ్రి, తండ్రితండ్రి, ప్రభువుకుమారులు వీరినిగురించి గురునిబట్టి నిర్ణయించవలెను.

21. సూ : "పత్నీపితరౌ గురూ (శ్వశురౌ) మాతామహౌ ఇత్యంతేవాసినః"

భార్య, అత్తగారు, మామగారు, గురువు, మాతామహులు, శిష్యవర్గము, వీరివిషయము శుక్రునివలన నిర్ణయించవలెను.

22. సూ : "మందో జ్యాయాన్ గ్రహేషు"

శనినిబట్టి జ్యేష్ఠభ్రాతృని తెలిసికొనవలెను.

ఇచ్చట శని, గ్రహములలోకెల్ల బలహీనుడని కొందరి యభిమతము. ఈ సూత్రమునకు ఈ యభిప్రాయము సమంజసముగాదు.

23. సూ : "ప్రాచీవృత్తిర్విషమభేషు"

24. సూ : "పరావృత్త్యేతరేషు"

బేసి (ఓజ) రాసులు క్రమముగాను, సరి (యుగ్మ) రాసులు వెనుకనుండియు, లెక్కించవలెను. ఈ లెక్క మేషము మొదలు చూచుకొనవలెను.

౧. బేసిరాసులు.		౨. సరిరాసులు.	
మేష	తుల	వృషభ	వృశ్చిక
మిథున	ధనస్సు	కర్కాటక	మకర
సింహ	కుంభము	కన్య	మీన

25. సూ : "తద్వత్"

కొందఱియభిప్రాయము బేసిరాసులకు, సరిరాసులకును ఒకే క్రమముగానే చూచుకొనవలెనని చెప్పుదురు.

కారకాంశలగ్నరాశి మేషాదిరాసులలో నేదియగునో, దానిని బట్టి యిక ముందు ఫలితము చెప్పఁబడును.

26. సూ : "పంచమూషికమార్జాలాః"

అనగా కారకాంశ రాసి మేషమైన యెడల ఎలుకలు, పిల్లులు మొదలగు జంతువులవలన భయము కలుగును.

ఈ యభిప్రాయము జాతక రాజీయములోను, జాతకశాస్త్రప్రదీపికలోను చెప్పినారు.

శ్లో॥ మార్జాల మూషికాదిభ్యోభయం మేషాంశసంస్థితే.

27. సూ : "తత్రచతుష్పాదః"

ఈ కారకాంశ రాశి వృషభమైన యెడల గుఱ్ఱములు, ఏనుఁగులు మొదలగు చతుష్పాద జంతువులవలన భయము కలుగును.

శ్లో. కారకావృషభాంశేతు చతుష్పాదభయం భవేత్.

28. సూ : మృత్యోః కండూః స్థౌల్యం చ.

కారకాంశ రాసి మిథునమైన యెడల స్థూలశరీరము కలవాఁడును చర్మవ్యాధులవలన మృతిపొందువాఁడును అగును.

శ్లో. కారకే మిథునాంశే కండూస్థౌల్యాగ్ని మృత్యుర్భవేత్.

28. సూ : "దూరే జలకుష్ఠాదిః"

కారకాంశ రాశి కర్కాటకమైనయెడల జలగండమువలనగాని, కుష్ఠురోగమువలనగాని, జాతకునకు భయము,

శ్లో. కర్కాటకాంశగ తేనచాత్ కుష్ఠాదిభ్యోభయంభవేత్.

30. సూ: "కోషాశ్వాపదాః"

కారకాంశ రాశి సింహమైనయెడల సింహ శార్దూలాదులవలన భయము.

శ్లో. సింహాంశే శునకాద్భీతాం ఆత్మకారక సంస్థితే.

31. సూ: "మృత్స్నవజ్జారాగ్నికణాశ్చ"

కారకాంశ రాశి కన్యయగునేని మిధునమునకు జెప్పినఫలితమే చెప్పనగును. దీనికి అగ్నిభయముకూడ గలుగును.

32. సూ: "లాభే వాణిజ్యః"

కారకాంశరాసి తుల యగునేని లాభము కలుగును.

శ్లో. కన్యాంశేన్లః తులాంశే వాణిజ్యలాభసంస్థితే.

33. సూ: "అత్రజలసరీసృపా స్తన్యహానిశ్చ"

కారకాంశరాశి వృశ్చికమైనయెడల జలగండము, సర్పాదుల వలన భయము, మాతృస్తన్యము క్షీణించుటవలన ఇతరులపాలు త్రాగుటయు సంభవించును.

శ్లో. కారకే వృశ్చికాంశస్థ భయం జలపరీ సృపాత్
మాతెం స్తన్యంచ నభవేత్........"

34. సూ: సమే వాహానాదుచ్చాచ్ఛ్రమాత్పతనం.

కారకాంశరాసి ధనస్సైనయెడల వాహనాదులవలన నుండి గాని, వృక్షాదులువలనగాని, వాటినుండి పడుటవలనగాని భయము.

35. సూ: జలచరఖేచర కేటకండు గుప్తగ్రంథయశ్చరిఃఫే.

కారకాంశరాసి మకరమైనయెడల మొసళ్ళు మొదలలైన జల చరములవలనను, వ్యాఘ్రములు మొదలగు భూచరములవలనను,

గద్దలు మొదలగు పక్షిజాతులవలనను భయము కలుగును. కంతేలు మొదలగు క్షుద్రజాతులు వానివలనను భయము సంభవించును.

శ్లో. వాహనాద్యుచ్చ [illegible] శుభసంజ్ఞకే
కారకే [illegible]
[illegible]

కారకాంశ రాశికి చతుర్థము మొదల తటాకారామాదులను నిర్మించువాడు ధర్మమందు ఆసక్తిగలవాడును అగును. ఈ తటాకాదుల వలన భయము కలుగును,

శ్లో. కుంభాంశే కారకేపు తటాకాదికతో భవేత్.

37. సూ : "ఉచ్చే ధర్మనిత్యతా కైవల్యంచ"

కారకాంశ మీనమైనయెడల సదా ధర్మపరత్వము మోక్ష ప్రాప్తియు కలుగును.

శ్లో. ధర్మశాలీ మోక్షశాలీ మీనాంశే కారకేస్థితః
కారకేణాంశ రాశిస్థగ్రహస్థితిఫలం శృణు.

రవ్యాదిగ్రహములకు కారకాంశ లగ్నస్థితఫలములు.

38. సూ : సూర్యేత్రరవౌ రాజకార్యపరః.

కారకాంశరాసియందు సూర్యుడున్నయెడల, రాజకీయోద్యోగి గాని లేక రాజకార్య వ్యవహారములు బాగుగా తెలిసినవాండ్రు గాని యగును.

శ్లో. కారకేణసిహాంశేవ రాసౌ వాసంస్థితౌరవౌ
రాజకార్యపరోజాతో భవేన్నాత్రవిచారణా.

కొందరి యభిప్రాయము కారకాంశలగ్నరాసికి సప్తమమును బట్టికూడ ఈ ఫలమునే చెప్పవలయునని అందురు.

39. సూ : "ప్రాణ్ణేందు శుక్ర యోర్భోగీ విద్యాజీవీచ.
కారకాంశలగ్నమున ప్రాణ్ణచంద్రుడుగాని, శుక్రుడుగాని వీరిరు వురును కలసిగాని యున్నయెడల భోగియు, విద్యలవలన జీవించు వాడును అగును. ఈయోగము జన్మలగ్నమునకు పంచమ నవము లందుగాని, కారకాంశలగ్నమునకు కేంద్రకోణములందుగాని ఉన్న ప్పుడు చెప్పవలసినదిగా పరాశరాదిఋషులు చెప్పినారు. అనుభవ మునుబట్టి చూడగా రెండును సరిపోవుచున్నవి. కాని కారకాంశ లగ్నమునందుమాత్రమే శుక్రుడున్నయెడల తప్పక రాజకీయో ద్యోగము గలవాడగుచున్నాడు.

40. సూ : "ధాతువాదీ కౌంతాయుధవహ్నిజీవీచ భౌమే"
కారకాంశ రాశియందు కుజుడుండిన యెడల రసవాదము చేయు వాడును అనగా రసాయనవిద్యచేతను, ఆయుధములవలన, అగ్ని సంబంధమయిన పనులు చేయుటవలనను, జీవించువాడగును.

41. సూ : వణిజస్తంతు వాయశ్శిల్పినో వ్యవహారవిదశ్చ సౌమ్యే.
కారకాంశ రాశియందు బుధుడుండిన యెడల వాణిజ్యమునందా సక్తికలవాడుగాని, వాణిజ్యసంబంధమగు నుద్యోగముగలవాడు గాని అగును. చిత్రలేఖనమునందును వ్యవహార జ్ఞానముకలవాడై వీనివలన జీవించువాడు కూడ నగును.

42. సూ : "కర్మజ్ఞాననిష్ఠావేదవిదశ్చజీవే"
కారకాంశ రాశియందు గురుడుండిన యెడల శ్రౌతస్మార్తాదికర్మ లయందు పట్టుదల కలవాడును, యోగశాస్త్ర జ్ఞానముకలవాడును అగును.

43. సూ : రాజకీయాః కామినశ్శతేంద్రియశ్చశుక్రే"
కారకాంశ రాశియందు శుక్రుడుండెనేని రాజకీయాధికారము

కలవాఁడును, దీర్ఘాయుర్దాయము కలవాఁడును అగును. కొందరు కామశాస్త్రకౌశల్యము కలవాఁడుకూడ నగునని 'కామీ' అను మాటకు అర్థము చేసినారు. కాని ఇది పొరపాటు అభిప్రాయమువలె తోఁచుచున్నది. ఈ మాటలకు అనుభవమునుబట్టి చూడఁగా అనేకకోర్కెలు గలవాఁడగునని తెలియుచున్నది. శుక్రుఁడు కామమునకు కారకుఁడైనను కారకలగ్నమందున్నప్పుడుమాత్రము దాని కత్వ మారోపించరాదు. రాజకీయోద్యోగమనఁగా ప్రభుత్వోద్యోగము మాత్రమేగాక బోర్డు, మునిసిపలు ఉద్యోగములుకూడ చెప్పుకొనవలయును. ఇచ్చట ఇంద్రియమను మాటకు జీవము అనఁగా ఆయుర్దాయమని అర్థము. 'శత' అనఁగా నూరు అనిమాత్రమే అనుకొనఁగూడదు. అనేకము అని అభిప్రాయముతో ఉపయోగించినట్లు కనుపించుచున్నది.

44. సూ: "ప్రసిద్ధకర్మాజీవశ్శనౌ"

కారకాంశ రాశియందు శని యుండెనేని ప్రసిద్ధమైనటువంటికర్మ చేత జీవించువాఁడగును. "ప్రసిద్ధ కర్మణా జీవేత్ శనినా" అని పాఠాంతరముండుటచేత ప్రసిద్ధమైనట్టివాఁడును (అనఁగా స్వకుల ప్రసిద్ధుఁడును,) మంచికర్మచేత జీవించువాఁడును, స్వశక్తియే జీవనాధారముగాఁ గలవాఁడును అగును. ఈ సూత్రము కారకాంశ లగ్నమునకేగాక జన్మలగ్నమునుబట్టికూడ చూచుకొనవచ్చును. ఈ లగ్నము ధనుర్మకరకుంభతులాలగ్నములకు మరింత ప్రశస్తము

45. సూ: "ధానుష్కాశ్చౌరాశ్చ"

46. సూ: జాంగలికాలోహయంత్రిణశ్చ రాహౌ"

కారకాంశ రాశియందు రాహువున్నయెడల ధనుర్ధరులై యడవులయందుండి దోచుకొని జీవించువారలగుదురని వ్రాసినారు. ఈ యభిప్రాయము అనుభవమునకు సరిగానున్నట్లు కనుపించదు.

కాని వేటయందు దిష్టముకలవారును, కుయుక్తులుకలవారును అగుదురు. లోహాయంత్రములవలనకూడ జీవించువారగుదురు. అనగా ఇత్తడి, రాగి, వెండి, బంగారము మొదలగువాటిని అమ్ముటవలన జీవించువారును అగుదురు. విషవైద్యముచేతకూడ జీవించువారును కావచ్చును.

47. సూ : "గజన్యవహారిణోల్ప్యరాశ్య కేతౌ"

కారకాంశరాశియందు కేతువున్నయెడల ఏనుగులను విక్రయించువారును; చౌర్యవృత్తిగలవారు నగుదు. కాని ఈ యభిప్రాయమంత సమంజసముగాలేదు. అనుభవమునుబట్టి చూడగా వ్యవహారజ్ఞానము కలవాడగునుగాని యు,బూటకములచేగాని, వంచకవృత్తి చేగాని. జీవించువాడగుననియు లేక వంచకవృత్తిచే గలసిన వ్యవహారజ్ఞానము కలవాడగునని యును ఊహించవలెను.

48. సూ : "తత్రమంద సర్పయోః తాంబూలదాయీ"

కారకాంశలగ్నమందు శనిరాహువు లుండినయెడల తాంబూల వీరకాధారమువలన జీవించువారలగుదురని వ్రాసినారు. కాని యనుభవమునుబట్టి చూడగా ఈ శని రాహువులు కలిసినంతమాత్రమున నీచవృత్తిని గలుగజేయుటలేదు. స్వతంత్రజీవనము కలవారగుచున్నారు. కాని పైకి గాంభీర్యము కలవారైనను సమయమునకుమాత్రము కొంత నీచత్వమునుజూపి తన్ను కాపాడుకొను స్వభావము గలవారగుదురు.

49. సూ : చాపే చంద్రే నావికః.

50. సూ : శుక్రదృష్టే విశేషేణ.

కారకాంశరాశి కర్కాటకమై అందు చంద్రు డుండినయెడల నావికావ్యాపారమువలన ధనము సంపాదించును. శుక్రదృష్టికూడ నున్నయెడల ఈ యోగము మరింత యధికముగాను చెప్పవలెను.

పడవల వ్యాపారముగాని నీటిసంబంధముయిన మరి ఏయితర వ్యాపారములుగాని చేయువాడగును.

51. సూ : రవిరాహుభ్యాం సర్పనిధనం

కారకాంశ రాశియందు రవి రాహువులు నున్న యెడల సర్పము వలన చావుగాని హానిగాని కలుగును.

52. సూ : శుభదృష్టే తన్నివృత్తిః.

దీనికి శుభగ్రహవీక్షణము కలిగినగాని, కలియుటగాని యున్న యెడల ఆదోషము నివృత్తియగును. అనగా పాము కరచినను చావు మాత్రము సంభవించదు.

53. సూ : శుభమాత్రసంబంధాజ్జాంగలికః

రవిరాహువులు కారకాంశ రాశియందుండి శుభుల సంబంధము మాత్రమే కలిగినప్పుడు అడవులయందు తిరిగి జీవనము చేయువాడగును. అనుభవమునుబట్టిచూడగా వైద్యముచేతకూడ జీవనము చేయువాడగునని తెలియుచున్నది. జాంగలిక శబ్దమునకు వైద్యమనుటయే సమంజసము. కొందరు అడవులని వ్యాఖ్యానము చేయుచున్నారు.

54. సూ : చంద్రకేతుభ్యాం మిత్యేకే.

కారకాంశ రాసియందు చంద్రకేతువులుండి శుభగ్రహదృష్టి కలిగినప్పుడుకూడ వైద్యోగమే తటస్థించునని కొందరిమతము. కొందరు విషవైద్యముచేత జీవనము చేయువాడగునని చెప్పుదురు. రెండవ యభిప్రాయమే బాగున్నట్లు తోచుచున్నది.

55. సూ : కుజమాత్రదృష్టే గృహదాహకః అగ్నిదో వా.

కారకాంశ రాశిని కుజుడు చూచిన యెడల తన యిల్లు కాలిపోవుటగాని, ఇతరయిండ్లను తగలబెట్టువాడుగాని, యగును. ఒక

ప్పుడు ఇల్లు తగులబడక పోయినను, కూలిపోవుటగాని తటస్థించ వచ్చును.

56. సూ : శుక్రదృష్టే అర్ధదాహః

కారకాంశరాశిని శుక్రుఁడు చూచినయెడల యింటికి పూర్తిగా నష్టముగాక కొంతమాత్రము తగులఁబడును. శుక్రకుజులిద్దరు చూచినను ఈ యోగము చెప్పవచ్చును. పాఠాంతరము "శుక్రదృష్టేర్న దాహః" దీనిప్రకారం శుక్రసంబంధమువలన నై యోగమునకు భంగము.

57. సూ : గురుదృష్టే ఆసన్నగృహాత్.

పాఠాంతరము సూ : గురూదృష్టే స్వాసమీప గృహాద్దాహాత్.
కారకాంశరాశిని కుజునితోఁ బాటు గురువుకూడ చూచుచున్న యెడల సమీపమందున్న యిల్లు తగులఁబడును.

58. సూ : సగుళికే విషదో విషహతో వా.

కారకాంశరాశియందు గుళికుడున్నయెడల ఇతరులను విషముచే చంపువాఁడుగాని, తాను విషముతిని, మరణించుటగాని యగును. గుళిక సాధనము సంజ్ఞాధ్యాయమున చెప్పబడినది.

59. సూ : చంద్రదృష్టౌ చోరాపహృతధనశ్చోరో వా.

కారకాంశరాశియందు గుళికుండుండి చంద్రదృష్టి యున్నయెడల చోరులవలన ధనము పోగొట్టుకొనినవాఁడుగాని తాను చోరుడగుట గాని సంభవించును.

60. సూ : స్వాంశే బుధమాత్రదృష్టే బృహద్బీజః.

కారకాంశరాశిని బుధుడుమాత్రమే చూచినయెడల పెద్ద అండము కలవాడగును. ఈ బుధుఁడు కారకాంశలగ్నమందున్న యెడల నిశ్చయముగా నీయోగము జరుగును. ఒకప్పుడు కారకాంశ లగ్నమందు లేకపోయినను, జూడకపోయినను ఈ గ్రహము పాపై వీని దశాంతర్దశలు వచ్చినప్పు డండవృద్ధియగును.

61. సూ: 'తత్ర కేతౌ పాపదృష్టే కర్ణచ్ఛేదః కర్ణరోగో వా.''

పాఠాంతరము సూ: తత్ర కేతౌ కర్ణచ్ఛేదః, కర్ణరోగో వా.

కారకాంశ రాశియందు కేతువుండి, పాపగ్రహము చూచుచుండిన యెడల కర్ణచ్ఛేదముగాని, చెవులయందు రోగముగాని కలుగును. కేతువుండకపోయినను, కేతుదృష్టియు, పాపగ్రహదృష్టియు నున్న యెడలకూడ చెవుల రోగముండును.

62. సూ: "శుక్రకుజాన్యతరదృష్టే దీక్షితః"

కారకాంశ రాశిలో కేతువుండి, కుజశుక్రులలో నొక్కడుగాని, ఇద్దఱుగాని చూచిన యెడల జాతకుడు కార్యదీక్ష గలవాడగును.

పాఠాంతరము సూ: శుక్రదృష్టే దీక్షితః.

దీనికి వ్యాఖ్యాతలు కారకాంశమున కేతువుండి శుక్రునిచే జూడబడిన యజ్ఞాదిక్రతువులయందు దీక్షకలవాడగునని చెప్పుచున్నారు. ఈ యభిప్రాయముకంటె పై యభిప్రాయమే బాగున్నది.

63. సూ: "బుధశనిదృష్టే నిర్వీర్యః"

కారకాంశ రాశిలో కేతువుండి (లేకపోయినను ఇది చెప్పవచ్చును) బుధశనులు చూచిన యెడల బలహీనుడగును. శరీర దార్ఢ్యము చాల తక్కువకలవాడగును. నపుంసకుడగుననుట అనుభవమునకు వ్యతిరేకము.

64. సూ: బుధశుక్రదృష్టే పౌనః పునికః''

పాఠాంతరము 1 సూ: బుధశుక్రదృష్టే పౌనః పునికో దాసీ
పుత్రో వా.

కారకాంశ రాసిని బుధశుక్రులు చూచిరేని జాతకుడు నత్తిగలవాడగును. కొందరి యభిప్రాయమున కారకాంశ రాసికి ద్వితీయ

మున బుధశుక్రు లుండిన న_క్తివచ్చును. (కారకాంశమున కేతు వుండవలెనన్నమాట లోపము).

65. సూ: శనిమాత్రదృష్టే సన్న్యాసాభాసః.

66. సూ: శనిదృష్టే తపస్వీ ప్రేష్యోవా.

కారకాంశ రాశిని శనియొక్కడు చూచినయెడల సన్న్యాసలక్షణములు కలవాడగును. ఈ యోగము జన్మలగ్నమునుబట్టికూడ జూచుకొనవలయును. జన్మలగ్న కారకాంశలగ్నములందు శని యుండినను ఈ యోగము జెప్పవచ్చును. ఈ యోగము కలిగినయడల జాతకుడు నిరాడంబరుడగును.

కారకాంశమున కేతువుండి శని జూచినయెడల తపశ్శక్తి కలవాడును ఇతరులందు అప్పుడప్పుడు ఆధారపడువాడును అగును. ఇది జన్మలగ్నమునకును గలుగును. (66వ సూత్రమునకు కారకాంశమున కేతు వుండనవసరములేదు. శనియున్నను, చూచినను జెప్పవలెను.

67. సూ: తత్రరవిశుక్రదృష్టే రాజభృత్యః.

కారకాంశరాసిని రవి శుక్రులు చూచినయెడల రాజభృత్యుండగును. అనగా రాజకీయోద్యోగి యగును.

68. సూ: రిష్ఫే (బుధే) బుధదృష్టే వామందవత్.

కారకాంశ రాసికి పదవయింట బుధుడుండినను, చూచినను, కారకాంశలగ్నమున శని యున్నట్టువలెనే స్వశక్తివలన జీవించువాడగును. ఈ యోగము జన్మలగ్నమును బట్టికూడ చూచుకొనవలయును. కారకాంశలగ్నమునకుగాని, జన్మలగ్నమునకుగాని దశమమందు శని యుండినను ఈ యోగము చెప్పవలయును. కాని వరహామిహిరాదులు దశమమందున్న రవి, కుజ, శనులనుబట్టి కూలి మనుష్యులు పుట్టుచున్నారనియును, వారిలో రవి, కుజ, శనులకు

క్రమముగా ఉత్తమ మధ్యమాధమములగు నని మును చెప్పినాడు. కాని ఈ యభిప్రాయము సరిగానున్నట్లు కనిపించదు.

69. సూ : శుభదృష్టే క్షైర్యం.

పాఠాంతరము సూ : శుభదృష్టేస్థైయః. కారకాంశ రాసికిగాని జన్మలగ్నమునకుగాని దశమమందు గురుడుండినయెడల మిక్కిలి ధైర్యవంతుడగును. పాఠాంతర సూత్రముప్రకారము చపలత్వము లేనివాడగును.

70. సూ : రవౌ గురుమాత్రదృష్టే గోపాలః

కారకాంశ రాసికి దశమమందు రవియుండి గురుమాత్రమే చూచినగాని, రవిగురులు కలిసియుండినగాని గురుడుండి రవిచే చూడబడుచుండినగాని పాడికలవాడగును. ఈయోగము లగ్నము నుబట్టికూడ చూచుకొనవలయును.

71. సూ : దారే చన్ద్రశుక్రదృగ్యోగాత్ప్రాసాదః.

కారకాంశ రాశికి చతుర్థమందు శుక్రచంద్రులు కలిసియున్న యెడల భవనములందు నివసించువాడగును. ఈ యోగము కొంత వరకు జన్మలగ్నమునుబట్టికూడ జరుగును. కారకాంశలగ్నమునకు శుక్రచంద్రులలో నొకడుండి రెండవవానిచే చూడబడుచుండిన యెడల కొంతవరకు ఈయోగము కలుగును.

72. సూ : ఉచ్చగ్రహేపి.

కారకాంశ రాసికి చతుర్థమందు ఉచ్చగ్రహము లున్న యెడల ప్రాసాదయోగము కలుగును. ఈ శుక్రచంద్రులకు ఆరోహణము గాని, ఉచ్చగాని మరింత శుభము.

73. సూ : రాహుశనిభ్యాం శిలాగృహమ్.

కారకాంశ రాసికి చతుర్థమందు శని రాహువులున్న యెడల శిలా గృహము కలవాడగును.

74. సూ : కుజకేతుభ్యాం మైష్టికః.

కారకాంశరాసికి చతుర్థమందు కుజకేతువులున్న యెడల జాతకుడు ఇటికెలతో కట్టిన యిల్లుగలవాడగును.

75. సూ : గురుణా దారవం.

76. సూ : తార్ణం రవిణా.

కారకాంశరాసికి చతుర్థమందు గురుడున్నయెడల కఱ్ఱలతో కట్టిన ఇల్లుకలవాడగును. ఈ సూత్రమునకు ఈ అర్థము అనుభవమునకు సరిపోవుటలేదు. కారకాంశరాసికి చతుర్థమందు బృహస్పతియున్నను శిలాగృహముగాని ఇటికెయిల్లుగాని కలవాడగును.- కఱ్ఱపని ఇంటికి ఎక్కువగా నుండును. రవి యున్నయెడల గడ్డియిల్లు గలవాడగును. కాని ఇదియు సరిగాలేదు. రవియున్నను ఇటికెలయిల్లుకలవాడగును. ఒకప్పుడు మట్టి కలుగుటయు గలదు

77. సూ : సమే శుభదృగ్యోగా ధర్మనిత్యః
సత్యవాదీ పితృ గురుభక్తశ్చ.

కారకాంశరాసికి నవమస్థానమున శుభగ్రహము లుండినను, శుభగ్రహములు చూచినను జాతకుడెల్లప్పుడు, ధర్మాసక్తిగలవాడు, సత్యవాదియును, సత్యము చెప్పువారియందు భక్తికలవాడును, తలిదండ్రులన నమ్రత గలవాడును అగును. పాఠాంతర సూత్రప్రకారము గురుభక్తిగలవాడుకూడ నగును.

78. సూ : అన్యథా పాపైః.

ఈ నవమస్థానమున పాపులున్నయెడలగాని, పాపులచే చూడబడినగాని, పైని చెప్పబడినదానికి వ్యతిరేకఫలము.

79. సూ : శని రాహుభ్యాం గురుద్రోహః

కారకాంశలగ్నరాసికి. నవమమందుశని రాహువులున్నయెడల గురుద్రోహిగాని, గురువుయందు భక్తిలేనివాడుగాని, యగును.

ఈ యోగము జన్మలగ్నమునకుకూడ పంచమ నవమములనుబట్టి చూచుకొనవలెను.

80. సూ : గురురవిభ్యాంగురుదారవిభ్యాన్.

కారకాంశరాశికి నవమమందు రవిగురులుగాని, వారిలో నొకరు పంచమమందును, మరియొకరు నవమమందును ఉన్నను, లేక రవి గురులిద్దరును. పంచమమందున్నను గూడ జాతకుడు గురుద్రోహి యగును.

81. సూ : తత్రభృగ్వంగారకవర్గే పారదారికః.

కారకాంశరాశికి నవమ సప్తమముల నెక్కడైన రవికుజులు కూడిగాని, విడిగాగాని ఉండి, కుజశుక్రాంశలను బొందియుండిరేని జాతకుడు వ్యభిచారి, సంసారస్త్రీలతో రమించువాడు నగును. ఈ యోగము కారకాంశలగ్నరాశికి సప్తమమున కుజుడుండి, రవి చూచినను కలుగును. జన్మలగ్నమునకుకూడ రవికుజులలో నెవ్వరైనను సప్తమమున నుండి శుక్రుడు అంశలో మకర కుంభాంశలలో నున్నప్పుడు ఈ యోగము కలుగును. శుక్రకుజులు రాశిలో సప్తమమందుగాని భాగ్యమందుగాని యుండి, అంశలో మకర కుంభాంశములయందుండినప్పుడు ఈయోగము చెప్పవలయును.

82. సూ : దృగ్యోగాభ్యా మధికాభ్యామామరణం.

ఈ రవి కుజుల దృగ్యోగ సంబంధముపై రాసులకును, గ్రహాము లకును, బూర్ణముగా కలిగినయెడల జాతకుడు యావజ్జీవమును వ్యభిచారి యగును.

83. సూ : కేతునా ప్రతిబంధకః.

పైని చెప్పిన యోగము పూర్తిగాపట్టినను కేతువు ఈ నవమ స్థానమునగాని, సప్తమమునగాని, రవికుజులతో కలిసి యున్నను రవికుజులను జూచుచున్నను ఈయోగమునకు భంగము కలుగును.

ఒకప్పుడు పై యోగము పట్టుటవలన జాతకుడు వ్యభిచారియైనను కేతుసంబంధమువలన కొంతకాలమునకు అపవాదముచేత గాని తాను ప్రేమించిన స్త్రీ చనిపోవుటవలనగాని ఈ వ్యభిచార యోగము పోవును.

84. సూ : గురునాస్త్రైణః.

కారకాంశలగ్నమునకు నవమమందుగాని సప్తమమందుగాని, గురుఉండిన స్త్రీలోలుడగును. ఈ యభిప్రాయము అనుభవమునకు వ్యతిరేకముగానున్నది. కాని రవికుజులుండి గురుడు చూచుచుండిన యెడల ఇది కొంతవరకు జరుగును. స్త్రీలయందభిలాషమాత్రము కలవాడైన నగును.

85. సూ : నౌవృషభేన్త్యే త్యేకే

కారకాంశలగ్నమునకు, నవమము వృషభమైనయెడల పైని చెప్పిన పారదారిక యోగములు పట్టినను అవి జరుగవు. కాని అనుభవమున ఈ యభిప్రాయము సరికాదు. కారకాంశలగ్నముగాని, జన్మలగ్నముగాని, వృషభమైనయెడల ఈ పారదారిక యోగములు పట్టవని జైమిని యభిప్రాయమని తోచుచున్నది. పారాశర్యాదుల మతమునను అన్ని లగ్నములకంటె వృషభలగ్నము ప్రశస్తమైనదని చెప్పబడినది. అనుభవము చెప్పవలసివచ్చినప్పుడు ఇతర లగ్నములకు చెప్పినట్లుగా వృషభలగ్నమునకు చెప్పకూడదు.

86. సూ : రాహుణా అర్థనివృత్తిః.

కారకాంశ రాసికి నవమమందుగాని, సప్తమమందుగాని రవికుజులుండి రాహుసంబంధము కలిగినయెడల కొంతకాలమే వ్యభిచార దోషముండును.

87. సూ : లాభే చంద్రగురుశుక్రే సుందరీ.

పాఠాంతర సూ : లాభే చంద్రగురుభ్యాం సుందరీ.

కారకాంశరాశికి సప్తమమందు గురు, శుక్ర, చంద్రులుండి నను లగ్నమందుండి సప్తమమును జూచుచున్నను భార్య సౌందర్యవతి యగును. ఈ యోగము జన్మలగ్నమునుబట్టికూడ జూచు కొనవలయును. ఒకప్పుడు పైవిచెప్పిన ఫలముగా గ్రహములున్నను భార్య రూపవతి కాకపోవచ్చును. దీనికి కారణము

శ్లో. ఏనదృష్టా ఏనయుక్తోయదం శేవాస్థితస్సదః
దారాధీశస్తువిద్వాన్సః కళత్రంలభతే ధ్రువమ్.

అని బృహస్పతి చెప్పియుండుటచేత కళత్రస్థానాధిపతి యెవ్వరి యింటనుండునో, యెవ్వరితో కలిసియుండునో, ఎవ్వరిచే చూడబడునో, ఎవరి యంశయందుండునో ఆయా బలముల ననుసరించి ఆవర్ణముగల భార్య కలుగుననియర్థము. పాఠాంతర సూత్రమును బట్టి శుక్రుని జూడకూడదు. మొదటిదే యుక్తముగ నున్నది.

88. సూ : రాహుణా విధవా.

కారకాంశలగ్నమునకు సప్తమమందు రాహువుండినయెడల/ జాతకునకు విధవాసంభోగముగాని, భర్తనువదలిన స్త్రీసంభోగము గాని సిద్ధించును...

89. సూ : శనినావయోధికా, రోగిణీ, తపస్వినీవా.

కారకాంశలగ్నమునకు సప్తమమున శనియున్నయెడల తన కన్న వయస్సున ఎక్కువగా కనుపించునదియును, రోగినియును, కృశించిన శరీరము కలదియును, అగు స్త్రీ భార్యయగును. ఇది జన్మలగ్నమునుబట్టికూడ చెప్పనచ్చును. ఈసూత్రమునకు వయస్సున తనకంటె పెద్దదగు భార్య కలుగుననుట యుక్తముగాదు. భార్యవయస్సులో తనకంటె పెద్దవానివలెకనిపించును. "తపస్విని" అను మాటకు కృశించిన శరీరము కలదనుట అనుభవమునకు సరి పోవుచున్నది.

90 సూ : బుధేన కలావతీ.

కారకాంశ రాసికి సప్తమమందు బుధుడున్న యెడల సంగీత, సాహిత్య, చిత్రలేఖనాది కళలు తెలిసిన భార్య సిద్ధించును. కల శబ్దమునకు చిత్రలేఖనాది కళలుగూడ అని చెప్పవలెను.

91. సూ : కుజేన వికలాంగీ.

కారకాంశ రాశికి సప్తమమునందు కుజుడున్న యెడల భార్య సమానమయిన అవయవములు కలది కాదు. అనగా శాస్త్రవిరుద్ధ మయిన రూపము గాని అంగములుగాని కలదిగా అగును.

92. సూ : రవిణా స్వకులేగుప్తాచ.

కారకాంశ రాసికి సప్తమమందు రవి యున్న యెడల భార్య మంచి అవయవములు కలదిగాని, ఆ మరణానంతరము భర్తకోటి గాని, తాను వైధవ్యము అనుభవించవలసి వచ్చినను అత్తగారి ఇంటియందుగాని, భర్త బంధువుల యింటియందుగాని తన జీవిత మును అతిగుప్తముగ కాలక్షేపము చేసుకొని జీవించువడగును.

93. సూ : చాపే చంద్రేణ అనావృతే దేశే.

కారకాంశ రాశికి సప్తమము కర్కాటకమై అందు చంద్రు డున్నయడల అనాఖ్యాయితమగు ప్రదేశమునందు స్త్రీతో ప్రథమ సంగమము జాతకునకు కలుగును.

94. సూ : కర్మణి పాపేశూరః.

కారకాంశలగ్నమునకు జన్మలగ్నమునకుగాని తృతీయమందు పాపగ్రహములున్న యెడల జాతకుడు శూరుడు అనగా పౌరుషము కలవాడగును. శుభగ్రహములున్న పిరికివాడగును. కార్యము లందుకూడ ఈ పిరికితన ముండును. బుధుడుండిన మరింత పిరికివా డగును. బుధుడుండినను కేతుసంబంధము కలిగినచో మంచిధైర్య ముకలవాడగును. ఎవరున్నను కేతువుండినచో ధైర్యముకలవాం డగును.

95. సూ : శుభే కాహలః.

కారకాంశరాశికి తృతీయమునందు నైసర్గికశుభుఁడుండిన యెడల జాతకుఁడు పిరికివాఁడగును.

96. సూ : మృత్యుచింతయోః పాపే కర్షకః.

కారకాంశరాశికిగాని, జన్మలగ్నమునకుగాని తృతీయ షష్ఠములందు పాపులున్నయెడల జాతకుఁడు వ్యవసాయమువలన జీవించువాఁడగును. కాని ఈ తృతీయ షష్ఠములందు గ్రహసామ్యము ఉండిననే ఈ ఫలము కలుగునని వాలమువారి యభిప్రాయము.

97. సూ : సముగురౌ విశేషేణ.

కారకాంశరాశికి నవమమందు గురుఁడుండిన ఈయోగము విశేషముగా చెప్పవలెను. కొందరు తృతీయ షష్ఠములందు పాపులుండి వీరిని గురుఁడు నవమమందుండి చూచినయెడల ఈయోగము విశేషముగా నుండునని చెప్పుదురు.

98. సూ : ఉచ్చే శుభే శుభలోకః.

కారకాంశరాశికి ద్వాదశమందు శుభగ్రహము లుండినయెడల జాతకుఁడు శుభలోకములు పొందువాఁడగును. ఇది జన్మలగ్నమును బట్టికూడ చూచుకొనవలయును.

99. సూ : కేతౌ కైవల్యం.

100. క్రియచాప యోర్విశేషేణ.

కారకాంశరాశికి వ్యయమందు కేతువుండిన మోక్షప్రాప్తికలు గును. ఇది జన్మలగ్నమునుబట్టియు జూడవచ్చును.

కారకాంశరాశి మేషముగాని, ధనస్సుగాని అయి అందు కేతు వుండినయెడల ఈ యోగము మరింతవిశేషము. ఈ సూత్రమునకు ఉత్తరఖండ కంటె భావములప్రకారమే సరిగా అనుభవమునకు సరి పోవుచున్నది.

101. సూ : తత్ర పైరస్యధా.

కారకాంశరాశికి వ్యయమునందు పాపులుండిన యెడల పైనిచెప్పిన దానికి వ్యత్యాసముకలిగి జాతకునకు శుభలోకములు కలుగవు.

102. సూ : రవికేతుభ్యాం శివభక్తః.

కారకాంశలగ్నమునకు గాని లగ్నమునకు వ్యయమునగాని రవి కేతువులున్న శివభక్తుడగును.

103. సూ : చంద్రేణ గౌర్యాం.

కారకాంశలగ్నమునకు వ్యయమున చంద్రుడుండిన గౌరీభక్తుడుగాని, శక్త్యుపాసకుడుగాని యగును.

104. సూ : శుక్రేణ లక్ష్మ్యామ్.

కారకాంశరాసికి ద్వాదశమున శుక్రుడున్న లక్ష్మియందు భక్తి గలవాడును, అనగా డబ్బు సంపాదించుటయే మోక్షముగాగల వాడని కొందరిమతము.

105. సూ : కుజేనస్కందే.

కారకాంశరాశికి ద్వాదశమున కుజుడున్నచో కుమారస్వామి యందు భక్తిగలవాడగును.

106. బుధ శనిభ్యాం విష్ణౌ.

కారకాంశరాశికి ద్వాదశమున బుధశనులున్న యెడల విష్ణువు భక్తికలవాడగును.

107. సూ : గురుణా సాంబశివే.

కారకాంశరాశికి ద్వాదశమున గురుడున్నచో పార్వతీపరమేశ్వరులయందు భక్తిగలవాడుగాని, శైవోపాసకుడుగాని యగును.

108. సూ: రాహుణా తామస్యాం (శివభక్తి)దుర్గయాంచేతి

కారకాంశరాశికి ద్వాదశమున రాహువున్నయెడల శివుని యందును, దుర్గయందును తామసభక్తి కలవాడగును. లేక ఉగ్ర దేవతోపాసనయైన కలవాడగును.

109. సూ: కేతునా గణేశే స్కందేచ.

కారకాంశరాశికి వ్యయమున కేతు వున్న యెడల గణపతియం దును, కుమారస్వామియందును భక్తి కలవా డగును. లేక శైవో పాసకు డగును.

110. సూ: పాపర్షే మందే క్షుద్రదేవతాసు.

కారకాంశరాశికి ద్వాదశమున పాపక్షేత్రమై అందు శనియున్న యెడల క్షుద్రదేవతోపాసన కలవాడగును.

111. సూ: శుక్రేచ.

కారకాంశరాశియందుగాని, లగ్నాత్తు వ్యయమందుగాని శుక్రు డున్న యెడల క్షుద్రదేవతలను ఉపాసించువాడగును.

112. సూ: త్రికోణే పాపగ్రహే తాంత్రికః.

కారకాంశరాశికి నవమ పంచమములయందు పాపగ్రహము లున్న యెడల తాంత్రికుడగును. క్రూరమంత్రములు కలవాడును అగును.

113. సూ: పాపదృష్టే నిగ్రాహకః.

114. సూ: శుభదృష్టే నుగ్రాహకః.

కారకాంశరాశికి పంచమ నవమములను పాపగ్రహములు చూచిన యెడల అభిచారికాది క్రూరకృత్యములు (చెడుపు పెట్టుట మొదలగు పనులు) చేయువాడగును. శుభములు చూచిన యెడల పిశాచాది పీడలను పోగొట్టు భూతవైద్యుడగును.

115. సూ: అమాత్యదాసేచైవం.

కారకాంశలగ్నమునకుగాని, జన్మలగ్నమునకు వ్యయమునగాని అమాత్యకారకగ్రహము అనగా రెండవదిగా భాగలు భుక్తిఅయిన గ్రహము ఉన్న యెడల క్షుద్రదేవతలను ఉపాసించును.

116. సూ: త్రికోణే పాపద్వయే మాంత్రికః.

కారకాంశ రాశికి పంచమ నవమములయందు పాపగ్రహసామ్య ముండినయెడల శాస్త్రము తెలిసినవాఁడుగాని భూతవైద్యమునందు ప్రావీణ్యము కలవాఁడుగాని అగును.

117. సూ: శుక్రేందౌ శుక్రదృష్టేరసవాదీ.

కారకాంశ రాశియందు చంద్ర శుక్రులున్నను, శుక్రుడు చూచినను రసవాదముచేత జీవనము చేయువాఁడగును.

118. సూ: బుధదృష్టేభిషక్.

కారకాంశ రాశిని బుధుడు చూచినయెడల వైద్యుఁడగును. ఈ యోగము కొందరు చంద్రుడుచూచినకూడ కలుగునని యందురు.

119. సూ: చాపే చంద్రే శుక్రదృష్టే పాండుశ్విత్రీ.

కారకాంశ రాశి కర్కటకమై అందు చంద్రుఁడుండి శుక్రునిచే చూడఁబడెనేని శ్వేతకుష్ఠు కలవాఁడగును.

120. సూ: కుజదృష్టే మహారోగః.

కర్కటకము కారకాంశలగ్నమై అందు చంద్రుఁడుండి కుజుడు చూచినయెడల జాతకుడు మహారోగముగాని, దీర్ఘరోగముగాని కలవాఁడగును.

121. సూ: కేతుదృష్టే నీలకుష్టమ్.

కర్కటకము కారకాంశలగ్నమై అందు చంద్రుడుండి కేతువుచే చూడబడిన నల్లకుష్టు (కుష్టు) రోగము కలవాఁడగును.

122. సూ: తత్రమృత్యోర్వా షష్టేనాపిత్యేకే.

కారకాంశరాశికి తృతీయ షష్ఠములఁబట్టి రోగ విధానమును గనిపెట్టవలెను. ఇది జన్మలగ్నమునుబట్టికూడ చూచుకొనవలెను.

123. సూ: కుజ రాహుభ్యాం క్షయః.

124. సూ: చంద్రదృష్టే నిశ్చయేన.

కారకాంశ రాశికి తృతీయషష్ఠముల కుజరాహువు లిద్దరుండిన

యెడల శీయన్యోగపీడితుడగును. ఈ సూత్రమునకు చతుర్థ పంచమములందు అని అర్థము చెప్పుకొనుట అనుభవమునకు విరుద్ధము. వీనికి చంద్రసంబంధమువలన నిశ్చయముగా ఈ యోగము సంభవించును.

125. సూ: కుజేన పిటకాదిః.

కారకాంశమునకు చతుర్థ పంచమములందు కుజుడున్న యెడల కాయలు, కురుపులు మొదలగు రక్తసంబంధమైన, చర్మసంబంధమైన వ్యాధులు కలవాడగును. ఇది జన్మలగ్నాత్తుగాని, కారకలగ్నాత్తుగాని సప్తమమునకుకూడ చెప్పవచ్చును.

126. సూ: కేతునా గ్రహణీ జలరోగో వా.

కారకాంశరాశికి చతుర్థపంచమములలో నెక్కడనైనగాని, సప్తమమందుగాని, కేతువున్న యెడల గ్రహణి లేక జలరోగము మొదలైనవి కలుగును.

127. సూ: రాహుగుళికాభ్యాం క్షుద్రవిషాణి.

కారకాంశరాశికి చతుర్థ పంచమములందుగాని, సప్తమమందుగాని రాహుగుళికు లున్నయెడల క్షుద్రజంతువులవలన కలిగిన విషముగలవాడై దానివలన బాధకలవాడగును. "క్షుద్రవిషమునకు" మూషికాది విషమువలన అనునదికూడ సరిగానే యున్నది.

128. సూ: శత్రశనా ఘాతుకః.

కారకాంశరాశికి నాల్గింట శని యున్నయెడల శస్త్రములవలన దెబ్బలుగాని, రాతిదెబ్బలు తగులుటవలనగాని బాధకలుగును. లేక వీటితో ఇతరులను బాధపెట్టువాడుగాని అగును.

129. సూ: కేతునా ఘటికాయంత్రీ.

కారకాంశకు నాల్గింట కేతువున్నయెడల యంత్రములను తయా

ను చేయువాడును, వాటియందు మిక్కిలి ప్రావీణ్యము కలవాడును అగును.

130. సూ : బుధేన పరమహంసో లగుడీవా.

కారకాంశ రాశికి తృతీయ సప్తమములలో బుధుడుండినయెడల కఱ్ఱదెబ్బవలన మరణమునొందును. కఱ్ఱలు మొదలగు నాయుధములు ధరించువాడు నగును. మూలగ్రంథమున "బుధేనలగుడీ" అనియున్నది. పై సూత్రముప్రకారము కారకాంశలగ్నమునకు చతుర్థమున బుధుడుండిన పరమహంస దండమును ధరించు వాడును, బ్రహ్మజ్ఞానియు నని అర్థము.

131. రాహుంవాలోహయంత్రీ.

కారకాంశ రాశికి తృతీయ సప్తమములలో రాహువుండిన లోహయంత్రములు చేయువాడుగాని, ధరించువాడుగాని యగును. కారకాంశలగ్నమునకు చతుర్థమున రాహువున్నయెడల లోహయంత్రములను జేయువాడగును. ఇది అనుభవమునకు వ్యతిరేకము.

132. సూ : కుజేనకుంతీ.

కారకాంశ రాశికి తృతీయ సప్తమములలో కుజుడుండినయెడల ఈటెలు మొదలగు నాయుధములు ధరించువాడగును. చతుర్థమున నున్నయెడల ఈటెలు మొదలగు నాయుధములు ధరించునన్నది అనుభవమునకు సరిగాదు.

133. సూ : మాతాపిత్రోశ్చంద్రగురుభ్యాం గ్రంథకృత్.

కారకాంశలగ్న పంచమములయందు ఎక్కడైన గురుచంద్రులుండినయెడల గ్రంథకర్తయగును. ఈ యోగము లగ్నమునుబట్టి కూడ చూచుకొనవలయును. భాగ్యమందున్నను ఈ యోగము పట్టును. ఇది మీనమునకు వర్తించదు.

134. సూ : శుక్రేణ కించిదూనమ్.

కారకాంశలగ్నమునకుగాని, పంచమము, నవమములకుగాని, శుక్ర, చంద్ర దృగ్యోగం గలిగిన యెడలకూడ గ్రంథకర్త యగును గాని పైన చెప్పిన యోగమునకన్న తక్కువ. కొంచెము లోపము న్నట్లు గ్రంథము చేయుచున్నది సమంజసము కాదు. పై గురు చంద్ర యోగముకంటె తక్కువ అని చెప్పుకొనుట బాగుండును.

135. సూ : బుధేన తతో౽పి.

పై విధముగా బుధ చంద్రదృగ్యోగము గలిగినప్పుడును గ్రంథ కర్త యగునుగాని శుక్ర చంద్ర దృగ్యోగముకంటెను తక్కువ.

136. సూ : శుక్రేణ కవిర్వాగ్మీ కావ్యజ్ఞశ్చ.

కారకాంశలగ్నమునకు, పంచమమునగాని, నవమమునగాని శుక్రుడున్నను ఆ రాసులను చూచుచున్నను జాతకుడు కవిత్వధోరణి కలవాడును వక్తయు కావ్యములఁ దెలిసినవాడు నగును. శుక్రుడు చూచిన యీ యోగము ఇంత యెక్కువగా చెప్పకూడదు.

137. సూ : గురుణా సర్వవిద్గ్రాంథికశ్చ.

కారకాంశలగ్న పంచమ నవమములలో గురుడున్నగాని, వానిని చూచుచున్నగాని సర్వము తెలిసినవాఁడగును. గ్రంథ పాఠ సమర్థుడును, గ్రంథములు జేయువాడును అగును. వీనికి నీచగ్రహసంబంధమువలన ఈ విద్య నీచత్వముగా నుపయోగించును.

138. సూ : నవాగ్మీ.

కాని వక్తృత్వముమాత్ర ముండదు.

139. సూ : విశిష్య వైయాకరణో వేదవేదాంగవిచ్చ.

కారకాంశలగ్నమున గాని, పంచమమునగాని, గురుడుండిన వ్యాకరణ శాస్త్రమునుగాని, వేదమునుగాని, వేదాంగములగాని తెలిసినవాడగును.

140. సూ : సభాజడశ్శనినా.

కారకాంశలగ్న, పంచమ, నవమములలో శనియున్నగాని వానిని శని చూచుచున్నను సభాభీరుడగును. ఈ యోగము జన్మ లగ్నమునుబట్టి కూడ చూచుకొనవలయును.

141. సూ : బుధే: మీమాంసక:.

కారకాంశలగ్న పంచమ నవమములలో బుధుడున్నగాని వానిని బుధుడు చూచినగాని, మీమాంసశాస్త్రజ్ఞుడగును.

142. సూ : కుజేన నైయాయిక:.

కారకాంశలగ్న పంచమ నవమములలో కుజుడున్నగాని, వానిని బుధుడు చూచినగాని జాతకుడు తర్కశాస్త్రజ్ఞుడగును.

143. సూ : చంద్రేణ సాంఖ్యయోగజ్ఞ:
సాహిత్యజ్ఞో గాయకశ్చ.

కారకాంశలగ్న పంచమ నవమములలోగాని, జన్మలగ్న పంచమములలోగాని, చంద్రుడున్నగాని, వానిని చంద్రుడు చూచిన గాని, సాంఖ్యయోగము తెలిసినవాడుగాని, సాహిత్యము తెలిసిన వాడుగాని సంగీతశాస్త్రము తెలిసినవాడుగాని యగును.

144. సూ : రవిణా వేదాంతగీతజ్ఞశ్చ.

పై రాసులయందు రవి యుండెనేని వేదాంతముగాని సంగీతము గాని తెలిసినవాడగును.

145. సూ : గురుణాసంబంధేన సాంప్రదాయసిద్ధి:.

పై రాసులయందు గురుడున్నయెడల శాస్త్రసాంప్రదాయములు తెలిసినవాడుగాని, సాంప్రదాయసిద్ధమైన శాస్త్రములను తెలిసిన వాడుగాని యగును.

146. సూ : కేతునా గణితజ్ఞ:.

కారకాంశలగ్నమునగాని, పంచమమందుగాని, కేతువున్న యెడల గణితశాస్త్రము బాగుగా తెలిసినవాడగును.

147. సూ: భాగ్యే చైవం.

కారకాంశరాశికి ద్వితీయమునుబట్టి కూడ ఈ యోగమును జెప్పవచ్చును

148. సూ: సదా చైవ మిత్రే.

కారకాంశరాశికి తృతీయమును ఈ యోగమును బట్టి కూడ కొంతవరకీయోగము చెప్పవచ్చును.

149. సూ: భాగ్యే కేతౌ పాపదృష్టే స్తబ్ధవాక్.

కారకాంశరాశికి ద్వితీయమున కేతువుండి పాపగ్రహములచే చూడబడినయెడల నత్తిమాటలు కలవాడగును. ఈ యోగము జన్మలగ్నమునబట్టి చెప్పకూడదు. ఇక సమయోచితముగ జవాబు చెప్పలేనివాడైన నగును.

150. సూ: స్వపిత్రుపదాద్భాగ్యరోగయోః పాప సామ్యే కేమద్రుమః.

కారకాంశలగ్నమునకుగాని, జన్మలగ్నమునకుగాని, ద్వితీయాష్టమములయందు సమముగా పాపగ్రహములున్నయెడల కేమద్రుమయోగము. ఇది దరిద్రయోగముక్రింద చెప్పబడినది. ఈ యోగమునుగూర్చి వరాహమిహిరాదులు వేరు వేరు అభిప్రాయముల నొందుచున్నారు. వరాహమిహిరుడు చంద్రునకు ద్వితీయ వ్యయములలో నెచ్చటను గ్రహములు లేనియెడల కేమద్రుమయోగమని చెప్పినాడు. వృద్ధపరాశర మతమున ధనవ్యయాధిపతుల పరివర్తననుబట్టి ఈ యోగము చెప్పబడినది. కాని ఈ మూడు మతములలోను జైమినీమతమే సాంప్రదాయసిద్ధముగా నున్నది.

151. సూ: చంద్రదృష్టే విశేషేణ.

పై సూత్రప్రకారము కేమద్రుమయోగము కలిగి, చంద్రదృష్టి కలిగినయెడల ఈ యోగమునకు మరింతబలము.

152. సూ: అధపదమ్.

ఇకముందు యోగములన్నియు ఆరూఢలగ్నమునుబట్టి చెప్పబడును. ఆరూఢలగ్న మెట్లు కట్టబడునో దానిలోని యుక్తిప్రాయ భేదములను ఇదివరలో వివరించియున్నాము. కారకాంశలగ్నమునుబట్టికూడ చెప్పకొనవచ్చును.

153. సూ : వ్యయే సగ్రహే గ్రహదృష్టేవా శ్రీమంతః.

ఆరూఢలగ్నమునకు పదునొకండవయింట గ్రహములుండినను, ఆ స్థానమును గ్రహములు చూచినను, జాతకుడు శ్రీమంతుడగును.

154. సూ : శుభై ర్న్యాయ్యొల్లాభః.

ఆరూఢలగ్నమునకు ఏకాదశమున శుభగ్రహములుండినగాని, చూచినగాని, న్యాయమైన ధనార్జనకలవాడగును.

155. సూ : పాపై రమార్గేణ.

ఆరూఢలగ్నమునకు ఏకాదశమందు పాపగ్రహసంబంధమున్న యెడల అన్యాయార్జిత ధనలాభము కలుగును.

156. ఉచ్చాదిభి ర్విశేషాత్.

ఆరూఢ ఏకాదశమందు ఉచ్చగ్రహమున్నను, ఉచ్చగ్రహము చూచినను విశేష ధనలాభము కలుగును.

157. సూ : నీచే గ్రహదృగ్యోగాద్వ్యయాధిక్యం.

ఆరూఢలగ్నానికి వ్యయమందు చాల గ్రహములుండినను జూచినను జాతకునకు ఆదాయముకంటె వ్యయమెక్కువ యగును.

158. సూ : పాపై పాపములాత్ శుభై శుభములాత్.

ఆరూఢలగ్నమునకు ద్వాదశమున పాపగ్రహము లున్నయెడల ధనము దుర్వినియోగ మగును. శుభులున్నయెడల సద్వినియోగము చేయును.

159. సూ : రవి రాహు శు క్రైర్నృపాత్.

ఆరూఢలగ్నమునకు పండ్రెండవయింట రవి, రాహు, శుక్రులున్న

యెడల రాజమూలకముగా ధనవ్యయము కలుగును. లేక వివాదములవలన అభియోగములవలన ధనవ్యయమగును.

160. సూ : చంద్రదృష్టే నిశ్చయేన.

ఆరూఢలగ్నమునకు కారకాంశలగ్నమునకు వ్యయమునందు రవి, రాహు, శుక్రులుండి చంద్రుడు చూచిన నిశ్చయముగా రాజమూలక ధనవ్యయము తప్పదు.

161. సూ : బుధేన జ్ఞాతిభ్యో వివాదాద్వా.

ఆరూఢకారకలగ్నములో దేనికైన వ్యయమున బుధుడున్న జ్ఞాతులతో వివాదములవలన ధనవ్యయము, లేక వివాదములవలనగాని, జ్ఞాతులవలనగాని, ధనవ్యయము కలుగును.

162. సూ : గురుణా కర్మమూలాత్.

పాఠాంతరము సూ : గురుణా కరమూలాత్.

ఆరూఢమునకుగాని, కారకరాశికిగాని, పన్నెండవయింట గురువున్న యజ్ఞయాగాది క్రతువులవలనగాని సత్రవులు మొదలగునవి స్థాపించుటవలనగాని ధనవ్యయము. పాఠాంతర సూత్రప్రకారము పన్నులు ఇచ్చుటకు ధనవ్యయమగును.

163. సూ : కుజశనిభ్యాం భ్రాతృమూలాత్.

ఆరూఢకారకలగ్నములకు వ్యయమున కుజ శనులున్నయెడల సోదరీసోదరులవలన ధనవ్యయము.

164. సూ : ఏతద్వ్యయ ఏవం లాభః.

పైన చెప్పినట్లు క్రమముగా గ్రహములు ఏకాదశమందున్న యెడల ఆరీతుల ధనలాభము కలుగును. ఉ : ఆరూఢకారకలగ్నములకు ఏకాదశమున బుధుడున్న జ్ఞాతులవలన ధనలాభము, కుజ శనులున్న సోదరీసోదరులవలనను, గురువున్న యజ్ఞయాగాది శుభ

కర్మలవలనను ధనలాభము. ఇట్లే 157 నుండి 163 సూత్రములకు నిర్ణయించుకొనవలయును.

165. సూ . లాభే రాహుకేతుభ్యా ముదరరోగః.

ఆరూఢకారకములకు సప్తమమందు రాహువుగాని, కేతువుగాని యున్న ఉదరరోగము కలుగును.

166. సూ : తత్ర కేతౌ నాయుకీటజ్వాని లింగాని.

ఆరూఢలగ్నమునకుగాని, కారకలగ్నమునకుగాని, సప్తమమున కేతువున్న యెడల గుల్మవ్యాధి కలవాడగును.

167. సూ : చంద్ర (బుధ) గురుశుక్రేషు శ్రీమంతః.

ఆరూఢమునకు సప్తమమున చంద్ర, బుధ, గురు, శుక్రులున్న, జాతకుడు శ్రీమంతుడగును. ఈయోగము ద్వితీయమునుబట్టి కొందరు చెప్పుచున్నారు. జన్మలగ్నమునుబట్టికూడ జరుగును.

168. సూ : ఉచ్చే నవా కేనాపి.

ఆరూఢ సప్తమమున ఏ ... న యొక యుచ్చగ్రహమున్న జాతకుడు శ్రీమంతుడగును. ఈ యోగముకూడ లగ్నమునుబట్టి చూచుకొనవచ్చును. ద్వితీయమునుబట్టికూడ చూడవలెనని కొందరి యభిప్రాయము.

169. సూ : స్వాంశవదన్యత్ప్రాయేణ.

ఈ యోగములు కారకాంశలగ్నమునకు వలెనే చూచుకొనవలెను. అనగా నాయోగములు కారక, ఆరూఢ, జన్మలగ్నంలకు కూడ చూచుకొనవలెను.

170. సూ: లాభపదే కేంద్రే త్రికోణేవా శ్రీమంతః.

ఆరూఢలగ్నము జన్మలగ్నమునకు సప్తమముగాని, ఇతర కేంద్ర కోణములుగాని అయ్యేనేని జాతకుడు శ్రీమంతుడగును. ఈ సూత్రమునుబట్టికూడ జైమినీమహర్షి జన్మలగ్నమునకు (అనగా నది

వదలి) ఆరూఢము చేయుట ఇష్టములేనందున తన యభిప్రాయము వెల్లడించెను.

171. సూ : తస్మిన్ స్యస్వోచ్ఛే పితృలాభయోః శ్రీమంతః

ఆరూఢలగ్నమునందుగాని, కారకాంశలగ్నమునందుగాని వానికి సప్తమమునందుగాని, బుధగురువులు ఉచ్చయందుగాని, నీచయందుగాని యున్నయెడల జాతకుడు శ్రీమంతుడగును.

172. సూ : స్వాంశవదన్యత్రాయోగః

పైవిజెప్పిన శ్రీమంతయోగములుతప్ప తక్కినవి ఆరూఢలగ్నమునుబట్టియు కారకాంశలగ్నమునుబట్టియును చెప్పుకొనవలయును

173. సూ : తత్రశుక్ర చంద్రయోర్వాహనవతః.

కారకాంశలగ్నమునకుగాని, ఆరూఢలగ్నమునకుగాని, జన్మలగ్నమునకుగాని శుక్ర చంద్రులు లగ్న సప్తమములయందున్నయెడల జాతకునకు వాహనయోగము కలుగును.

174. సూ : తత్రశని కేతుభ్యాం గజతురగాఢ్యః

కారక, జన్మలగ్నములలోగాని, సప్తమములోగాని, శని కేతువులు కలిసియున్నయెడల ఏనుగులు, గుఱ్ఱములు కలవాడగును. అనుభవమునుబట్టి చూడగా ఈ యోగము పట్టినవానికి గుఱ్ఱపుస్వారియందును, ఏనుగు నెక్కుటయందును నిష్టముకలవాడుమాత్రమగుచున్నాడు.

175. సూ : శుక్ర కుజ కేతుషు స్వభాగ్యదారేషు స్థితేషు రాజానః.

శుక్ర కుజ కేతువులు, కారకాంశ రాశికి ద్వితీయ, చతుర్థములయందుండినను, లేక కారకాంశ రాశియందొకటియు, ద్వితీయమందొకటియు, చతుర్థమందొకటియు, ఒకరినొకరు చూచుకొనుచున్నను రాజగును. కాని ఈ యభిప్రాయ మంతబాగుగా

లేను. కారకాంశరాశికి ద్వితీయ చతుర్థములయందు గ్రహము లుండి ఒకరి నొకరు చూచుకొనుచున్నయెడల యీ యోగము ప్రబలముగాబట్టును. ఈయోగమునకు జైమినిసృష్టియే ముఖ్యము.

176. సూ : పిత్రుకర్మ లేయలాభయో గురౌ చంద్రశుభ దృగ్యోగేమండలాంతః.

కారకాంశలగ్నమునందుగాని, సప్తమమందుగాని, గురుడుండి వానిని చంద్రుడును, నితర శుభగ్రహములును జూచినయెడల గొప్ప రాజగును. లేక మంచి రాజయోగమును పొందును.

177. సూ : తత్రశుభగురుదృగ్యోగా యువరాజోవా

పైని చెప్పిన కారకాంశలగ్నమునకు ఏకదశమునకు, సప్తమము నకు బుధగురు సంబంధము కలిగినయెడల, యువరాజగుటగాని, రాజకుటుంబ బంధువుడగుటగాని, సంభవించును.

178. సూ : సూర్యే చంద్రేదిఃష్టగురౌః ధనేషు శుభేషు రాజానః.

కారకాంశలగ్నమునకు పదకొండింట చంద్రుడుండి పదింట గురువుండి తొమ్మిదింట శుభులున్నయెడల జాతకుడు రాజగును.

179. సూ : పత్నీలాభయోశ్చరాశ్యం శకదృకాహైర్వా.

ఈ చెప్పిన రాజయోగములు కారకాంశరాశినిబట్టిగాని దానికి సప్తమమునుబట్టిగాని చూచుకొనవచ్చును.

180. సూః పంచమాంశపదే పిసమేషుశుభేషు రాజానువా

కారకాంశలగ్నాత్తు పంచమమునకు ద్వితీయ చతుర్థముల యందు రెండింటను శుభగ్రహములుమాత్రమే యున్నయెడల జాతకుడు రాజగును.

181. సూ : స్వతీయమేపాభ్యాం రాజచిహ్నాని.

కారకాంశలగ్నాత్తుగాని దానికి పంచమాత్తుగాని ద్వితీయ

చతుర్థ పంచాదశములయందుగా యూరాశి-టను సమముగా నైసర్గిక శుభులుమాత్రమే యున్నయెడల జాతకుడు రాజగును.

182. సూ: అన్యథా దుష్టే.

జన్మలగ్నమునకు ఆరూఢలగ్నము కేంద్ర త్రికోణములుగాక, లాభముగాని కాక ఇతర స్థానములైన యెడల జాతకుడు దుఃఖవంతుడగును.

183. సూ: కేంద్ర త్రికోణోపచయేషు ద్వయోర్మైత్రీ.

ఆరూఢలగ్నమునకు, దారారూఢము కేంద్ర త్రికోణమైన యెడల భార్యాభర్తల కన్యోన్య మైక్యమగా యుండును. ఈ ఆరూఢలగ్నమునకు దారారూఢము ఉపచయస్థానమైనయెడలను మైత్రి కలుగును. (ఉపచయము లిక్కడ 3, 10, 11 స్థానములుమాత్రమే)

184. సూ: రిపురోగ చింతానుదైరం.

ఆరూఢలగ్నమునకు దారారూఢము ద్వాదశ, అష్టమ, షష్టమ స్థానములలో నేదైనదైన యెడల భార్యాభర్తల కన్యోన్యముండదు.

185. సూ: పత్నీలాభయోః దృష్ట్యానిరాభాసార్గలయోః.

ఆరూఢ కారకలగ్న సప్తమములయందు శుభగ్రహములుండి ఒకరినొకరు చూచుకొనుచుండినేని శాశ్వతమైన ఐశ్వర్యము కలవాడగును.

186. సూ: శుభార్గళేన ధనసమృద్ధిః.

శుభగ్రహములు ఆరూఢలగ్నాత్తుగాని, కారకలగ్నాత్తుగాని రెండు, నాలుగు, పదునొకండు స్థానముల నున్నప్పుడు మంచి ధనలాభము కలుగును. ఇచ్చట గ్రహములు సమముగా నుండుట మరింత మంచిది. ఈ యోగము జన్మలగ్నమునుబట్టికూడ చూడ దచ్చును.

187. సూ: జన్మకాల ఘటికాస్వేకదృష్టాసు రాజానః.

జన్మలగ్నమును, హోరాలగ్నమును, ఘటికాలగ్నమును ఈ మూడింటిని ఒక్క గ్రహము చూచిన యెడల రాజగును. ఈ లగ్నములను కట్టువిధము వెనకనే చెప్పబడినది. జన్మకాలమునకు సూర్యోదయాది యెన్ని ఘడియలు అయినవో చూచుకొనవలెను. సూర్యోదయాది ఒక్కొక్క రాశికి ఒక్కొక్క ఘడియ చొప్పున భాగించగా జన్మకాలఘడియ యే రాశియందుండిన నది ఘటికాలగ్నమగును.

188. సూ : రాశ్యంశద్రేక్కాణైర్వా.

రాశికాంశలగ్నము, నవాంశలగ్నమును ద్రేక్కాణలగ్నమును ఈ మూడింటిని ఒక గ్రహము చూచిన యెడల రాజయోగము. కాని కొందరు 187, 188 సూత్రములలో చెప్పిన ఆరూఢలగ్నములలో నే మూడింటినైనను ఒకే గ్రహము చూచిన యెడల రాజగునని చెప్పుదురు. ఇది యనుభవమునకు వ్యతిరేకము.

189. సూ : స్వానైర్న్యూనం.

పైని చెప్పిన లగ్నములను ఒకే గ్రహము చూచినప్పుడు ఆ చూచుచున్న గ్రహము భాగాధికగ్రహమైనయెడల మహారాజు అగును. అట్లే పైని చెప్పిన ఆరూఢలగ్నములలోను మూడుకంటె నెక్కువ జూచినను మరింత రాజయోగము. తక్కువభాగము భుక్తమైన గ్రహము చూచినయెడల యోగము తగ్గిపోవును.

190. సూ : శుక్రచంద్రయోః మిథోదృష్టయోః సింహస్థయోః వాహనవతః.

శుక్రచంద్రులు ఒకరికొకరు 3, 11 ల యందుండి ఒకరినొకరు చూచుకొనుచుండిన యెడల మంచి వాహనయోగము కలుగును. ఈ సూత్రమునుబట్టి "మిథోదృష్టయో" అని చెప్పబడుటచేత ఒకరినొకరు చూచుకొనుచుండవలెనని (జైమినిదృష్టి) జైమిని యుక్తి

ప్రాయముగా తోచుచున్నది. చూచినొనకపోయినను అనుభవ మున సామాన్యవాహనము కలుగునని తోచుచున్నది.

191. సూ : శుక్ర జన్మేశేషు రాజానః.

శుక్రజన్మేశులు ఒకరినొకరు త్రికోణమందున్నను ఒకరినొకరు చూచుకొనుచున్నయెడల జాతకుడు ఛత్రచామరాది రాజచిహ్నాలు పొందును.

192. సూ : స్వభాగ్యదారమాతృభావేషు
సమేషు శుభేషు రాజానః.

కారకలగ్నమునకు ద్వితీయ, చతుర్థ, పంచమభావములయందు సమముగా శుభగ్రహములున్నయెడల రాజగును.

193. సూ : కర్మదాసయోః పాపయోశ్చ.

కారకాంశలగ్నమునకుగాని, జన్మలగ్నమునకుగాని, 3, 6 ల యందు సమముగా పాపగ్రహములుండిన యెడల మంచి రాజయోగము. పైని చెప్పినట్లు నైసర్గిక శుభులును, నైసర్గిక పాపులును కూడ రెండు యోగములు ఒక జాతకునకే పట్టిన మహారాజయోగము కలుగును.

194. సూ : పితృలాభాధిపాచ్చైవం.

పైని చెప్పిన యోగములన్నియును లగ్నాధిపతినిబట్టియు సప్తమాధిపతినిబట్టికూడ చూచుకొనవచ్చును. కాని అనుభవమునుబట్టి చూడగా సప్తమాధిపతివలన లగ్నాధిపతియందె ప్రయోజనము న్నట్లు కనుపించదు.

195. సూ : మిశ్రేసమాః.

కారకాంశలగ్నమునకుగాని జన్మలగ్నమునకుగాని, ద్వితీయ చతుర్థ పంచమములయందు శుభపాపగ్రహములు సమముగాకలిసి

యున్న యెడల యోగభంగము చేయక సామాన్యముగా మంచియో గము చేయును.

196. సూ : దరిద్రా విపరీతే.

కారకాంశలగ్నమునకుగాని. జన్మలగ్నమునకుగాని 3, 6 ల యందు సమముగా శుభులున్న 2, 4, 5 యందు పాపులున్న యెడల జాతకుడు దరిద్రుడగును.

197. సూ : మాతరిగురౌ శుక్రేచంద్రేవా రాజకీయః

కారకాంశలగ్నమునకుగాని, జన్మలగ్నమునకుగాని పంచమ మందు గురు, శుక్ర, చంద్రులున్నను గురుడుండి శుక్రచంద్రులలో నొకరు కలిసినను రాజకీయాధికారము కలవాడగును. అనుభవ మునుబట్టి చూడగా గురుచంద్రులు కలియుటకంటె గురుశుక్రులు కలియుట రాజకీయాధికార యోగమునకు కారణ మగుచున్నది. శుక్రుడొక్కడున్నను ఈ యోగము కొంచెము తగ్గి యెుత్తము మీాద యోగము కలుగుచున్నది. గురు చంద్రులు విడిగాయున్న ఈ యోగము చెప్పకూడదు.

198. సూ : కర్మణిదాసేవా పాపే సేనాన్యః.

కారకాంశలగ్నమునుబట్టిగాని, జన్మలగ్నాత్తుగాని, 3 న గాని, 6 న గాని, పాపగ్రహము లున్న యెడల సేనాధిపతిగాని మిక్కిలి పౌరుషవంతుడుగాని యగును.

199. సూ : స్వపితృభ్యాం, కర్మాధాసస్థ దృష్ట్యాతదీశ దృష్ట్యాచ.

లగ్నాత్తుగాని, కారకాత్తుగాని 3, 6 స్థానముల గ్రహములుండి లగ్నాధిపతినిగాని, కారకాంశ లగ్నాధిపతినిగాని చూచిన సేనా నాయకుడగును. ఈ 3, 6 ల యందున్న గ్రహములు 3, 6 అధి పతులను జూచినను ఈ యోగము చెప్పవచ్చును.

200. సూ : మాతృనాథదృష్ట్యాధీమంతః.

కారకాంశలగ్నమునుగాని! జన్మలగ్నమునుగాని పంచమాధిపతి చూచినయెడల మంచి బుద్ధిమంతుడగును.

201. సూ : జాతేశదృష్ట్యాసుఖినః.

కారక లగ్నమునుగాని, జన్మలగ్నమునుగాని చతుర్థాధిపతి చూచినయెడల జాతకుడు మంచి సౌఖ్యముగలవాడగును.

202. సూ : రిపుభోగదృష్ట్యా వ్యయశీలాః.

పాఠాంతరము సూ : రోగేశదృష్ట్యా దరిద్రాః.

కారక లగ్నమునుగాని, జన్మలగ్నమునుగాని, వ్యయాధిపతి చూచినయెడల జాతకుడు ధనవ్యయము చేయువాడగును. పాఠాంతర సూత్రప్రకారము అష్టమాధిపతి చూచిన దరిద్రుడగును. పై సూత్రప్రకారము ఖర్చుపెట్టువాడుగాని, దరిద్రుడు కాడు. ఈ యభిప్రాయమే సమంజసముగా నున్నది.

203. సూ : స్వామిదృష్ట్యాప్రబలాః.

జన్మలగ్న కారకలగ్నములు ఆజన్మలగ్న కారకలగ్నాధిపతులతో చూడబడిగాని,! కూడబడిగాని యున్నయెడల మంచి రాజయోగము కలుగును. పైని చెప్పిన రాజయోగములుపట్టి యుదికూడ కలిగినయెడల పై రాజయోగమునకు మరింత ప్రబలము.

204. సూ : పంచామాత్ రిపుభాగ్యయోః

గ్రహ సామ్యే బంధః.

కారకలగ్నాత్తుగాని, జన్మలగ్నాత్తుగాని, పంచమమునకు 3, 12 ల యందు అనగా 4, 6 ల యందు పాపగ్రహ సామ్యమున్న యెడల జాతకుడు కారాగృహవాసి యగును. (పంచమమునకు పాపార్గళము) పాపగ్రహసామ్యము లేక పాపగ్రహములున్న చో ఈ

యోగముపట్టును. శుభగ్రహాసామ్యము చతుర్థ దశమములకు పట్టిన అర్గళ అనుభవమునకు విరుద్ధము.

205. సూ : కేటయుక్తే యోగాదార రిపఫయోశ్చ.

కారకాంశలగ్నమునకుగాని, జన్మలగ్నమునకుగాని తృతీయ, ఏకాదశములయందు పాపగ్రహాసామ్యము పట్టినయెడల శృంఖలాబద్ధుడగును. అట్లే 4, 10 ల యందును పాపగ్రహ సామ్యమున్న యెడలను ఈ యోగము చెప్పవలయును.

206. సూ : ఏవమ్మృత్యూనాం లిపీశాం వంచ.

ఈ రాసులకువలెనే ఆభావాధిపతులనుబట్టికూడ ఈ పాపార్గళ పట్టిన ప్లీడియోగము కలుగును. అనగా పంచమస్థానమున కేగాక, పంచమాధిపతికిని పాపార్గళ యుండకూడదు ఇట్లే ఇతరులనుగూడ చూచుకొనవలెను.

207. సూ : శుభసంబంధాత్ నిరోధమాత్రః.

పైని చెప్పిన యోగములకు శుభగ్రహ సంబంధము కలిగిన యెడల పాపులుండినను, నర్గళ యోగము పట్టినంతవరకు జరిగి వదలి వేయును. పంచమమందు శుభుడుండి ఆ స్థానమునకు కేవలము పాపార్గళ పట్టినను ఈ యోగము ప్రబలముగా పట్టక, పట్టినంత గడబిడ చేయును. అట్లే మిగతాభావములకును జూచుకొనవల యును. (4, 10, 11 స్థానములు)

208. సూ : పాపసంబంధాత్ శృంఖలప్రహారాదయః.

పైని చెప్పిన స్థానములకు అర్గళముపట్టి శుభసంబంధము బొత్తిగా లేనప్పుడు సంకెళ్ళువేయబడి దెబ్బలు తినువాడై కారాగృహావాసము చేయును.

209. సూ : శుక్రాద్గౌణపదస్థే రాహౌ
సూర్యదృష్టే నేత్రహానిః.

209. సూ : శుక్రే గౌణపదస్థే రాహు
సూర్యదృష్టే నేత్రహా.

కారకాంశ రాశికిగాని, జన్మలగ్నమునకుగాని ద్వితీయమునందు శుక్రుండుండి, రవిరాహువులచే చూడబడుచున్నను శుక్రుడు రవి రాహువులతో నొకచోనుండి, శుక్ర రాహువులతో నెట్టియైనను చూచుచున్నను, నేత్రహాని కలుగును. శుక్ర రవి రాహువులతో నొక్కచోనుండి వీరి చూపు లేకపోయినను ఈ యోగము పట్టును. ఈ విషయమై వ్యాఖ్యాతలనేక విధములుగా చెప్పినారు. దీనికి కారణము గౌణపదమనగా వేదువే దక్షిణాయనములు కాదుయనే కొలకొంకి ము మొదలైన అచ్చువ్యాఖ్యానములలో గ్రంథకర్తలు గౌణపదమును పంచమమని భావించినారు. కాని కొన్ని వ్రాతగ్రంథములో "గౌణశబ్దేన ద్వితీయముచ్యతే" యని వ్రాసినారు. నేత్రస్థానము ద్వితీయ మగుటచే ఈవ్యాఖ్యానమే సమంజసముగానున్నది. శుక్రుడు నేత్రకారకు డగుటచేతను, కారకుడు భావమునందుండుట భావమునకు నష్టమగుటవలనను ఈ వ్యాఖ్యానమే ఆమోదించదగినది. పంచమమునకును, నేత్రమునకును నేమియు సంబంధము లేదు. పాఠాంతర సూత్రమే యిక్కడిలి బాగున్నది.

210. సూ : స్వదారగయో శ్శుక్రచంద్రయో
రాతోద్యం రాజచిహ్నానిచ.

కారకలగ్నాత్తు చతుర్థమున శుక్రచంద్రులు మాత్రమే యున్న ఛత్రచామరాది రాజచిహ్నాలు కలవాడగును. ఈ యోగము జన్మలగ్నమునుబట్టి చూచుకొనగూడదు.

211. సూ : ఉపపదం పిత్రనుచరాత్.

జన్మలగ్నమునకు వెనుకనున్న రాశి ఉపపదము. అనగా ద్వాదశమునుబట్టి ఉపపదము నిర్ణయింపబడినది. జన్మలగ్నాత్తు వ్యయాధి

పతి వ్యయస్థానమునకు ఎన్నవయింటనుండునో దానికన్నవయిల్లు ఉపపదమనబడును. ఇందుకు శాస్త్రాప్రత్య సంగ్రహమున :—

శ్లో. భవేదుపపదః లగ్నాదారూఢాదూఢమత్రచ
ఏవంద్వాదశభావానాం సంజ్ఞేహపరికీర్త్యతే.

అని చెప్పబడియున్నది.

212. సూ : తత్ర పాపస్య పాపయోగే
ప్రవ్రజ్యాదార నాశోవా.

ఈ ఉపపదములో చెప్పిన యోగములన్నియు ఉపపదాత్తు ద్వితీయమునుబట్టి చూచుకొనవలయును.

ఉపపదాత్తు ద్వితీయమున పాపగ్రహమున్నను పాపగ్రహముచే చూడబడుచున్ననేని సన్యాసయోగముగాని, కళత్ర నష్టముగాని చాలకాలమునకు పెండ్లికాకుండుటగాని జరుగును. ఇందుకు పరాశర్యమున ఇట్లున్నది.

శ్లో. జామిత్రారూఢగే పాపే జామిత్రే వాధవేపిచ
లగ్నాద్భాగ్యగతే రాహౌ దారహాని వినిర్దిశేత్.

213. సూ : ఉపపదాన్న్యాయారూఢాద్వా దేవనాత్రరవిపాపః

ఉపపదమునకు ద్వితీయమున రవి యున్నను హాని చేయడు, అనగా కళత్రమువిషయమై రవి పాపికాడు.

214. సూ : శుభదృగ్యోగాన్న.

ఉపపదాత్తు ద్వితీయమందు పాపులున్నను శుభసంబంధమువల్ల కొంత పాపత్వము తగ్గును. కేవలము శుభులున్నయెడల పరాశర్యములో చెప్పబడిన ద్వికళత్రయోగముల కన్నిటికి భంగము చెప్పవలయును. (ద్వితీయమందు గురుడుండినయెడల ఈ శుభయోగము ప్రబలమై యెన్ని ద్వికళత్రయోగములు పట్టినను ద్వికళత్రయోగము జరుగదు.

215. సూ : నీచేదారనాశః.

ఉపదాత్తు ద్వితీయమున నీచగ్రహ మున్నయెడల కళత్రనష్ట మగును.

216. సూ : ఉచ్చే బహుదారాః.

ఉపపదాత్తు ద్వితీయమున ఉచ్చగ్రహమున్నయెడల బహుభార్యలుకలవాడగును. ఇది ఎల్లప్పుడు జరుగునని చెప్ప వీలులేకున్నది. ఉచ్చగ్రహము ద్వితీయమందున్నయెడల భార్య సుఖముకలుగునని దగును. ఈ యభిప్రాయమే అనుభవమునకు సరిపోవుచున్నది.

217. సూ : యుగ్మేచ.

ఉపపదాత్తు ద్వితీయము మిధునమై అందు శుభగ్రహము ఉచ్చ యందున్నను, జాతకుడు బహుభార్యలు కలవాడగును. కొందరు ముగ్గురు భార్యలు కలవాడగునని చకారమునుబట్టి చెప్పుదురు. ఈ యోగమును పరాశర్యమున ద్వికళత్రయోగము కలుగనియెడల చెప్పకూడదు.

218. సూ : తత్రస్వామి నాయుక్తే స్వక్షేత్రేవా
తథైవోత్తరాయుషి నిర్దారః.

ఉపపదాత్తు ద్వితీయమందున్నది పాపగ్రహమై వీనికి ఉపపదాత్తు ద్వితీయము స్వక్షేత్రమై యందున్నయెడల. జాతకుని ఆయుర్దాయము రెండుభాగములుచేసి ఆ రెండుభాగములలో కళత్ర నష్టము కలుగునని చెప్పవలెను. ఇందుకు బార్హస్పత్య సంగ్రహ మిట్లు చెప్పుచున్నది.

శ్లో. సప్తమాధిపతి పాపః సప్తమే లగ్నగేథవా
స్థితో యది విభార్యస్స్యాత్ జాతకః పరాయుషి.

ఇదిగాక విశేషముకూడ నేమనగా

శ్లో. కామత్రికోణగే రాహుః పాపకేనేక్షితే శ్రితే
వివాహరహితో యద్వా నష్టదారో మృతిం ప్రపద్యతి.

119. సూ: ఉచ్చే తస్మిన్నుత్తమకులాద్దారలాభః.

ఉపపదాత్తు ద్వితీయమందు ఉచ్చగ్రహమున్నయెడల మంచి కుటుంబమునకు చెందిన భార్యకలవాడగును. కొందరు "స్వకులాపేక్షయా ఉత్తమకులాద్దారలాభో భవతీత్యర్థః" అని వ్రాసియుండుటచే, తనవంశముకంటెను భార్యవంశము ఉత్తమవంశమని చెప్పవలసి యున్నది. ఇందుకు బారహస్పత్యమున:

శ్లో. వర్గోత్తమాంశే స్వక్షేత్రే ఉచ్చే వా సప్తమాధిపః
స్థితశ్చే దుత్తమకులాద్భార్యా లాభో భవేద్ధ్రువం.

శ్లో. సప్తమే యదా క్రూరాః క్రూరరాశ్యంశకేస్థితః
దుర్బలోవ్యయగో వాపి వివాహస్తత్ర దుర్లభః.

శ్లో. శుభో సప్తధవా శుక్రో జన్మకాలే యదా భవేత్
సహస్థితో లగ్నపేవ బాల్య ఉద్వాహకారకః.

శ్లో. బాల్యే వివాహయోగాంశే శశాంకేశనియుతేక్షితే
బాల్యే వివాహమాప్నోతి లగ్నేశే సప్తమస్థితే.

శ్లో. జామిత్రే పాపసంయుక్తే శుభాంశే లగ్ననాయకే
జామిత్రేశే విలగ్నస్థే బాల్యేఉద్వాహ మాప్నుయాత్.

220. సూ: నీచే విపర్యయః.

ఉపపదాత్తు ద్వితీయమందు నీచగ్రహమున్నయెడల భార్య తనవంశముకంటె తక్కువ వంశములోనిది కావలయును. ఇందుకు పరాశర్యమున

శ్లో. నీచశ్చేత్సప్తమాధీశ నీచేవా సప్తమేస్థితః
వివాహోనభవేద్యద్వా హీనా పాపాంశులా భవేత్.

221. సూ : శుభసంబంధాత్సుందరీ.

ఉపపదాత్తు ద్వితీయమున శుభగ్రహములున్న భార్య రూపవతి యగును.

శ్లో. సౌమ్యదృష్టో యుతో వా స్యాత్ శేషాస్థితస్సదా
దారాధీశస్తుతస్మాత్ కళత్రం లభతే ప్రసూన్

222. సూ : రాహుశనిభ్యామపవాదాత్త్యాగో నాశో వా.

ఉపపదాత్తు ద్వితీయమున శని రాహువులున్న యెడల భార్యకు అపవాదమువలనగాని, దెబ్బలాడుటవలనగాని విడిచిపెట్టుటగాని లేక విషము పెట్టి చంపుటయు సంభవించును. వీనికి శుభదృష్టి కలిగిన యెడల ప్రథమమున భార్యాభర్తలు విడిపోయినను తర్వాత నన్యోన్యము ప్రేమకుదిరి కలియుదురు.

223. సూ : శుక్రకేతుభ్యాం రక్తప్రదరః.

224. సూ : అస్థిస్రావో బుధకేతుభ్యాం

ఉపపదాత్తు ద్వితీయము శుక్రకేతువులున్న భార్యకు రక్తప్రదరరోగము కలుగును. ఇందుకు పారాశర్యమున

శ్లో. సప్తమే కుజసంబంధా త్త్రికోణే దివాకరః
స్థితశ్చే ద్గురుణాదృష్టస్తస్యాస్థి స్రావకో భవేత్.

ఉపపదాత్తు ద్వితీయమున బుధకేతువులుగాని, బుధుడుగాని యున్న యెడల రక్తస్రావముగాని, తెలుపుగాని అగును. గర్భపాతముగూడ కలుగును.

225. సూ : రవిరాహుశనిభిరస్థిజ్వరః

పాఠాంతరము సూ : శనిరవిరాహుభిరస్థిజ్వరః.

ఉపపదాత్తు ద్వితీయమందు రవిశని రాహువు లున్న యెడల భార్య ఎల్లప్పుడు జ్వరపీడితురాలై క్షయరోగమునకు గురియగును. పాఠాంతర సూత్రప్రకారం భార్యకు అస్థిజ్వరము అనగా ఎముకనుపట్టిన జ్వరము కల్గును. ఇందుకు బారహాస్పత్య సంగ్రహమున

శ్లో. జామిత్రాధిపగస్సూర్యః కేతునావాథ రాహుణా
దృష్టోయదికళత్రస్యాద్గ్రహో వాశిరోరుజా.

శ్లో. అష్టమాధిపతౌ పాపక్షేత్రే పాపేన సంయుతే
దృశకర్ణాక్షిరోగస్స్యాద్ధ పాప్యోజప ధభిః.

శ్లో. శుభక్షేత్రే రంధ్రనాథే శుభగ్రహసమన్వితే
శుభపాపగ్రహైర్యుక్తే దృష్టేనా రంధ్రనాయకే
బహుకాలం భవేద్రోగీపశ్చాన్ ముచ్యేతయత్నతః.

226. సూ : బుధశుక్రాభ్యాంస్థౌల్యం.

పాఠాంతర సూ : బుధకేతుభ్యాం స్థౌల్యం.

ఉపపదాత్తు ద్వితీయమున బుధశుక్రు లున్నయెడల మిక్కిలి స్థూలశరీరముగల భార్యకలవాఁడగును. పాఠాంతరము సూత్రప్రకారము బుధకేతువు లుండవలెను. బుధశుక్రులే సరిగా నున్నట్లు అనుభవమువలన తెలియుచున్నది. దీనికి పూర్వపరాశరి

శ్లో. దారారూఢే బుధక్షేత్రే గురుక్షేత్రే ధవాయది
తత్రస్థౌ బుధశుక్రౌచేత్ స్థూలాంగీ మహిళాభవేత్.

శ్లో. దారారూఢే బుధక్షేత్రే భార్యాలంబస్తనీభవేత్
పాపక్షేత్రేథ వేశ్యైవ శుష్కలంబస్తనాన్వితా.

శ్లో. దారారూఢే శుభక్షేత్రే భౌమాంశే కేతువీక్షితే
కుజదృష్టేధవాభార్యా స్తనవ్రణవతీభవేత్.

శ్లో. దారే శ్లోవాథశుక్రోవా పాపాంశస్థోయదాభవేత్
పాపే నవీక్షితశ్చేద్వా కృశదేహాభవేత్ప్రియా.

శ్లో. దారారూఢే మిథునే శనినాచనిరీక్షితే
పుత్రోత్భవాత్పరం భార్యావాయునాబధిరాభవేత్.

227. సూ. శుభదృగ్యోగాన్న.

ఉపపదాత్తు ద్వితీయమునకు శుభగ్రహసంబంధమున్న యెడల పై యోగములకు కొంత భంగము కలుగును.

228. సూ : సప్తమాంశగ్రహేభ్యశ్చైవం.

జన్మలగ్నాత్తుగాని కారకాంశలగ్నాత్తు సప్తమాధిపతినిబట్టికూడ ఈ పై యోగములు చూచుకొనవలయును.

229. సూ : బుధక్షేత్రే మందారాభ్యాం నాసికారోగః.

సూ : కుజక్షేత్రేచ.

ఉపపదమునకు ద్వితీయమున శని కుజు లుండిన యెడల భార్యకు ముక్కుసంబంధమైన రోగములు కలుగును. ఈ ఉపపదాత్తు ద్వితీయము కుజక్షేత్రమయిన ఈ యోగము మరింత ప్రబలము. ఇందుకు సంగ్రహమున

శ్లో. కుజక్షేత్రే కుజాంశస్థే మందేకుజసమన్వితే
మిత్రాంశకగతేవాపిప సత్కృశత్ర ప్రియోభవేత్.

శ్లో. కుష్ఠరోగీ కువీరాంశే భార్గవాంశే సుపుత్రిణీ
సుగుణీ శనిజాంశస్థే జీవాంశే సుపతిప్రియా.

శ్లో. వృశ్చికాంశే సదారోగీ పతినిందా పరాభవేత్
సుర్గుణా రవిజాంశస్థే మందారాభ్యాం ఫలంవదేత్.

230. సూ : గురు శనిభ్యాం కర్ణరోగః.

ఉపపదాత్తు ద్వితీయమున గురుశనులున్న యెడల భార్యకు కర్ణరోగము కలుగును. ఇందుకు పూర్వపరాశరియందు

శ్లో. కర్ణవేధాంశగేజీవే పదేవా శనివీక్షితే
శ్రోత్రేంద్రియ శ్రుతాదీనాం భార్యాక్లేశవతీభవేత్.

శ్లో. భాగ్యాధిపే కేతుయుతే నవమే శనివీక్షితే
మందేశశిసందృష్టే భిన్నకర్ణా భవేత్ప్రియా.

231. సూ : ఉపపదే శనిరాహుభ్యాం కన్యాతులయోః
పంగుః త్యాగోనావా.

సూ : శుభదృగ్యోగాన్న.

ఉపపదాత్తు ఏకాదశమందుగాని, వ్యయమందుగాని, శని రాహువు లుండిన యెడల భార్య వాతరోగము కలదిగాని, కుంటిది గాని యగును. ఇచ్చట కన్యాతులశబ్దములకు కొందరు వ్యాఖ్యాతలు ఉపపదాద్ద్వితీయము కన్యగాని, తులగాని యైన యందు శని రాహువులున్న ఈయోగము కలుగునని వ్యాఖ్యానము చేయుచున్నారు. కాని కన్యా తులా శబ్దములకు అక్షరసంజ్ఞ చేత 11, 12, రాసులసంఖ్య యగుచున్నది. ఇది బృహస్పతికూడ ఒప్పుకొనినట్లు కనిపించుచున్నది. ఇందుకు బార్హస్పత్య సంగ్రహమున

శ్లో. ఏకాదశే వ్యయే వాపి శనిరాహుస్థితే యది
స్త్రీ ప్రజావిధవా బాల్యేభవేత్పుంసాతు దుర్మతేః.

శ్లో. రంధ్రేవాత త్రికోణేవా మందః పాపాంశసంయుతా
స్థితశ్చేద్విధవాపుత్రీ భవే దల్పాయురాత్మజాః.

అని భార్యగురించి యోగమును ఏకాదశవ్యయములకు జెప్ప బడియున్నది. వీనికి శుభగ్రహ సంబంధము కలిగిన యెడల నీ యోగము చెప్పకూడదు.

232. సూ : బుధ శని శుక్రేష్వనపత్యః.

ఇకముందు ఉపపదాత్తు పంచమమునుబట్టి సంతానయోగము చెప్పబడును. ఇచ్చట జైమినిమహర్షి గ్రహములను ఇక చెప్పం బోవు సూత్రములనుబట్టి మూడురకములుగా విభజించినట్లు కనం బడుచున్నది. అందు (1) రవి, గురు రాహువులు బహుపుత్ర గ్రహము (2) చంద్రుడు ఏకపుత్రగ్రహము (3) బుధ శుక్ర శని కుజులు అనపత్య గ్రహములు అనగా గొడ్డు గ్రహములు.

ఇచ్చట నేకపుత్రగ్రహములు చంద్రునకు బహుపుత్రగ్రహములతో గలసినప్పుడు బహుపుత్రయోగము నిచ్చును. అనపత్యగ్రహములతో కలిసినప్పుడు ఒకనికంటె యెక్కువపుత్రులు కలిగినను చిరంజీవియైనవా డొక్కడుమాత్రమే చివరకు మిగులును. అట్లే శని అనపత్యగ్రహములలో చెప్పబడినను కన్యాతులాలగ్నములకుమాత్రము స్వక్షేత్రవర్తియైనయెడల ఒకరిద్దరు తక్కువ కాకుండ పుత్రసంతాన ముండును.

ఇక సూత్రార్థము: ఉపపదమునకు పంచమమున బుధ, శని, శుక్రులుండినచో అనపత్యయోగము అనగా పుత్రసంతాన ముండ దని యర్థము. కాని, శని యొక్కడును ఉన్నయెడల స్త్రీసంతానము ముండవచ్చును. వృద్ధకారికలు ఇట్లు చెప్పును.

శ్లో. పంచమే నవమే చైవ వంధ్యాంశే చేత్సుతస్థితః
వంధ్యా పతిర్భవేజ్జాతః శుభాంశే పుత్రవాన్ భవేత్.

శ్లో. పుత్రలాభాంశగే మందే పంచమే నవమేథవా
కాలాంతరే సుతప్రాప్తిః యద్వా దారాంతరే భవేత్.

శ్లో. పంచమాధిపతిః జీవః తథాసీ పుత్రకారకః
వంధ్యాంశగశ్చే జ్జాతస్య నస్యాదామరణం ప్రజా.

233. సూ : శనిమాత్రస్థితే మృతప్రజా.

234. సూ : పుత్రేషు

ఉపపదాత్తు పంచమమున శనిమాత్ర మున్నయెడల పుత్ర సంతానము లేనివాడగును. లేక పుత్రసంతానము నష్టముగాని కలుగును. స్త్రీసంతానముమాత్ర ముండవచ్చును. అది కన్యాతులాలగ్నములకు వర్తించదు. ఇందుకు పరాశర్యమున,

శ్లో. విక్రమే శుభస్థానే తదీశే శుభసంయుతే
లగ్నాద్భాగ్యగతేమందే బహుపుత్రార్థభాగ్భవేత్.

శ్లో. లాభాధిపేన సహితే సుతేశే పాపసక్షితే
సుతాయా ఢేథవా సూర్యే బహుపుత్రార్ధవాన్ భవేత్.

235. సూ : రవిరాహుగురుభిః బహుపుత్రః.

ఉపపదాత్తు, లగ్నాత్తుగాని పంచమమందు రవి రాహుగురు లున్నయెడల జాతకుడు బహుపుత్రులు కలవాడగును. దీనికి సంగ్రహమందు

శ్లో. జీవః పంచమనాథశ్చ పుత్రకారకయేవచ
స్త్రీకాలాంశేస్థితేపుత్రీపుంకాలాంశేతుపుంప్రజా.

శ్లో. అష్టమేవావ్యయేవాపిస్థితే మందోయదాభవేత్
తస్యపుత్రో భవేన్నిత్యం అమంగళ్యాచ దుఃఖభాక్.

శ్లో. రంధ్రత్రికోణే దినాధపుత్రే లగ్నాష్టమాంశేతు బలైర్విహీనే
జాతస్యపుంసః ఋణపాతకాఖ్యాత్ దుష్టంప్రయోగః విదితపురాణైః

236. సూ : చంద్రేణైకపుత్రః

ఉపపదమునకు, జన్మలగ్నమునకు, పంచమమందున్న, నవమమందు చంద్రుడున్నయెడల జాతకునకు ఒక పుత్రుడుండును. వీనిలో నింకను పుత్రకారక గ్రహములు చూచినను బహుపుత్రయోగము కలుగును. ఇందుకు సంగ్రహమున

శ్లో. లగ్నాత్ పంచమగే చంద్రేనవమస్థానగేథవా
ఏకపుత్ర చ్చిరంజీవే దన్యేషాం మృతిర్భవేత్.

శ్లో. పంచమే నవమే చంద్రే బహుగ్రహసమన్వితే
జాతకో బహుపుత్రాస్స్యుశ్శుంభాంశకగతే సతి.

237. సూ : మత్రేవిలంబాత్ పుత్రః.

ఉపపదాత్తు పంచమమందు కొన్ని బహుపుత్రగ్రహములు కొన్ని

అనపత్య గ్రహములు కలిసియున్న యెడల జాతకునకు పుత్రసంతాన మాలస్యము గలుగును.

238. సూ : కుజబుధాభ్యాం దత్తపుత్రః.

పాఠాంతరం సూ : కుజశనిభ్యాం దత్తపుత్రః.

ఉపపదాత్తు పంచమమునగాని, జన్మలగ్నాత్తు పంచమమునగాని కుజబుధులున్న యెడల దత్తతయోగము కలుగును. ఉపపదాత్తు పంచమమునకుగాని లగ్నాత్తు పంచమమునకుగాని శని బుధులున్నను, కుజ బుధులున్నను, శనికుజులున్నను ఈ యోగము కలుగును. ఇందుకు పరాశర్యమున

శ్లో. పుత్రస్థానే బుధక్షేత్రే మందక్షేత్రేథవాయది
మందమాందీయుతం దృష్ట్వా దత్తపుత్రధివాసకం.

సంగ్రహమున

శ్లో. కారకాద్వాసుతేశాద్వా పంచమే నవమేథవా
భానుతే బుధసంయుక్తే జాతస్యా దత్తపుత్రవాన్

శ్లో. చంద్రలగ్నాష్టమేమందే చంద్రాల్లాభే చవిక్రమే
భృగుజేనయుతేదృష్టే జాతోసిస్సంతతిర్భవేత్

శ్లో. లగ్నశ్చ చంద్రలగ్నశ్చ నవమే పంచమేథవా
కవినాసంయుతే మందే సుఖీవంధ్యాపతిర్భవేత్.

శ్లో. జీవో లగ్నాధిపో దారనాథః పంచమనాయకః
కామత్రికోణగేమందే సంతతేర్విఘ్న మాదిశేత్.

239. సూ : ఓజే బహుపుత్రః

ఉపపదాత్తు పంచమము బేసి రాశియై యందు పుత్రకారక గ్రహములున్న యెడల నెక్కువ సంతానము కలవాడగును.

240. సూ : యుగ్మే అల్పపుత్రః

ఉపపదమునకు పంచమము సరిరాశియై అందు బహుపుత్రకా

రక గ్రహము లున్నను కొంత సంతానమునకు నష్టముకలిగి అల్ప సంతానవంతు డగును.

241. సూ : కుక్షితదీశె పంచమాంశె గ్రహేభ్యశ్చైవా.

ఈ యోగములు లగ్నలగ్నాధిప పంచమాంశ గ్రహములకు పంచమస్థానములకుకూడ చూచుకొనవలయును. కాని అనుభవ మునుబట్టి చూడగా ఈ సంతాన యోగములు లగ్నాత్తుగాని ఉప పదాత్తు పంచమమునకు సరిపోవును. పంచమాత్తు పంచమ ముగనుక భాగ్యమందున్నను ఈ గ్రహములు పైని చెప్పిన ఫలిత ముల నిచ్చెదరు.

242. సూ : భ్రాతృభ్యాం శనిరాహుభ్యాం భ్రాతృనాశః

ఉపపదా తృతీయైకాదశమములయందు శని రాహువులున్న యెడల తనకంటెముందు భ్రాతృనాశనము కలుగును. శనిమా త్రము తృతీయమందుండిన అనుభవములో జ్యేష్టభ్రాతృలున్నను లేకపోయినను కనిష్ట సోదరవృద్ధి బాగుగానున్నది. రాహువు మాత్రము సోదరక్షిమయమున చెడ్డవాడు. ఈ రాహువు కుజునితో గలసి యచ్చట నున్నయెడల కిక్కిలి పాపియగును.

243. సూ : శుక్రేణ వ్యవహితె గర్భనాశః.

ఉపపదా తృతీయైకాదశములలో నెక్కడనైనను శుక్రుడున్న యెడల, అనగా నేకాదశమమున శుక్రుండుండిన జ్యేష్ట భ్రాతృసం బంధమైన గర్భము నష్టమగును. తృతీయమందున్న తన తరువాత గర్భము (కనిష్ట భ్రాతృ) నష్టమగును. లేక సూత్రార్థప్రకారం జ్యేష్టభ్రాతృని తరువాత జ్యేష్టభ్రాతృడుగాని, కనిష్టభ్రాతరు వాత కనిష్టభ్రాతృడుగాని నష్టమగును. (వ్యవహిత గర్భమనగా నిది యర్థము.)

244. సూ : పితృభావే సుక్రేక్ష్యదృష్టిః.

ఈయోగము లగ్నమునకుగాని, లగ్నకష్టమునకుగాని, శుక్రుడు చూచుచుండినను కలుగును అష్టమమును జైమిని దృష్టిప్రకారము చూచును.

245. సూ : కుజ గురు చంద్ర బుధైర్బహుభ్రాతరః.

ఉపపద తృతీయమునగాని, ఏకాదశమునగాని కుజ, గురు, చంద్ర, బుధు లున్నయెడల బహుసంఖ్యగల సోదరులు కలవాడగును. కుజుడుమాత్రముతప్ప ఇతరులు జన్మలగ్నమునకు పై స్థానములయందున్నను ఈ యోగము కలుగును. కుజుడు జన్మలగ్నమునకు తృతీయమందున్నను కనిష్టసోదరుడు ఉండడు.

246. సూ : శనిరాహుభ్యాం దృష్టే యథాస్వం భ్రాతృనాశః.

ఉపపదా తృతీయైకాదశములకు శనికుజులు చూచిన భ్రాతృనాశనము చేయుదురు.

247. సూ : శనినాస్వయమాత్ర శేషశ్చ.

ఉపపదమునకు తృతీయైకాదశములు శనిచే చూడబడిన తానొక్కడై యుండును. ఇది అనుభవమునకు విరుద్ధము.

248. సూ : కేతౌ భగినీభాహుళ్యమ్.

ఉపపద తృతీయైకాదశములయందు కేతు వుండగా అక్కచెల్లెండ్ర వృద్ధి యెక్కువ. ఈ యోగము ఒకప్పుడు దానికి వ్యతిరేక ఫలములుకూడ గలుగవచ్చును. దీనికి కారణము కేతువుకు బహుసోదర కారక గ్రహముల సంబంధము కలుగుటయే.

249. సూ : లాభేశాద్భాగ్యభావాదంష్ట్రావాన్.

ఉపపదమునకు ద్వితీయమునగాని, సప్తమాధిపతికి ద్వితీయమునగాని, రాహువున్నయెడల పెద్దపండ్లు గలవాడుగాని, పండ్లు రాసి పోవుటగాని అగును.

250. సూ : కేతౌ స్తబ్ధవాక్.

పైవిధముగా కేతు వుండిన నత్తిమాటలుగాని, మూకత్వము గాని, స్ఫుటముగా మాట్లాడకపోవుటగాని కలుగును.

251. సూ : మందే కురూపః.

పైవిధముగా శని యున్న యెడల అందవికారమైనవాడగును.

252. సూ : స్వాంశవశాద్గౌరనీలపీతాదివర్ణః.

కారకాంశలగ్నమునుబట్టి, తదధిపతినిబట్టి రూపమును తెలుసుకోవలెను.

253. సూ : అమాత్యానుచరాద్దేవతాభక్తిః.

జాతకములో మూడవదిగా భాగలు భుక్తియైన గ్రహమునుబట్టి దేవతాభక్తి తెలుసుకోనవచ్చును.

254. సూ : స్వాంశే కేవల పాపసంబంధే పరజాతః.

కారకాంశలగ్నమునకు శుభసంబంధము బొత్తిగా లేనియెడల జారునకు బుట్టును. అనగా తండ్రి జారుడగుననుట సమంజసము.

255. సూ : శని రాహుభ్యాం ప్రసిద్ధః.

కారకాంశ రాశికి శని రాహుసంబంధ మున్నయెడల నిశ్చయముగా నీ యోగము కల్గును. ఈ యోగము కొంతవరకు జన్మలగ్నముకకూడ చూచుకోనవలెను.

256. సూ : గోపనమన్యాభ్యః.

కారకాంశమున ఈ శని రాహువులలో నెవ్వరు లేక, వారి సంబంధము లేక ఇతర నైసర్గిక పాపగ్రహము లున్నకూడ వ్యభిచారి యగును. ఈ యోగమున తండ్రి వ్యభిచారియై తల్లి కాక పోవుటయును గలదు.

257. సూ : శుభవర్గే అపవాదమాత్రం.

కారకాంశమునకు పైవిధము (అనగా 255 వ సూత్రప్రకారం) కల్గి శుభసంబంధమున్న కేవల మపవాదము కల్గును.

258. సూ : ద్విగ్రహేకులముఖ్యః.

కారకాంశ రాశియందు రెండు గ్రహము లున్నయెడల తన వంశములో ముఖ్యుడగును.

గద్య

ఇది శ్రీ పార్వతీపరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ మౌద్గల్యసగోత్ర పవిత్ర శ్రీ వాడ్రేవు వంశపయః పారావార రాకాసుధాకర శ్రీ రామ స్వామిశాస్త్రి గార్యపౌత్ర వేంకటరాజా మాత్యపుత్ర సుకవిజనవిధేయ సూర్యనారాయణ మూర్త్యభిధేయ ప్రణీతంబైన వచనరూపంబగు జాతకనారాయణీయమను జ్యోతిషగ్రంథంబున ద్వితీయఖండంబునందు

జైమినీజాతక ఫలాధ్యాయము సంపూర్ణము

అనుబంధము APPENDIX

1	సన్నిపాతజ్వరము	Typhoid fever	గురు, బుధులు
2	విషమజ్వరము	Malaria fever	శని
3	సంతతజ్వరము	Malarial Remittant fever	శని
4	అస్థికగతజ్వరము పురాణజ్వరములు	Long standing Fevers	do
5	అతిసారము గ్రహణి	Diarrhoea and Chronic diarrhoea	కుజుడు ముఖ్యము బుధ,శని,కేతువులు
6	అర్శస్సు (మూలశంక)	Piles	కుజుడు, రాహువు
7	రక్తార్శస్సు	Bleeding piles	
8	అగ్నిమాంద్యము	Dyspepsia	శని
9	అజీర్ణము	Indigestion	
10	కలరా	Cholera	కుజుడు
11	కామాలా(కామెర్లు)	Jaundice	గురుశుక్రులు
12	రాజయక్ష్మ	Consumption	కుజరాహువులు
13	అసాధ్యరాజయక్ష్మ	Tuberculosis	శుక్రుడు
14	తమకశ్వాసము	Asthma	శని, బుధకేతువులు
15	మహాశ్వాసము	Dyspnoea	శుక్రుడు
16	ఉన్మాదము	Insanity	చంద్ర, శని, శుక్రులు రాహువు
17	ధనుః స్తంభము	Titanus	రవిశనుల కలయిక కాక రవికుజశనుల కలయిక
18	పక్షఘాతము	Paralysis	శని
19	సర్వాంగవాతము	Diplegia	do

20	పంగు (కుంటి) వాతరోగమువలన వచ్చినది	Paraplegia	శని
21	అపతంత్రకము	Hysteria	కుజ, శనులు
22	మూకత్వము	Aphasia	బుధ, కేతువులు
23	వాతరక్తము	Gout	రవి, శుక్రులు
24	ఆమవాతము	Rheumatism	శని
25	శూల	Colic	శని, రాహువులు
26	పరిణామశూల	Gastralgokenosis	శని, కుజ రాహువులు
27	హృద్రోగము	Diseases of the Heart	శుక్రుడు
28	మూత్రకృచ్ఛ్రము	Dysuria	కుజబుధులు
29	వాతబస్తి	Retention of urine	do
30	ఉదకమేహము	Diabetes (Insipidas)	బుధుడు, గురుడు
31	ఇక్షుమేహము	Do (Mellitus)	do
32	ప్రమేహపిడక లేక రాచకురుపు	Carbuncle	రవి
33	జలోదరము	Ascites	కేతువు, బుధుడు
34	మూత్రజవృద్ధి	Hydrocele	బుధుడు
35	రక్తజవృద్ధి	Haematocele	రవి బుధులు
36	బుడ్డగిలక	Hernia	బుధుడు
37	అంత్రవృద్ధి	Inguinal Hernia	డిటో
38	కుష్టము మరియు మహాకుష్టము	Leprosy & Diseases of the skin	కేతువు, శుక్రుడు చంద్రుడు
39	పామా	Eczema	శుక్ర కేతువులు
40	మశూచిక	Small Pox	బుధ కేతు, కుజులు
41	రోమాంతిక	Measles	

42	దంతరోగము	Diseases of teeth	గురుశనులు
43	బాధిర్యము	Deafness	శని
44	శుక్రమేహము	Spermatorrhoea	శని రాహుకుజులు
45	శిరఃశూలము	Headache	కుజ రాహువులు
46	శోధము	Dropsy	కేతువు
47	క్షతోదరము	Ulceration of the bowels	కుజుడు, శని
48	రక్తార్బుదము	Cancer	రవి, కుజులు
49	దంతవేష్టము	Pyorrhoea	గురుడు
50	కర్ణనాదము	Noises in the ear	కుజ రాహువులు (శనిగురులు)
51	కర్ణస్రావము	Otorrhoea	
52	కర్ణశూలము	Otitis, Otalgia	
53	నాసాపాకము	Postule in the nose and Suppurative Rhinites	కుజ శనులు వారికి బుధసంబంధము
54	కర్ణపాకము	Suppuration in the ear	కుజరాహువులు
55	పూతికర్ణ	Faetid discharge from the ear	డిటో
56	క్రిముకర్ణము	Worms in the ear	డిటో
57	రక్తప్రదరము	Menorrhagia	రవి కుజులు
58	శ్వేతప్రదరము	Leucorrhoea	కుజ శుక్రులు
59	వంధ్యాత్వము	Sterility	కుజ, శని, బుధ, శుక్రులు
60	గర్భస్రావము	Abortion	రవి, గురులు
61	మూఢగర్భము	Difficult Labour	స్త్రీజాతకమున పంచమాధిపతిని బట్టియు, అచ్చటనున్న పాపులనుబట్టి
62	పారిగర్భికము	Pining	
63	ఆర్తవము.	Menstruation	చంద్ర కుజులు
		(Woman's Horoscope)	గురు కుజులు

64	యోనివ్యాపత్తు	Diseasee of Vagina	చంద్రకుజులు
65		Intestinal T. B.	శని శుక్రులు కలియుటవలన
66	రక్తపోటు	Blood pressure (Tested)	శని
67	గుండె దడ	Palpitation of heart	గురుడు

ఇచ్చట హృద్రోగమునకును, గుండె దడకును భేదము కలదు. హృద్రోగము Heart failure గా పరిణమించవచ్చును. గుండె దడ అట్లు కాదు. గుండె దడదడ కొట్టుకొనుట, నీరసముమాత్రము కలుగును. దీనికి గురుడు కారకుడగుచున్నాడు.

(This has been tested in a number of cases).

పై పట్టీలో శుక్రుడు కంటి రోగములకు కారకుడని వ్రాసినాను. ఇది మీనలగ్నమునకు శుక్రుడు ద్వితీయమందున్న యెడల ఎక్కువగా చెప్పవలెను.

జాతకములో రోగములను తెలుసుకొనుటకు జన్మలగ్నాత్తు, 3, 6 స్థానములబట్టి, ఆ స్థానాధిపతులను బట్టియును, తెలుసుకొనవలెను. కాని వరహామిహిరాదులు అష్టమస్థానమును బట్టికూడ రోగముల నిర్ణయించవలెనని చెప్పుచున్నారు. ఈ యభిప్రాయము కూడ సరియయినది. పైని చెప్పినట్టుగా 3, 6, 8 స్థానాధిపతుల అందలి గ్రహములనుబట్టియేగాక ఆయా గ్రహములకు చెప్పిన రోగములు వారివారి దశలయందుకూడ వచ్చుటకు వీలుండును. ఒకప్పుడు కొన్నిదశలలో 3, 6, 8 స్థానాధిపతులకు సంబంధము లేకనే కలుగుచుండును. ఇవి అనుభవముచేత నిర్ణయించుకొనవలెను. స్త్రీజాతకములో పుత్రివిషయము పంచమాధిపతిని బట్టి

యును, పంచమమందున్న గ్రహములనుబట్టియును, పంచమమును చూచు గ్రహములనుబట్టియును తెలుసుకొనవలెను. ఫలము సులువుగా వచ్చునది, కష్టమెక్కువగా నుండునది లేనిది పైవిధముగా చూచుకొనవలెను.

ఒకప్పుడు రెండుమూడు గ్రహముల కలయికవలన రోగములు కూడ మార్పు కలుగవచ్చును. ఉదాహరణ:-రవి రక్తసంబంధమగు రోగములకు కారణమని ఋషుల యభిప్రాయము. శనికి నరముల (Nervous) సంబంధమగు రోగములకని చెప్పబడినది. వారిద్దరు కలసి మారకస్థానములందుండి వారి దశాంతర దశలలో మారకము జరుగవలసినప్పుడు (Titanus) వల్లగాని Paralysis వల్లగాని సాధారణముగా వచ్చుచున్నది. అట్లే శని, శుక్రుల సంబంధమువలన కేవలము Heart కు సంబంధమగు రోగముగాని లేక T. B. in Lungsవచ్చుచున్నది. ఒకప్పుడు Intestinal T. B. వచ్చుటయును కలదు. ఇదేవిధముగా గురుబుధుల దశాంతరదశలలో జ్వరము వచ్చినప్పుడు సాధారణముగా Typhoid క్రింద పెట్టుచున్నది.